వాయిస్ గత వారం రోజులపై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

5-7-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 155, పేజీలు : 12 వెల : 6.50


భారీ వర్షాలతో కేరళ అతలాకుతలం 5లో

మహారాష్ట్రలో ఘోర ప్రమాదం: 10మంది మృతి

# పురందేశ్వరికి బిజెపి పగ్గాలు

## ఏపి సహా 4 రాష్ట్రాల్లో పార్టీ సారథుల మార్పు

## తెలంగాణలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నియామకం



దగ్గుబాటి పురందేశ్వరి



కిషన్ రెడ్డి

**విజయవాడ, జులై4,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ జనతాపార్టీ రాష్ట్రశాఖ నూతన అధ్యక్షురాలిగా మాజీ కేంద్రమంత్రి దగ్గుబాటి పురందేశ్వరిని నియమిస్తూ ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ఆదేశాలు జారీచేసారు. ఈ విషయాన్ని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ మీడియాకు వెల్లడించారు. తెలంగాణకు పార్టీ అధ్యక్షుడుగా కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డిని నియమించారు. మరో 9 నెలల్లో ఏపీలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో భారతీయ జనతాపార్టీ ఎపిలో ఇప్పటి వరకు అధ్యక్షుడిగా ఉన్న సోము వీర్రాజును తొలిగించి,ఆ స్దానంలో పురందేశ్వరిని నియమించింది.పురందేశ్వరి నియామకంతో బిజెపి సరికొత్త ఎత్తుగడతో ముందుకు వెళ్తుందని స్పష్టమవుతోంది.దివంగత ముఖ్యమంత్రి తెలుగుదేశం వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు కుమార్తె పురందేశ్వరి, ≫2

పంజాబ్, జార్ఖండ్‌లోనూ కొత్త సారథులు 2లో



చిత్తూరు పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతున్న సిఎం జగన్

# చిత్తూరు నుంచి రెండు శుభాలకు శ్రీకారం

## అమూల్ సంస్థ ఒప్పందంతో రూ.385 కోట్లతో విజయ డెయిరీ పునరుద్ధరణ

## వేలూరు సిఎంసి మెడికల్ కళాశాల నిర్మాణానికి భూమి పూజ

## తన సొంత హెరిటేజ్ లాభాల కోసం రైతులను ముంచిన చంద్రబాబు

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

**చిత్తూరు, జులై 4 ప్రభాతవార్త:** పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు చిత్తూరునుండి ఈ రోజు రెండు మంచి కార్యక్రమాలకు శ్రీకారంచుడుతున్నామని సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. చిత్తూరు పోలీసు పెరేడ్ గ్రౌండ్స్ లో మంగళవారం జరిగిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి సిఎం మాట్లాడుతూ 21 సంవత్సరాల క్రితంవరకు చిత్తూరు జిల్లా కీర్తిప్రతిష్టలను దేశ స్థాయిలో చాటి చెప్పిన విజయ సహకార డెయిరీ పతనం అయ్యిందని, ఈ డెయిరీని ప్రస్తుతం ఆమూల్ సంస్థ సహకారంతో పునర్జీవనం చేసి మళ్ళీ రైతుల కళ్ళలో ఆనందం చూడాలని నిర్ణయించామన్నారు. అలాగే దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కల సకారం చేయడానికి దేశంలోని మొదటి మూడు ప్రతిష్టాత్మకమైన మెడికల్ కళాశాలల్లో ఒకటైన వేలూరు సిఎంసి మెడికల్ కళాశాల ఏర్పాటుకు గుడిపాల మండలం చీలాపల్లి సిఎంసి ఆసుపత్రిలో చేస్తున్నామన్నారు. ఒకప్పుడు చిత్తూరు డెయిరీ ద్వారా ఇక్కడి రైతుల ముఖాల్లో చిరునవ్వులు కన్పించేవని,ఈ డెయిరీని 21 సంవవత్సరాల క్రితం 2002లో కుట్రపూరితంగా మూసివేశారని, జిల్లాలో పాదయాత్ర చేస్తున్న సమయంలో ఇక్కడి రైతులు ఈ విషయంను నాకు చెప్పడం ఇప్పటికి గుర్తుందన్నారు. 1945 నాటికే చిల్లింగ్ ప్లాంట్‌గా ఏర్పడిన చిత్తూరు డెయిరీ 1988నాటికి రోజుకు 2లక్షల లీటర్ల పాల ప్రాసెసింగ్ సామర్థ్యం వున్న పరిస్థితి కళ్ళెదుట కన్పించేదన్నారు. 1988 నుండి 1993వరకు చిత్తూరు డెయిరీ రోజుకు 2.50నుండి 3 లక్షలలీటర్ల పాల ప్రాసెస్ చేసే స్థాయికి చేరిందన్నారు. ఈ పరిస్థితుల్లో చిత్తూరు డెయిరీపై కర్మకొద్ది చంద్రబాబునాయుడు అనే వ్యక్తి కళ్లు పడ్డాయన్నారు. 1992లో చంద్రబాబునాయుడు సొంత డెయిరీ పురుడు పోసుకొన్న అనంతరం చిత్తూరు సహకార డెయిరీని కుట్రపూరితంగా నష్టాల్లోకి నెట్టివేశారన్నారు. 2002 ఆగస్టు 31న ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా డెయిరీని మూసి వేశారన్నారు. రైతులు, ఉద్యోగులకు కోట్లాది రూపాయలు బకాయిలు చెల్లించాల్సి వున్నప్పటికీ 2003 నవంబర్ 27న లిక్విడేషన్ ప్రకటించారన్నారు. సొంత డెయిరీ హెరిటేజ్ కోసం చంద్రబాబునాయుడు జిల్లా పాడి రైతులను నిలువునా ముంచివేశారన్నారు. ఓ వైపు సహకార డెయిరీ నష్టాలబాట పట్టి మూతపడితే అదే సమయంలో మరోవైపు చంద్రబాబు హెరిటేజ్ డెయిరీ లాభాల్లో పరిగెత్తిందన్నారు. ఆ కాలంలో చిత్తూరుడెయిరీ స్థాయిలోనే ఆమూల్ డెయిరీ వుండేదన్నారు. ఆమూల్ డెయిరీ ఆ కాలం నుండి మొదలుపెట్టి ప్రస్తుతం దేశం, ప్రపంచంలోనే అతి పెద్దసహకార డెయిరీగా మారిందన్నారు. ఇక్కడి రైతులు సహకారరంగంలో డెయిరీ లేకపోవడంతో పోటీ లేక గిట్టుబాటు ధర సైతం రాని పరిస్థితుల్లో పాదయాత్రలో ఇచ్చిన మాట మేరకు 'నేను విన్నాను..! నేను వున్నాను.!'అని చెప్పి డెయిరీకి సంబంధించి 182 కోట్ల రూపాయల బకాయిలను తీర్చి నేడు ఆమూల్ సంస్థతోఒప్పందం చేసుకొని వారి ద్వారా 385 కోట్ల రూపాయలతో పెట్టుబడులు పెట్టి డెయిరీని పునఃప్రారంభిస్తున్నామన్నారు. ఈ డెయిరీ ద్వారా పాడి రైతుకు గిట్టుబాటు ధరతోపాటు ప్రతి ఆరు నెలల్లో డెయిరీ లాభాల్లో బోనస్ చెల్లించే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. చిత్తూరు డెయిరీలో ఆమూల్ సంస్థ 150 కోట్లతో మొదటిదశ పనులు ప్రారంభించి 10 నెలల్లోనే ఒక లక్ష లీటర్లప్రాసెసింగ్ చేసేలా చర్యలు తీసుకొంటుందన్నారు. 8 సంవత్సరాల్లో ఈ డెయిరీ 10లక్షల లీటర్ల ప్రాసెసింగ్ ≫2

# చిరుధాన్యాల సాగుకు అత్యధిక ప్రోత్సాహం

## సిఎం జగన్

**విజయవాడ, జులై4 ప్రభాతవార్తప్రతినిధి:** చిరుధాన్యాలకు అధికప్రాధాన్యతను ఇవ్వడంతో పాటుగా పూర్తి స్దాయిలో ప్రోత్సాహం ఇస్తోందని ఏపీ సీఎం వైఎస్ జగనో్మహనరెడ్డి స్పష్టం చేసారు.మిల్లెట్లుకు మార్కెటింగ్ వ్యవస్దను కల్పిస్తామన్నారు.మాగాణి.వాణిజ్య పంటలకు తోడుగా ఈ పంటలకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు.సీఎం జగన్మోహనరెడ్డి తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయరంగంలో ప్రత్యామ్నాయ పంటల సాగుకు అత్యంత ప్రాధ్యానతను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కల్పిస్తోంది. వరి, వాణిజ్యపంటల సాగుతో పాటుగా చిరు ధాన్యాల ఉత్పత్తికి ఊతంగా నిలస్తోంది.రైతులకు పంట పెట్టుబడి సాయంతో పాటు,వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ,మార్కెటింగ్ సదుపాయాలను కల్పిస్తోందన్నారు.సన్న,చిన్నకారు రైతులకు, కౌలుదారులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.చిరుధాన్యాలను ప్రోత్సహించే దిశలో సీడ్ కమ్ మిలెట్ ప్రోసెసింగ్ యూనిట్లు అందుబాటులోకి వస్తాయన్నారు.దురదృష్టవశాత్తు ఈ ఏడాది టమోటో సాగు ప్రకృతి వైపరీత్యాల కారణంగా దెబ్బతిందన్నారు.ఈ ఏడాది టమోటో ధరలు బాగున్నా, అందుకు తగిన దిగుబడి లేదన్నారు. ప్రభుత్వం టామోటోలను కొనుగోలు చేసి, ప్రజలకు రైతు బజారుల ≫2

# అసమాన వీరుడు అల్లూరి

## అతడి పోరాటం, దేశభక్తి స్ఫూర్తిదాయకం: రాష్ట్రపతి ముర్ము

## గొప్ప వ్యక్తుల స్మరణతోనే చరిత్రకు గుర్తింపు: కిషన్‌రెడ్డి

## సీతారామరాజు 125వ జయంతి వేడుకల ముగింపులో 30 అడుగుల కాంస్య విగ్రహం ఆవిష్కరించిన రాష్ట్రపతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై4:** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 125 జయంతి వేడుకల ముగింపు కార్యక్రమం గచ్చిబౌలి స్టేడియంలో అంగరంగ వైభవంగా సాగాయి. ఈ కార్యక్రమానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అతిథిగా హాజరయ్యారు. ఆమెతో పాటు ఈ వేడుకల్లో గవర్నర్ తమిళిసై,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరావు,కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏపీలోని భీమవరంలో ఏర్పాటు చేసిన అల్లూరి స్మృతివనాన్ని వర్చువల్‌గా ద్రౌపది ముర్ము ప్రారంభించారు. అలాగే 30 అడుగుల అల్లూరి కాంస్య విగ్రహాన్ని కూడా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడిన ద్రౌపది ముర్ము అన్యాయాలపై బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన మన్యం వీరుడు అల్లూరి జీవనగాధ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆయన అశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని ఆమె సూచించారు. భగత్ సింగ్ బలిదానం తరహాలో.. అల్లూరి సీతారామరాజు త్యాగనిరతి యావత్ దేశ ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాటం,దేశభక్తి అసమానమైనదని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకల ముగింపు కార్యక్రమం హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ద్రౌపది ముర్ము మాట్లాడుతూ 'నేతాజీ పోరాటం వల్లే అల్లూరి సీతారామరాజు పోరాటం కూడా ప్రజల్లో స్ఫూర్తి నింపింది. మహనీయుల చరిత్రను భవిష్యత్ తరాలకు భద్రంగా అందించాలి. అల్లూరి ఒక ప్రత్యేకమైన యుద్ధ నైపుణ్యంతో అంగ్లేయులపై పోరాటం చేశారు' అని రాష్ట్రపతి వివరించారు. అల్లూరి జీవితం ఒక స్ఫూర్పిదాయకమని గవర్నర్ తమిళసై అన్నారు. అలాంటి వ్యక్తి జయంతి వేడుకల్లో పాల్గొనడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు. ≫2



మంగళవారం హైదరాబాద్‌లో అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద నమస్కరిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# అల్లూరి అందరికి ఆదర్శం

## -సిఎం జగన్

**విజయవాడ, జులై 4, ప్రభాతవార్త ప్రతినిధి:** స్వాతంత్ర్య సమర యోధుడు,మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అల్లూరి సీతారామరాజుకు నివాళులర్పించారు. తెలుగుజాతి తెగువకు నిలువెత్తు నిదర్శనమైన మన్యం వీరుడు అల్లూరి జీవితం తరతరాలకు స్ఫూర్తిదాయకమని సిఎం వైఎస్ జగన్ కొనియాడారు. ఈ మేరకు ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్య పోరాటం కోసం బ్రిటీష్ సామ్రాజ్యమనే మహాశక్తిని ఢీకొన్న విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు అని శ్లాఘించారు.ఆయన స్ఫూర్తితోనే దేశవ్యాప్తంగా అప్పటి ఉద్యమకారులో పరిపూర్ణ చైతన్యం చోటు చేసుకుందన్నారు.స్వాతంత్రం కోసం మృత్యువుకు ఎదురెళ్ళిన అల్లూరి తెలుగువారి తెగువకు ప్రతిబింబం అన్నారు.ఆయన చరిత్ర నేటి తరానికి స్ఫూర్తిదాయకం కావాలన్నారు.అల్లూరి సీతారామరాజు మన తెలుగువారు కావడం గర్వకారణమన్నారు. అంతే కాకుండా ఆయన గిరిజన తెగల చైతన్యానికి,అభ్యుదయానికి కృషి చేశారన్నారు. ≫2



మంగళవారం సభావేదికపై గవర్నర్, శ్రీసత్యసాయి సెంట్రల్‌ట్రస్ట్ సభ్యులు

# డిజిటల్‌గా సత్యసాయి జిల్లా

## ప్రధాని నరేంద్ర మోడీ

## వర్చువల్‌గా సాయిహీరా గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్‌ను ప్రారంభించిన ప్రధాని

**శ్రీసత్యసాయి జిల్లా, జులై 4, ప్రభాతవార్త ప్రతినిధి:** భగవాన్ సత్యసాయి బాబా మానవాళికి ఎన్నో సేవా కార్యక్రమాలు అందించారని, ఆయన చూపిన మార్గం సత్య, ధర్మ, శాంతి, అహింసలతో మానవతావిలువలతో తన సదేశం ద్వారా ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని దేశ ప్రధాని నరేంద్రమోడి పేర్కొన్నారు. పుట్టపర్తి ప్రశాంతి నిలయంలోని సాయిహీరా గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోడి వర్చువల్ విధానం ద్వారా న్యూ ఢిల్లీ నుండి బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ముఖ్యఅతిథిగా, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, శ్రీసత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లర్నింగ్ ఛాన్స్‌లర్ కె.చక్రవర్తి, శ్రీసత్యసాయి సెంట్రల్‌ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రహైకో హిర, ఎస్ఎస్.నాగనంద్, వి.మోహన్, శ్రీసత్యసాయి సేవా ఆర్గనైజేషన్ ఆల్‌ఇండియా ప్రెసిడెంట్ నిమిష్ పాండ్ల తదితరులు పాల్గొన్నారు. అనంతరం తొలుత సాయిరాం అంటూ ప్రధానమంత్రి నరేంద్రమోడి తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, ఏఆలోచన అయినా మానవతా విలువలతో కూడిన కార్యాచరణసాగించిప్పుడు అత్యంత ప్రభావితంగా ఉంటుందన్నారు. ఈ రోజు హిరాగ్లోబల్ కన్వెన్షన్ సెంటర్‌కే అంకితంకాకుండా శ్రీసత్యసాయి గ్లోబల్ కౌన్సిల్ లీడర్స్ కాన్ఫరెన్స్ కూడా జరుగుతోందన్నారు. దీని ఇతివృత్తం ఆచరణ మరియు ప్రేరేపణ అని ప్రధాన మంత్రి ప్రశంసించారు. సమాజం బాబాను అనుసరిస్తోందని, సమాజంలో నాయకత్వం, మంచి ప్రవర్తనల యొక్క ప్రాముఖ్యతను ప్రధాని వివరించారు. అందుకు శ్రీసత్యసాయి జీవితమే ప్రత్యక్ష ఉదాహరణ అని, ఈ రోజు భారత దేశం కూడా తన విధులకు ప్రాధాన్యతనిస్తూ కదులుతూ స్వాతంత్ర్య శతాబ్దిదిశగా ≫2

# ఎండోమెంట్స్‌చట్టం సవరణకు గవర్నర్ ఆమోదం

## ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

**విజయవాడ,జులై4,ప్రభాతవార్తప్రతినిధి:** దేవాలయాల ఆస్తుల పరిరక్షణ కోసం ఎండోమెంట్స్ యాక్ట్‌కు సవరణ చేసేందుకు ఏపీ గవర్నర్ ఆమోదం తెలిపారు.దేవాదాయశాఖా మంత్రిత్వ శాఖ బాధ్యులు ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు.దేవాదాయ చట్టం సెక్షన్ 83లో మార్పులు చేర్పులతో దేవాలయ ఆస్తుల పరిరక్షణ జరు



గుతుందన్నారు.దేవాలయాల భూములు ఆక్రమణలను అడ్డుకోవడం కోసం రాష్ట్ర ,జిల్లా స్దాయి కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్దాయిలోనే సీసీఎల్‌ఏ, జిల్లా స్దాయిలో జిల్లా కలెక్టరు అధ్యక్షతన కమిటీలు ఉంటాయన్నారు. రాష్ట్రంలో 4.53 లక్షల ఎకరాల దేవాలయాల భూములు ఉన్నాయన్నారు. దేవాలయాల భూములంటే కొందరికి ఎండోమెంట్ పోరంబోక భూములు అన్న అభి ≫2



# పోలవరం తొలి దశ పూర్తికి రూ.17,148కోట్లు

## కేంద్ర జలశక్తిశాఖ కీలక నిర్ణయం

**విజయవాడ,జులై4,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం తొలి దశ పూర్తికి అవసరమై రూ.17,148 కోట్లు నిధుల మంజూరుకు కేంద్ర జలశక్తి శాఖ కీలక నిర్ణయం తీసుకుంది.ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను ఈ మాసాంతానికి సిద్దం చేయాలని కేంద్ర జలశక్తి వనరుల శాఖా మంత్రి గజేంద్రసింగ్ షేకావత్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.ఢిల్లీలో పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిపై ఆయన సమీక్షించారు. రాష్ట్ర జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఈఎన్‌సీ నారాయణరెడ్డి, పీపీఏ సీఈవో శివ్‌నందన్‌కుమార్‌లు సమావేశంలో అన్ని వివరాలని కేంద్రమంత్రికి వివరించారు.ఈసీఆర్ఎఫ్ డ్యామ్ గ్యాప్–2వరదల ఉదృతికి ఏర్పడిన అగాధాలలో ఇసుక పూడ్చివేత పనులు పూర్తియ్యాయని వివరించారు. వైబ్రో కాంపాక్షన్ ద్వారా యథాస్ధితికి తెచ్చే పనులు చేస్తున్నామని అధికారులు తెలిపారు. షేడ్యూల్ ప్రకారమే పనులు చేస్తుండటం పట్ల కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షేకావత్ సంతృప్తిని వ్యక్తం చేసినట్లు సమాచారం.ఈ సమావేశ వివరాలను రాష్ట్ర జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఈఎన్‌సీ నారాయణరెడ్డి, పీపీఏ సీఈవో శివ్‌నందన్‌కుమార్‌లు మీడియాకు వివరిస్తూ ప్రాజెక్టు తొలిదశ పూర్తికి రూ.12,911,15 కోట్లు మంజూరు చేసేందుకు కేంద్ర ఆర్థిక ఆర్థికశాఖ అంగీకరించింది.41.5 మీటర్లు కాంటూరు పరిధిలోకి మరో 36 గ్రామాలు వస్తాయని వివరించినట్లు తెలిపారు.అక్కడి నిర్వాసితులకు పునరావాసంమ కల్పించాలని కోరినట్లు తెలిపారు.ఈ వ్యయాన్ని కలుపుకుంటే తొలిదశ పూర్తికి రూ.17,148కోట్లు అవసరమైన కేంద్రమంత్రికి వివరించామన్నారు, ఇందుకు మంత్రి షేకావత్ పూర్తి సుముఖతను తెలిపారన్నారు.ఈనెల 15లోగా సీడబ్యుసీకి,పీపీఏకి పంపాలని సూచించారు.అనంతరంఈ నెల31లోగా కేంద్రజలశక్తిశాఖకు పంపాలని ఆదేశించారు. ≫2



ధరల పెరుగుదలకు నిరసనగా మంగళవారం న్యూఢిల్లీలో మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు మహర్యాలీ జరిపిన దృశ్యం

# పురందేశ్వరికి బిజెపి పగ్గాలు

≫ ఆమె భర్త దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కొంత కాలం ఉపముఖ్యమంత్రి వ్యవహరించారు.పురందేశ్వరి(63) రాజకీయ జీవితాన్ని గమనిస్తే ఎన్టీఆర్ మరణానంతరం టీడీపీలో తొలి నుంచి చంద్రబాబుకు వ్యతిరేకంగా ఆమె వ్యవహరిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ నుంచి క్రియాశీలక రాజకీయాల్లోకి అడుగుపెట్టిన పురందేశ్వరి 2004లో బాపట్లనుంచి.2009 నుంచి కాంగ్రెస్ పార్టీ నుంచి పార్లమెంటుకు ఎన్నికయ్యారు.రాష్ట్ర విభజన అనంతర పరిణామాల్లో ఆమె భారతీయ జనతాపార్టీలో చేరారు.బీజేపీ,టీడీపీ పొత్తులో 2014లో ఆమె పార్లమెంటుకు పోటీ చేసి పరాజయం పాలయ్యారు. బీజెపిలో ఆమె మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించారు. ప్రస్తుతం ఒడిశా బీజెపి ఇన్‌చార్జిగా ఉన్నారు. రాష్ట్ర బీజెపి అధ్యక్షురాలిగా అధిష్ఠానం వ్యూహాత్మకంగా నియమించినట్లు ఏపీలో రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఎన్టీఆర్ కుమార్తెగా, మాజీకేంద్రమంత్రిగా, పార్లమెంటేరియన్‌గా ఆమెకు ప్రజల్లోమంచి గుర్తింపు ఉంది.ఆమెకు బీజెపి రాష్ట్ర పగ్గాలు అప్పగించినందువలన ఎన్టీఆర్ అభిమానులు, ప్రభుత్వంపై వ్యతిరేకతతో వున్న ఒక సామాజికవర్గ నాయకులు ఆమెకు మద్దతుగా నిలిచే అవకాశం ఉందంటున్నారు.అయితే ఆమెకు,ఆమె భర్తకు టీడీపీ నేత చంద్రబాబుతో సత్సంబంధాలు లేవు.2014లో చంద్రబాబు ఉద్దేశపూర్వకంగానే ఆమెను ఎంపీగా ఓడించారనే దృష్టితో పురందేశ్వరి అభిమానులు బహిరంగంగానే వ్యక్తం చేస్తూ వచ్చారు. **బిజెపి జాతీయ కార్యనిర్వాహకవర్గ సభ్యుడిగా మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి:** ఏపీబిజెపి జాతీయ కార్యనిర్వాహకవర్గ సభ్యునిగా మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డికి ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా అవకాశం కల్పించారు.కిరణ్‌కుమార్‌రెడ్డి ఇటీవలే కాంగ్రెస్ నుంచి భారతీయ జనతాపార్టీలో చేరారు. ఆయనకు బీజేపీ జాతీయ ఎగ్జిక్యూటివ్‌లో కీలక బాధ్యతనే అప్పగించింది.ఆయనకు తెలంగాణ ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందంటున్నారు.

## పంజాబ్, జార్ఖండ్‌లోనూ కొత్త సారథులు

**న్యూఢిల్లీ,జూలై 4:** సార్వత్రిక ఎన్నికలకు భవిష్యత్‌కార్యాచరణను ఇప్పటినుంచే బిజెపి రూపొందిస్తోంది. పలు రాష్ట్రాల బిజెపిచీఫ్‌లను కూడా మార్చింది. ఈ ఏడాది డిసెంబర్‌లో ఎన్నికలకు రానున్న రాష్ట్రాల చీఫ్‌లను కూడా మార్చివేసింది. ఏపి తెలంగాణరాష్ట్రాలతోపాటు జార్ఖండ్, రాజస్థాన్ రాష్ట్రాలకు సైతం పార్టీ చీఫ్‌లను మార్చింది. ఇందులోభాగంగా పంజాబ్‌కు మాజీ ఎంపి కాంగ్రెస్‌పార్టీనుంచి బిజెపిలో గత ఏడాది వచ్చిచేరిన సీనియర్ నాయకుడు సునీల్‌కుమార్‌జాఖర్‌కు రాష్ట్ర బిజెపిసారథ్యబాధ్యతలు అప్పగించింది. పంజాబ్‌లో జాతీయత, సమైక్యత, సోదర భావంపెంపొందాలంటే బిజెపి ప్రభుత్వం రావాలని అందుకే బిజెపిలోకి వచ్చానని చెప్పిన సునీల్‌జాఖడ్ ఇపుడు పంజాబ్ బిజెపి చీఫ్‌గా నియమితులయ్యారు. అలాగే జార్ఖండ్ రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి ప్రస్తుత అసెంబ్లీ విపక్షనేతగా ఉన్న బాబులాల్ మరాండీ జార్ఖండ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడుగా నియమిస్తున్నట్లు జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా ప్రకటించారు. కొత్తచీఫ్‌లతోపాటు దేశవ్యాప్తంగా రాష్ట్రాల చీఫ్‌లు, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర ఇన్‌ఛార్జిలను ఢిల్లీకి రావాలని బిజెపి ఆదేశాలు జారీచేసింది. చిత్తోర్‌ఘర్ ఎంపి సిపిజోషిని రాజస్థాన్ బిజెపి అధ్యక్షుడుగా ప్రకటించిన హైకమాండ్ బీహార్‌లో ఎమ్మెల్సీ సామ్రాట్‌చౌదరిని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడుగా నియమించిన సంగతి తెలిసిందే. ఈ రాష్ట్రాలన్నీ ఇపుడు కొత్తగా అసెంబ్లీ ఎన్నికలకు వస్తున్నాయి. వీటితోపాటు వచ్చే ఏడాదిజరిగే సార్వత్రిక ఎన్నికలకు రాష్ట్రాల కేడర్‌ను సన్నద్ధం చేయడంకోసం కూడా ఈ నియామకాలుచేసినట్లు తెలుస్తోంది.

# శుభాలకు శ్రీకారం

≫ కెపాసిటీ చేరుకొంటుందన్నారు. ఈ డెయిరీ ప్రారంభంతో ప్రత్యక్షంగా 5 వేల మందికి, పరోక్షంగా 2 లక్షల మందికి ఉపాధి లభిస్తోందన్నారు. జిల్లాలో ఆమూల్ డెయిరీ రావడంతో పాడి రైతులకు పాల ధర పెరిగిందన్నారు. 2020 డిసెంబర్ నాటికి గేదె పాలు లీటరు ధర రూ.67 వుంటే ఆమూల్ వచ్చాక ఈ రెండేళ్ళలో 8 సార్లు పాల ధర పెరిగి రూ.89.76కు చేరిందన్నారు. అలాగే ఆవు పాలు లీటర్ ధర ఆమూల్ రాకముందు లీటరుపై రూ.32 సైతం వుండేది కాదన్నారు. అయితే ప్రస్తుతం ఆవు పాల ధర రూ.43.69కు చేరిందన్నారు. అప్పటి వరకు పాడి రైతులను మోసం చేసిన ప్రైవేటు డెయిరీలు ఆమూల్ వచ్చిన అనంతరం వాళ్లు సైతం రేట్లు పెంచి రైతులకు చెల్లిస్తున్నారన్నారు. చిత్తూరు జిల్లాకు ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు ఎన్ని అన్యాయాలు చేశారని ఎవరినైనా అడిగితే వారు కొకొల్లలుగా కథలు చెప్తారని అదే చిత్తూరు జిల్లాకు ఏమి మేలు చేశాడని ఎవరినైనా అడిగితే చెప్పడానికి ఒక్కటంటే ఒక్కటి కన్పించదన్నారు. రాజకీయ జీవితంను చంద్రగిరిలో ప్రారంభించి కుప్పంకు వలస వెళ్ళిన చంద్రబాబునాయుడు ఇప్పుడు కుప్పం ప్రజలు సైతం బైబై బాబు అంటున్నారన్నారు. ప్రస్తుతం 75 సంవత్సరాల వయస్సులో రాజకీయాల్లోకి వచ్చి ఇన్ని సంవత్సరాల తరువాత కుప్పంలో ఇప్పుడు ఇల్లు కట్టుకొంటానని మరో డ్రామాకు చంద్రబాబునాయుడు తెర లేపారన్నారు. కుప్పంలో నిరుపేదలకు ఇళ్ళు కట్టించి ఇస్తున్న తమ ప్రభుత్వం కుప్పంలో చంద్రబాబునాయుడు ఇల్లు కట్టుకోవడానికి పర్మిషన్ ఇవ్వలేదని ఆ నెపంను సైతం ఆయన తమపై వేస్తున్నారని సిఎం ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి సిఎంగా చంద్రబాబునాయుడు వున్న సమయంలో ఆయన వేలాది కార్మికులను బలి తీసుకొన్నారని సిఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు సిఎంగా వున్న కాలంలో 54 ప్రభుత్వ, సహకార సంస్థలను మూసి వేయడం లేదా అమ్మకానికి పెట్టడం చేసి కార్మికుల కడుపులు కొట్టారన్నారు. ప్రతి సంస్థను ఓ పద్ధతి ప్రకారం నష్టాల్లోకి తీసుకురావడం, ఆపై నష్టాల పెరుగుదలను చూపించి తనకు నచ్చిన వారికి నచ్చిన రేటుకు అమ్మేసేవారన్నారు. తన హెరిటేజ్ డెయిరీ కోసం రాష్ట్రంలోని రైతుల డెయిరీలను నష్టాల్లోకి లాగి ముదుపుల కోసం ఆల్విన్, రిపబ్లిక్ వంటి సంస్థలతో పాటు మిగిలిన సహకార సంస్థలను విక్రయించిన చరిత్ర చంద్రబాబునాయుడుదని ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడు హయాంలో సంస్థల అమ్మకాల కోసమే ప్రత్యేక విభాగం వుండేదన్నారు. హైదరాబాద్‌లో రాష్ట్ర సెక్రటేరియేట్‌లో మరొక సెక్రటేరియేట్ ఏర్పాటు చేసి దానికి ఇంప్లిమెంటేషన్ సెక్రటేరియేట్ అని పేరు పెట్టారన్నారు. 2004 సంవత్సరంలో ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ఓడిపోకుండా వుంటే రాష్ట్రంలో ఆర్టీసీ, ప్రభుత్వ ఆసుపత్రులు వుండేవి కావన్నారు. అలాగే పిల్లలు చదువుకొనే పాఠశాలలు సైతం ప్రభుత్వ రంగంలో వుండేవి కాదన్నారు. అన్ని హోల్‌సేల్‌గా నారాయణ, చైతన్యలకు అమ్మివేసేవాడన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వ రంగ సంస్థలను ఏ విధంగా మూసి వేయడం, లేదా విక్రయించడం ఎలా! అనే విషయంపై ఒక పుస్తకం రాసి దానికి ప్రైవేట్‌టైజేషన్ ఎ సక్సెస్ స్టోరీ అనే పుస్తకం రాసి ఘనత సాధించారన్నారు. ఈ సమావేశంలో డిప్యుటీ సిఎం నారాయణస్వామి, రాష్ట్ర మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉషశ్రీ చరణ్, ఆర్‌కె రోజా, సిదిరి అప్పలరాజు, ఎంపీలు రెడ్డప్ప, ఎంవి మిధున్‌రెడ్డిలు, జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎమ్మెల్సీ భరత్, ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, ఎంఎస్ బాబు, నవాజ్ షరీఫ్, వెంకటేగౌడ, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, చిత్తూరు మేయర్ అముద, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానందరెడ్డి, కలెక్టర్ సగిలి షన్మోహన్, జడ్పీ వైస్ ఛైర్మన్ భూమిరెడ్డి ధనంజయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి అందరికి ఆదర్శం

≫ అల్లూరి స్ఫూర్తితో తమ ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు.తెలుగుజాతి పౌరుషాగ్నికి నిలువెత్తు నిదర్శనమైన మన్యం వీరుడు అల్లూరి జీవితం తరతరాలకు స్ఫూర్తిదాయకమని అల్లూరి జయంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తున్నా' అని ట్విట్టర్‌లోను సీఎం జగన్ ట్వీట్ చేసాం.ఇక రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో విప్లవవీరుడు అలూరి సీతారామరాజు జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతుంది.రాష్ట్ర ప్రభుత్వం అల్లూరి జయంతి కార్యక్రమాలను అదికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులను జారీ చేసింది.దాంతో ఈ ఉత్సవాలను పంచాయతీల స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు అన్ని ప్రభుత్వ శాఖ పరిధిలో అల్లూరి జయంతిని ఘనంగా నిర్వహించారు.

# రూ.17,148 కోట్లు

≫ ఈ ప్రతిపాదనను కేంద్ర మంత్రిమండలిలో ప్రవేశపెట్టి ఆమోదం తీసుకుంటామరి ప్రాజెక్ట్‌కు నిధులు విడుదల చేస్తామని షేకావత్ తెలిపారన్నారు.పోలవరం పనులకు సంబంధించి స్టాప్ వర్క్ ఆర్డర్‌ను మరో ఏడాది పాటు నిలిపి వేస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. 2024 జూలై లేదా సుప్రీం కోర్టులో కేంద్రజలశక్తి అఫిడవిట్ దాఖలు చేసే దాకా ఈ ఉత్తర్వులు అమలులోనే ఉంటాయని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పోలవరం ప్రాజక్టు పనులను నిలిపేయాలంటూ జారీ చేసిన స్టాప్ వర్క్ ఆర్డర్ అమలును మరో ఏడాది పాటు నిలపుదల చేస్తూ కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ శాస్త్రవేత్త యోగేంద్రపాల్ సింగ్ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.



మంగళవారం బాబా మహాసమాధి వద్ద నివాళులర్పిస్తున్న గవర్నర్ నజీర్ దంపతులు

# సత్యసాయి మహాసమాధిని సందర్శించిన గవర్నర్

**శ్రీసత్యసాయి జిల్లా, జులై 4, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రశాంతి నిలయంలోని సాయికుల్వంత్ సభా మండపం నందు భగవాన్ సత్యసాయిబాబా మహాసమాధిని రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ సతీసమేతంగా సందర్శించి నివాళులర్పించారు. అంతకుమునుపు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్‌లు గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలు అందించి దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా నందివిగ్రహాన్ని గవర్నర్‌కు జ్ఞాపికగా కలెక్టర్, సంయుక్త కలెక్టర్లు అందించారు. అనంతరం ప్రశాంతి నిలయంలో పోలీస్ గౌరవ వందనాన్ని గవర్నర్ స్వీకరించి రోడ్డు మార్గం ద్వారా బెంగళూరుకు వెళ్లారు.

# డిజిటల్‌గా సత్యసాయి జిల్లా

≫ పయనిస్తోందని, అమృత్ కాల్‌కి కర్తవ్యకాల్‌గా పేరుపెట్టడం జరిగిందనా న్నరు. ఆధ్యాత్మిక విలువల మార్గదర్శకత్వంలో వికాస్ (అభివృద్ధి), విరాసత్ (వారసత్వం) రెండూ ఉంటాయన్నారు. ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలకు పునర్వైభవం ఉందని, భారత దేశంలో కూడా సాంకేతిక, ఆర్థిక వ్యవస్థలో అగ్రగామిగా ఉందన్నారు. ప్రపంచలోనే మూడవ అతిపెద్ద స్టార్టప్ ఎకో సిస్టమ్‌కు మద్దతునిచ్చే ప్రపంచంలోని టాప్ 5 ఆర్థిక వ్యవస్థలలో భారత దేశం ఇప్పుడు ఒకటిగా మారిందని ప్రధానమంత్రి నొక్కిచెప్పారు. డిజిటల్ టెక్నాలజీ 5జి వంటి రంగాల్లో ప్రపంచ అగ్రగామి దేశాలతో భారత్ పోటీ పడుతోందని, ప్రపంచంలో జరుగుతున్న రియల్‌టైంఆన్‌లైన్ లావాదేవీలలో 40% భారతదేశంలోనే జరుగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా భక్తులు శ్రీసత్యసాయి జిల్లా మొత్తాన్ని డిజిటల్ ఎకానమీగా దిశగామార్చాలని ప్రధానిని కోరగా, ఈ తీర్మాణానికి అందరూ కలసి వస్తే భగవాన్ సత్యసాయి బాబా జయంతి నాటికి జిల్లా మొత్తాన్ని డిజిటల్‌గా మారుస్తామని ప్రధాని సూచించారు.

# అసమాన వీరుడు అల్లూరి

≫ అల్లూరి భారతమాత ముద్దుబిడ్డ అని కొనియాడారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ఏర్పాటు చేసిన అల్లూరి 30అడుగుల కాంస్య విగ్రహం, స్మృతి వనాన్ని హైదరాబాద్ నుంచి రాష్ట్రపతి వర్చువల్‌గా ప్రారంభించారు. **కొత్త తరానికి ఆయన పోరాట స్ఫూర్తి: తెలంగాణ సిఎం కెసిఆర్ :** అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాలు కొత్త తరానికి ఆయన పోరాటం స్ఫూర్తిని తెలియజేశాయని తెలంగాణ సిఎం కెసిఆర్ అన్నారు. బ్రిటీష్ బంధనాల నుంచి భారతమాత విముక్తి కోసం పోరాడిన మన్యం వీరుడు అల్లూరిఅని చెప్పారు. అల్లూరి గొప్ప తనాన్ని,చరిత్రను ముందు తరాలకు తీసుకెళ్లాలి అని చెప్పారు. అల్లూరి సీతారామరాజు దైవాంశ సంభూతుడిని భావిస్తా. మహాకవి శ్రీశ్రీ అల్లూరి గురించి రాసిన తెల్లవారి గుండెల్లో నిదురించిన వాడా... మాలో నిదురించిన పౌరుషాగ్ని రగిలిం చిన వాడా' సినిమా ఆపట చాల పాపులర్ అయిందన్నారు. ఆ పాటను నేను చాలా ఇష్టంగా వినేవాడిని అని చెప్పారు. 26 సంవత్సరాల పిన్న వయసులోనే రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించారు. భరతజాతి చెప్పుకొనే ఎంతో మంది అమరవీరుల సరసన మేము తక్కువ కాదని మన తెలుగుజాని నిలబెట్టిన గొప్ప మహానీయుడు అల్లూరి అని సిఎం కెసిఆర్ కొనియాడారు. అన్నెంపున్నెం ఎరుగనటువంటి మన్యం బిడ్డల కన్నీరు తుడిచి, గడ్డిపరకలను గడ్డపారలుగా మార్చిన మహాయోధుడు మన అల్లూరి అని పేర్కొన్నారు. **గొప్ప వ్యక్తుల స్మరణతోనే చరిత్రకు గుర్తింపు: కిషన్‌రెడ్డి :** కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... గొప్ప వ్యక్తుల స్మరణతోనే చరిత్రకు గుర్తింపు వస్తుందన్నారు. చరిత్ర స్మరించుకోదగ్గ వీరుడు అల్లూరి సీతామారాజు అని అభిప్రాయపడ్డారు. 125వ జయంతి వేళ దేశమంతా గర్వంగా నివాళి అర్పిస్తోందని కిషన్‌రెడ్డి గుర్తు చేశారు. అల్లూరిలో వీరత్వమే కాదు...అనేక కోణాలు ఉన్నాయని, అల్లూరి ఒక వర్గానికే పరిమితమైన వ్యక్తి కాదన్నారు. సూర్యచంద్రులు ఉన్నంత వరకు విస్మరించలేని క్షత్రియ వీరుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. అల్లూరి వీరుడు మాత్రమే కాదని, వైద్యుడు, ఆధ్యాత్మిక వేత్త కూడా అని పేర్కొన్నారు. 125 జయంతి వేళ అల్లూరికి దేశమంతా గర్వంగా నివాళి అర్పిస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు.

# ఎండోమెంట్స్‌చట్టం సవరణకు గవర్నర్ ఆమోదం

≫ ప్రాయం ఉంద న్నారు.దుర్గగుడిలో ఈవో, పాలకవర్గం నడుమ వివాదాలు ఉన్నయంటూ వస్తున్న ప్రచారంలో నిజం లేదన్నారు,అయితే పాలకవర్గం తన పరిధిని తెలుసుకోవాలన్నారు. వారి విధులు బాధ్యతలపై త్వరలోనే అవగాహన కల్పిస్తా మ న్నారు.రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి కీలక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆలయాల్లో అవినీతి,అక్రమాలను అదుపులో ఉంచేందుకు చర్యలు చేపట్టామన్నారు. ప్రతి మూడు నెలలకు ఒక సారి ప్రధాన ఆలయాల్లో అంతర్గత బదిలీలు ఉంటాయన్నారు.ప్రతి ఆలయంలో భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## వారం - వర్జ్యం

**5-7-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తి ఆరుద్ర
విదియ మ.12-56; ఉత్తరాషాఢ ఉ.08-48
వర్జ్యం మ.12-31 ల 02-00
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

# చిరుధాన్యాల సాగుకు అత్యధిక ప్రోత్సాహం

≫ ద్వారా రాయితీపై అందిస్తున్నామన్నారు.ఇదే సందర్భంలో ప్రతి ఏటా టమోటో ఉత్పత్తులు మన రాష్ట్రంలో అత్యధిక స్థాయిలో ఉంటాయన్నారు.టమోటోను నిత్యావసర వినియోగంతో పాటుగా,ప్రాసెసింగ్ వీలుగా కుడా వినియోగంలోకి తీసుకునే విధంగా వంగడాలను ఎంపిక చేసి సాగు చేయాలన్నారు.పంటల ఉత్పత్తులకు ఖచ్చితంగా డిమాండ్ ఉంటుందని,మార్కెటింగ్‌లో దళారుల ధరలను మందగింప చేయడం వలన ఇబ్బందులు తలెత్తున్నాయన్నారు.,ఈ పరిస్థితిని నియంత్రించడానికే మనం రైతులకు మార్కెటింగ్ కల్పిస్తున్నామన్నారు.అరటి,చీనీ., టమోటా,బత్తాయి,నిమ్మ ఇతర పంటల సాగుదారులు లాభాల్లో ఉండాలన్నారు.నియోజకవర్గాల వారిగా తొలివిడుతలో 3250 కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు,మలి విడుతలో అదే సంఖ్యలో ఏర్పాటు చేసా_మన్నారు.వీటిలో హార్వేస్టర్లు,85హబ్స్ ఏర్పాటు చేస్తారు.మూడవ దశలో ఈ ఏడాది డిసెంబరునాటికి 4250 సెంటర్లు.535 హార్వెస్టర్లు,85 హబ్స్ ఏర్పాటు చేస్తారు. రాష్ట్రంలో నిర్దిష్ట వ్యవధిలో మొత_ంగా 10750 కమ్యూనిటి కేం ద్రాలు అందుబాటులోకి వస్తాయన్నారు. మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్లల్లో సదుపాయాల కోసం రూ.14,562 కోట్లు వ్యయం చేస్తున్నట్లు వివరించారు.అరటి, చీనీ, టమోటా,ఉల్లి,నిమ్మ,పసుపు,మిర్చి తదితర పంటలకు మార్కెట్ లేక,కనీస గిట్టుబాటు ధరలు లభించక ఆందోళన చెందుతున్నారన్నారు.పంటలు అమ్ముకునేందుకు ఏ రైతు ఇబ్బంది పడకూడదన్నారు.ఆయా పంటల విషయంలో పుడ్ ప్రాసెసింగ్‌ను ప్రోత్స హించాలన్నారు.పంటల అమ్మకాల కోసం రైతులు రోడ్డు ఎక్కే పరిస్థితి రావొద్దన్నారు.మళ్ళీ అలాంటి పరిస్థితులు ఎక్కడా కన్పించలేదన్నారు.రైతుల ప్రయోజనాలు కాపాడాలంటే ఏ పంట,ఎంత వరకు కొనుగోలు చేయాలి.,ఎంత పుడ్ ప్రాసెసింగ్‌కు తరలించాలన్న దానిపై అధికారులు దృష్టిపెట్టాలన్నారు. ప్రత్యేక చిరు ధాన్యాల(మిల్లెట్స్)బోర్డు ద్వారా కొనుగోళ్ళను వేగవంతం చేస్తోంది.వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో సేంద్రీయ సాగుపద్దతుల్లో ఎక్కువ ఉత్పత్తులను సాధించే దిశగా రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. రైతుల అభ్యున్నతికి రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్థీకృతంగా సిద్ధం కావాలన్నారు.పుడ్ ప్రాసెసింగ్‌తో పాటుగా,మిల్లెట్ ప్రాసెసింగ్‌పైన దృష్టి పెట్టాలన్నారు.ఉద్యాన పంటలను సాగు చేసే రైతులను దృష్టిలో ఉంచుకుని వారికి ప్రయోజనం కలిగించేందుకు రాష్ట్రంలో పార్లమెంటు నియోజకవర్గానికి ఒక్కటి తగ్గకుండా 25 పుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాట్లు చేయాలని సీఎం జగన్ ఆదేశించారు.సరిగ్గా మార్కెటింగ్ జరుగక,గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు కలిగిస్తున్న ఏడు,ఎనిమిది రకాల పంటను గుర్తించి,వాటి ప్రాసెసింగ్‌తో పాటు,వాల్యు ఎడిషన్ ఏం చేయగలమో ఆలోచించాలన్నారు.పుడ్ ప్రాసెసింగ్‌పై ప్రఖ్యాత కంపెనీలతో ఒప్పందం చేపుకోవాలన్నారు.పంటలు అమ్ముడు పోవడం లేదని, రైతులు ఆందోళన పడకూడదన్నారు.వీటన్నింటికి సంబంధించి ఎక్కడెక్కడ ఏమీ చేస్తున్నారో దానిపై నెల రోజుల్లో నివేదిక సిద్ధం చేయాలన్నారు.అదే విధంగా రైతు భరోసా కేంద్రాల స్థాయి నుంచి ఎక్కడెక్కడ పుడ్ ప్రాసెసింగ్ చేయగలమనే ఆలోచన చేయాలన్నారు.ఎప్పటిలోగా వాటిని ఏర్పాటు చేయగలం,ఇందుకు ఎంత ఖర్చు అవుతుందనే వాటిపై సమగ్ర నివేదికను రూపొందించాలన్నారు.తదనుగుణంగా ఒక కార్యచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లామన్నారు.ప్రాథమిక స్థాయిలో పుడ్ ప్రాసెసింగ్,మండల ,నియోజకవర్గాల స్థాయిల్లో తదుపరి ప్రాసెసింగ్‌కు సంబంధించి అంచనాలు తయారు చేయాలన్నారు. రాయలసీమ, ప్రకాశం వంటి ప్రాంతాల్లో 10 ఎకరాల్లోపు,మిగిలిన చోట్ల అయిదు ఎకరాల్లోపు రైతులకు డ్రిప్,స్ప్రింక్లరు సదుపాయాల్లో ప్రాముఖ్యతను ఇవ్వాలన్నారు.దీనిపై పూర్తి స్థాయిలో ఆలోచనలు చేసి,ఒక కచ్చితమై కార్యచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు.ౖతు భరోసా కింద ప్రభుత్వం వీరికి మూడు పరా యాలుగా ప్రతి ఏడాది పంటల సీజనుల్లో పెట్టుబడి సాయాన్ని అందిస్తుందన్నారు.అయినప్పటికి సాగు పద్దతుల్లోను,విత్తనాలు,ఇతరత్రా వారికి అండగా నిలిచివుండాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేన్నారు.ఆ దిశలోనే వారికి రైతు భరోసా కేంద్రాల ద్వారా పరిపూర్ణ సహకారాన్ని అందిస్తోందన్నారు. రైతు భరోసా కేంద్రాలకు అనుసంధానంగా ఏర్పాటు చేస్తున్న బహుళార్ధక ప్రయోజన (మల్టీ పర్పస్ పెసిలిటీ సెంటర్ల)పై అధికార యంత్రాంగం ప్రత్యేక శ్రద్ ను చేపట్టాల్సి వుందన్నారు.ఈ కేంద్రాల్లో దాదాపు 14 రకాల సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. డ్రైస్టోరేజీ,డ్రైయింగ్ ఫ్లాట్ ఫాం,గొడౌన్లు,హార్టికల్చర్ ఇన్‌ఫ్రాస్టక్చర్, ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్లు, యంత్రపరికరాలు, ప్రోక్యూర్‌మెంట్ సెంటర్లు,ఈ- మార్కెటింగ్,జనతా బజార్లు, ప్రైమరీ ప్రాసెసింగ్ యూనిట్లు తదితర సదుపాయాలు అందుబాటులో ఉంటాయన్నారు.ప్రతి రైతు భరోసా కేంద్ర పరిధిలోను సేంద్రీయ,సహజ వ్యవసాయ పద్దతులను ప్రమోట్ చేయాలని ఈ సందర్భంగా సీఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసారు

## వార్తాఫలం

**మేషం:** రుణాలు చేస్తారు. క్రయ-విక్రయాలు యథాతథంగా ఉంటాయి.

**వృషభం:** స్త్రీలకు సమస్యలుంటాయి. చోర భయం పొంచి వుంది.

**మిథునం:** వ్యాపారులకు లాభాలుంటాయి. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**కర్కాటకం:** భాగస్వామ్య వ్యాపారులు విడిపోతారు. రుణాలు చేస్తారు.

**సింహం:** వృత్తి రంగాల్లోనివారికి సమస్యలు ఉంటాయి. స్వల్ప ధన నష్ట సూచన.

**కన్య:** కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు.సమస్యలు పరిష్కారమవుతాయి.

**తుల:** ప్రశాంతత కరువవుతుంది. ఉద్యోగంలో ఒడుదుడుకులు ఉంటాయి.

**వృశ్చికం:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**ధనస్సు:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఉద్యోగం లభిస్తుంది.

**మకరం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. విద్యార్థులకు శుభ యోగం.

**కుంభం:** ఆర్థికంగా బాగుంటుంది. కుటుంబ ఖర్చులు పెరుగుతాయి.

**మీనం:** వ్యాపారాభివృద్ధి బాగుంటుంది. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. స్త్రీలకు శుభ యోగం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:04/07/23

DAY - SINGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 986714
2nd Prize Rs.7000/- 95639
3rd Prize Rs.3500/-
27437 39899 41331 45921 45966
76704 77992 79111 87348 99433
4th Prize Rs.200/-
2458 3390 4089 4708 5492 6209 6494
8060 8747 9287
5th Prize Rs.100/-
0453 0758 1236 2956 4490 4557 4585
5125 8141 9626
6th Prize Rs.50/-
0096 2283 4053 5256 6633 7307 9199
0341 2284 4258 5461 6725 7403 9414
0519 2302 4300 5512 6758 7486 9479
0573 2874 4399 5579 6774 7620 9589
0665 3111 4407 5587 6826 7643 9593
0995 3184 4559 5645 6882 7659 9641
1015 3302 4579 5691 6901 7793 9686
1187 3331 4637 5738 6925 8037 9803
1201 3426 4651 5747 6958 8106 9911
1451 3546 4772 5930 7001 8152 9939
1533 3642 4897 5967 7019 8237
1569 3767 4909 5994 7096 8383
1665 3872 5149 6078 7164 8629
1847 3874 5207 6242 7213 8991
1940 3929 5208 6492 7247 9196

DAY - KUIL SERIES Dr No:194
1st Prize Rs.100000/- 336636
2nd Prize Rs.7000/- 77210
3rd Prize Rs.3500/-
12504 41099 45915 46737 50283
68947 71169 74617 79001 94883
4th Prize Rs.200/-
0056 1562 1582 2254 2509 4544 5702
6495 6725 8034
5th Prize Rs.100/-
1278 1777 2059 4016 6004 6162 6279
7727 8277 8958
6th Prize Rs.50/-
0213 1725 2510 4051 5804 7315 8891
0227 1843 2629 4083 5909 7321 8932
0353 1909 2683 4225 5919 7351 9019
0470 1925 2771 4370 6316 7401 9046
0515 1991 2805 4495 6532 7543 9198
0580 2043 2825 4522 6635 7784 9234
0641 2119 2910 4778 6661 7819 9306
0686 2157 2984 4889 6756 7891 9359
0861 2280 3055 5114 6759 7977 9720
0894 2290 3106 5240 6935 8365 9771
1095 2292 3108 5294 7019 8393
1101 2371 3385 5475 7151 8408
1188 2393 3644 5501 7191 8466
1352 2470 3806 5658 7229 8479
1509 2501 4004 5740 7293 8878

## ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:04/07/23

DAY - ROSA SERIES Dr No:194
1st Prize Rs.100000/- 485729
2nd Prize Rs.7000/- 65003
3rd Prize Rs.3500/-
06838 08738 29467 55349 56594
72151 74773 77342 88892 98880
4th Prize Rs.200/-
0927 3051 4127 4604 5133 5577 5908
6464 7701 8180
5th Prize Rs.100/-
0914 1990 2701 3392 5192 5456 6256
6281 8559 8663
6th Prize Rs.50/-
0071 0973 2414 4188 5293 7408 9177
0125 1020 2484 4221 5317 7569 9287
0175 1108 2623 4236 5412 7621 9294
0183 1141 2763 4239 5522 7855 9310
0300 1180 2839 4284 5593 8046 9443
0344 1234 2982 4327 5798 8154 9479
0418 1265 3069 4573 6301 8596 9544
0422 1318 3170 4679 6347 8612 9915
0474 1446 3267 4690 6550 8723 9949
0574 1536 3383 4819 6732 8745 9954
0587 1919 3468 4837 6999 8833
0595 1965 3493 5141 7145 8900
0715 1976 3566 5180 7209 9030
0759 2087 4053 5266 7325 9144
0930 2288 4169 5290 7403 9174

DAY - DEAR SERIES Dr No:194
1st Prize Rs.100000/- 538541
2nd Prize Rs.7000/- 96564
3rd Prize Rs.3500/-
12708 25739 29535 35415 53309
71112 77124 79273 84440 90954
4th Prize Rs.200/-
1352 1359 3317 6110 6286 6942 7934
8075 8956 9060
5th Prize Rs.100/-
1025 3134 4595 6111 6125 6320 6470
7442 8687 9792
6th Prize Rs.50/-
0052 1630 3249 4958 6506 7944 9113
0116 1802 3263 5110 6598 8007 9236
0132 1927 3473 5231 6623 8048 9262
0197 2005 3707 5371 6694 8203 9412
0589 2055 3711 5435 6810 8451 9454
0598 2168 3956 5626 6877 8458 9533
0761 2242 3972 5675 6952 8554 9664
0844 2372 4003 5718 7648 8561 9713
0855 2483 4158 5754 7713 8789 9782
1042 2517 4523 5854 7750 8845 9803
1135 2692 4694 5945 7778 8885
1304 2714 4762 6092 7797 8891
1308 2903 4847 6299 7804 8910
1315 2988 4856 6400 7869 8990
1414 3159 4941 6489 7905 9021

## THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:04/07/23

DAY - THANGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 299109
2nd Prize Rs.7000/- 25270
3rd Prize Rs.3500/-
08560 09035 10420 18656 29028
29922 65403 76485 92250 99832
4th Prize Rs.200/-
0046 0081 1294 1355 1588 1978 3989
7617 8504 9045
5th Prize Rs.100/-
2166 2789 4040 6151 6442 7484 7612
7881 8693 9002
6th Prize Rs.50/-
0180 1455 3051 4323 6405 7842 8722
0190 1609 3241 4338 6486 8057 9099
0215 1635 3315 4434 6519 8128 9101
0331 1860 3431 4457 6641 8207 9545
0372 1871 3433 4589 6663 8244 9633
0644 2000 3485 4645 6695 8278 9751
0723 2205 3602 4668 7159 8281 9819
0890 2343 3603 5239 7280 8352 9825
0930 2369 3621 5306 7300 8404 9886
0962 2852 3663 5475 7329 8411 9918
0989 2853 3679 5577 7363 8475
1231 2887 3748 5706 7373 8498
1336 2900 4097 5726 7674 8548
1380 2944 4170 6009 7729 8634
1404 2969 4208 6202 7789 8647

DAY - VAIRAM SERIES Dr No:53
1st Prize Rs.50000/- 923478
2nd Prize Rs.7000/- 42089
3rd Prize Rs.3500/-
13080 14625 21968 27748 51940
66261 72188 87995 89043 90727
4th Prize Rs.200/-
0320 0367 1367 2536 3859 4807 5516
5923 8222 9344
5th Prize Rs.100/-
0366 2776 3264 3712 4317 4643 5017
6215 6375 9259
6th Prize Rs.50/-
0064 1617 3102 4373 5964 7371 8849
0072 1747 3112 4594 6107 7384 9122
0121 1815 3253 4671 6380 7441 9359
0232 1889 3552 4700 6464 7529 9469
0492 2101 3565 4749 6581 7637 9496
0554 2164 3734 4805 6622 7932 9548
0800 2449 3770 4879 6656 7948 9593
0890 2532 3800 5031 6701 8000 9626
0937 2637 3848 5370 6704 8220 9772
0947 2657 3909 5448 6933 8250 9824
0967 2822 3975 5590 6964 8386
1077 2842 4018 5717 7010 8434
1296 2886 4034 5856 7177 8554
1404 2952 4168 5873 7281 8663
1610 2956 4363 5879 7305 8806

## NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:04/07/23

DAY - NALLANERAM SERIES Dr No:194
1st Prize Rs.50000/- 387160
2nd Prize Rs.7000/- 86596
3rd Prize Rs.3500/-
03524 10855 17490 28000 31470
40691 42327 61125 63460 79526
4th Prize Rs.200/-
0501 2011 3304 4123 5676 5858 6671
7029 9039 9868
5th Prize Rs.100/-
1445 2747 3071 3542 3612 4810 6724
7856 8988 9032
6th Prize Rs.50/-
0042 1604 3150 4353 5366 6630 8432
0088 1615 3252 4373 5400 6718 8510
0102 1798 3396 4396 5413 7047 8944
0297 1837 3409 4398 5556 7164 9265
0300 1885 3440 4403 5577 7354 9371
0385 1999 3457 4420 5691 7369 9436
0483 2019 3491 4476 5748 7496 9479
0524 2041 3623 4506 5814 7599 9501
0620 2307 3653 4512 5850 7616 9621
0667 2376 3788 4658 5873 7928 9754
0732 2837 3926 4779 6028 8002
0803 2892 3971 4855 6065 8042
1047 2937 4024 4961 6214 8052
1287 3004 4159 5095 6250 8120
1432 3082 4261 5151 6534 8173

DAY - MANI SERIES Dr No:53
1st Prize Rs.50000/- 336672
2nd Prize Rs.7000/- 43688
3rd Prize Rs.3500/-
04979 05390 13807 20455 20741
49819 54632 61594 85383 97529
4th Prize Rs.200/-
1348 4719 5483 5757 6518 6782 8435
8823 9249 9552
5th Prize Rs.100/-
1662 3364 5875 6635 6999 7327 7447
8361 9557 9702
6th Prize Rs.50/-
0105 1349 2599 4301 5488 7207 8927
0164 1526 2698 4456 5582 7394 8984
0256 1539 2943 4460 5641 7535 9064
0444 1552 3010 4678 5769 8316 9442
0663 1610 3126 4706 5861 8414 9507
0703 1794 3173 4847 6293 8526 9597
0727 1826 3195 4883 6416 8543 9804
0814 1850 3262 4907 6673 8652 9814
0819 1966 3298 4946 6677 8695 9838
0951 2251 3308 4968 6760 8720 9876
1024 2354 3395 5031 6764 8729
1074 2387 3479 5050 6928 8776
1256 2497 3926 5099 7060 8817
1257 2508 4163 5245 7079 8879
1306 2544 4251 5482 7131 8910

## KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:04/07/23

DAY - KUMARAN SERIES Dr No:194
1st Prize Rs.50000/- 137726
2nd Prize Rs.7000/- 45535
3rd Prize Rs.3500/-
14027 19112 25538 26415 53025
65348 72338 81732 86825 87263
4th Prize Rs.200/-
0461 0507 1490 2149 2514 5436 6701
8235 8963 9201
5th Prize Rs.100/-
0181 1277 1576 1633 5596 7401 7412
8833 8879 9225
6th Prize Rs.50/-
0075 2203 3547 5422 7331 8470 9356
0147 2226 3552 5425 7371 8546 9370
0264 2382 3652 5482 7483 8587 9427
0293 2462 3904 5543 7501 8683 9452
0318 2553 4143 6010 7517 8837 9459
0375 2608 4472 6273 7518 8895 9564
0449 2872 4502 6302 7923 8901 9851
0488 2936 4656 6420 7951 9010 9853
0523 2962 4763 6522 8086 9033 9880
0908 3125 4838 6750 8150 9057 9901
1015 3167 4890 6995 8212 9093
1145 3191 4956 7049 8354 9139
1183 3206 5083 7078 8356 9167
1286 3404 5238 7139 8421 9211
2181 3472 5372 7186 8429 9247

DAY - VISHNU SERIES Dr No:194
1st Prize Rs.50000/- 652518
2nd Prize Rs.7000/- 63531
3rd Prize Rs.3500/-
00525 19759 30015 30819 32131
63485 67407 77944 80829 94893
4th Prize Rs.200/-
0036 0057 1503 2375 3997 5266 7238
8422 8739 9513
5th Prize Rs.100/-
0137 1268 2116 2184 4606 4621 5394
5758 8085 9674
6th Prize Rs.50/-
0232 1204 2667 4153 6188 7384 9180
0269 1355 2804 4241 6245 7470 9261
0352 1407 2884 4295 6312 7572 9363
0378 1479 2952 4753 6385 7671 9474
0394 1769 3007 4845 6503 7837 9592
0407 1807 3111 4929 6532 7997 9725
0429 1917 3158 4958 6551 8267 9744
0537 2243 3323 5031 6868 8606 9836
0660 2295 3426 5064 6870 8896 9944
0778 2298 3430 5349 6975 8897 9958
0877 2349 3611 5389 7000 9029
0995 2373 3653 5629 7093 9047
1100 2463 3660 5645 7128 9085
1152 2491 3777 5718 7260 9092
1179 2521 4131 6153 7360 9139

## SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:04/07/23

SWARNALAXMI SERIES Dr No:194
1st Prize Rs.50000/- 948400
2nd Prize Rs.7000/- 83734
3rd Prize Rs.3500/-
15242 26435 26811 37407 48993
59812 61602 72828 83514 94541
4th Prize Rs.200/-
2556 2795 3137 4230 4392 5424 6820
7005 8404 8817
5th Prize Rs.100/-
2408 3233 4493 5156 5292 5363 6397
7651 7731 8693
6th Prize Rs.50/-
0006 1614 2926 4562 6313 7637 8407
0069 1700 3028 4717 6368 7710 8914
0071 1705 3067 4742 6756 7723 8973
0211 1978 3260 5027 6940 7766 9030
0477 2020 3276 5051 7041 7785 9260
0585 2022 3277 5088 7054 7838 9361
0656 2039 3355 5144 7112 8013 9388
0680 2216 3476 5243 7115 8108 9521
1036 2402 3581 5357 7200 8111 9655
1182 2411 3838 5572 7217 8122 9921
1228 2446 3946 5671 7257 8156
1329 2496 3979 5838 7372 8187
1334 2710 4081 6018 7405 8227
1368 2827 4248 6021 7529 8293
1603 2900 4378 6112 7551 8326

DAY - LION SERIES Dr No:53
1st Prize Rs.50000/- 725123
2nd Prize Rs.7000/- 47942
3rd Prize Rs.3500/-
14553 25896 36322 47109 58879
69651 71319 82304 82908 93501
4th Prize Rs.200/-
0498 1356 1960 3684 5070 5140 7518
8647 9399 9565
5th Prize Rs.100/-
0351 1297 1663 1684 4017 4596 5347
7591 7848 9435
6th Prize Rs.50/-
0016 2254 3982 4693 5993 7762 8697
0189 2292 4079 4915 6126 7783 8806
0485 2323 4095 4968 6215 7820 8925
0880 2523 4111 5003 6398 7835 9170
0903 2526 4222 5165 6418 7909 9227
0939 2880 4255 5263 6562 7943 9312
1182 3079 4284 5272 6894 8019 9451
1195 3372 4375 5291 7030 8038 9687
1465 3539 4410 5430 7069 8045 9907
1550 3616 4432 5453 7182 8170 9996
1818 3703 4484 5499 7202 8203
1947 3722 4539 5738 7280 8476
2012 3835 4580 5763 7375 8517
2115 3906 4601 5800 7432 8630
2199 3909 4660 5980 7486 8696

# జగన్ చర్యలతో 'పోలవరం' పనులు ప్రశ్నార్థకం



## కేంద్రమంత్రి షెకావత్ వ్యాఖ్యలపై నోరుమెదపని ప్రభుత్వం

## టిడిపి అధికారంలోకి వచ్చి ఉంటే 2020 నాటికే 'పోలవరం' పూర్తయ్యేది

## మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు

**అమరావతి, జులై 4, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిప ప్రభుత్వం 2019లో అధికారంలోకి వచ్చిఉంటే చంద్రబాబు నేతృత్వంలో పోలవరం ప్రాజెక్టు 2020 నాటికి పూర్తయ్యేదని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. మంగళవారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. నదుల అనుసంధానమనే గొప్ప ప్రక్రియ పూర్తికావటంతోపాటు, గోదావరి జలాలతో ఆంధ్రప్రదేశ్ సస్యశ్యామలమై ఉండేదని అన్నారు. జగన్‌రెడ్డి సిఎం కావటమే పోలవరంకు శాపంగా మారిందని అన్నారు. సిఎం ధనదాహం, చేతగానితనం, అసమర్ధత పోలవరానికి గ్రహణాలుగా దాపురించాయని అన్నారు. పోలవరం ప్రాజెక్టులో అంతర్భాగమైన గైడ్ బండ్ కుంగిపోవటంపై కేంద్ర జలవనరులశాఖ మంత్రి గజేంద్ర షెకావత్ ఎపి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేశారని గుర్తుచేశారు. కేంద్ర మంత్రి పోలవరం నిర్మాణంపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్రం పరువు ప్రతిష్టలను మంటగలిపిన జగన్‌రెడ్డి చేతగాని పాలనకు దర్పణంగా నిలిచాయని అన్నారు.. పోలవరం రిటైనింగ్ వాల్ మొత్తం ఎలా కుంగింది? గైడ్ బండ్ రిటైనింగ్ వాల్ జాయింట్స్ లేకుండా నిర్మించాల్సి ఉంటే,, జాయింట్స్‌తో ఎందుకు నిర్మించారు?..ఎగువ కాపర్‌డ్యామ్ నుంచి నీరు ఎందుకు లీక్ అవుతోంది? గైడ్ బండ్ రిటైనింగ్ వాల్ ఫైలింగ్ ఎందుకు సక్రమంగా జరగలేదన్న కేంద్ర ప్రభుత్వ ప్రశ్నలకు జగన్ ప్రభుత్వం వద్ద సమాధానం లేదన్నారు. నాలుగు నెలల్లో పూర్తి చేయాల్సిన గైడ్‌బండ్ నిర్మాణం, జగన్‌రెడ్డి అసమర్ధత, చేతగానితనం వల్ల ఏడాదికిపైగా పట్టిందన్నారు.. గైడ్ బండ్ నిర్మాణ సమయంలో భూమిలో వచ్చిన అంతర్గత మార్పుల వల్లే అది కుంగిపోయిందని నిపుణులు చెప్పటం జగన్‌రెడ్డి పోలవరం నిర్మాణానికి శాపంగా మారారు అని అనటానికి నిదర్శనం అన్నారు. పోలవరం ప్రాజెక్టు అనేది అత్యంత క్లిష్టమైన, కీలకమైన ప్రాజెక్టు అని అన్నారు. దానిలో పనులు చేయాలంటే ప్రతిసీజన్‌లో జరిగే మార్పులను బట్టి ముందుకెళ్లాల్సి ఉంటుందన్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా జగన్‌రెడ్డి తొలినాళ్లలో అర్ధాంతరంగా ప్రాజెక్టు పనులు ఆపివేయటమే పెద్ద తప్పు అని అన్నారు.. ఒకే పనిని రెండు ఏజన్సీలను నియమిస్తే జరిగే పనులకు ఎవరు బాధ్యత వహిస్తారని పిపిఎ (పోలవరం ప్రాజెక్టు అథారిటీ) ప్రశ్నించినా వినకుండా జగన్‌రెడ్డి ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు. ప్రాజెక్టు పనులు చేస్తున్న సంస్థలనుకాదని, రివర్స్ టెండరింగ్ డ్రామాలు ఆడి 2019 జూలై 29న నవయుగ సంస్థను తర్వాత వెంటనే జర్మనీ సంస్థ బేకమ్ ఇన్ ప్రా ప్రాజెక్ట్స్ సంస్థను టర్మినేట్ చేశారన్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా, పనులు చేస్తున్న సంస్థలను పక్కన పెట్టడంతోపాటు అధికారులెవరూ ప్రాజెక్టు ప్రాంతంలో లేకపోవటంతో ఎగువ నుంచి వచ్చిన వరదను నియంత్రించేవారు లేకపోవటంతో డయాఫ్రమ్ వాల్ పూర్తిగా దెబ్బతిందని అన్నారు.. డయాఫ్రమ్ వాల్ పైన ఉన్న ఎగువ కాపర్ డ్యామ్ పనులు తెదేపా ప్రభుత్వంలోనే 80శాతం పూర్తయ్యాయని ఆయన గుర్తుచేశారు. మిగిలిన 20శాతం పనుల్ని 2020 నాటికి జగన్ ప్రభుత్వం పూర్తిచేయించలేకపోవటంతోనే డయాఫ్రమ్‌వాల్ దెబ్బతిందని ఐఐటి హైదరాబాద్ నివేదిక ఇచ్చిందన్నారు. ఆ నివేదికను బయటకు పొక్కనీయకుండా చేసిన జగన్‌రెడ్డి, ఆయన మంత్రులు 2021జూన్ నాటికి, 2022 జూన్‌కి మొత్తం ప్రాజెక్టు పూర్తిచేస్తామని చెప్పటం ప్రజల్ని వంచించడం కాదా అని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి కేంద్ర మంత్రి షెకావత్ వ్యాఖ్యలపై సిఎం ఏం సమాధానం చెబుతారని నిమ్మల ప్రశ్నించారు.

# మేల్‌ఛాట్ వస్త్రం, అభిషేకం టిక్కెట్ల పేరుతో భక్తులకు బురిడీ

## దళారీపై కేసు నమోదు

**తిరుమల,జులై 4ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామికి వైఖానస ఆగమోక్తంగా జరిపించే వారపుసేవల్లో శుక్రవారం రోజు నిర్వహించే మేల్‌ఛాట్‌వస్త్రం, అభిషేకం సేవలు ఎంతో విశిష్టమైనవి. ఈ సేవలకు సంబంధించి టిక్కెట్లు దొరికితే ఆ భక్తుల జీవితం ధన్యమైనట్లేనని భావిస్తుంటారు. ఇలా ఎన్టీఆర్‌జిల్లా జి.కొండూరుకు చెందిన విజయకుమార్ మరో ముగ్గురు భక్తులు ఆన్‌లైన్‌లో దళారీ లలిత్‌కుమార్ అనే అతనిని సంప్రదించారు. అతను భక్తులతో మాట్లాడి గత శుక్రవారంరోజున మేల్‌ఛాట్‌వస్త్రం సేవ టిక్కెట్లు ఇప్పిస్తానని నమ్మించాడు. నలుగురు భక్తులకు 1.04లక్షల రూపాయల పైగా నగదు డిమాండ్ చేశాడు. ఈమొత్తాన్ని ఆన్‌లైన్‌లో డిజిటల్ పేమెంట్ చేస్తే సేవా టిక్కెట్లు ఇప్పి స్తానని నమ్మబలికాడు. అయితే భక్తులు తొలివిడతగా 65 వేల రూపాయలు నగదును లలిత్‌కుమార్‌కు పంపారు. ఆ మొత్తం తీసుకున్న దళారీ భక్తులకు తిరిగి సమాచారంగానీ, సమాధానం గానీ ఇవ్వలేదు.పైగా భక్తులు స్వామివారి సేవకుగత శుక్రవారం వస్తే ఫోన్‌స్విచ్‌ఆఫ్ చేశాడు. దీంతో చేసేది లేక భక్తులు మోసపోయామని గుర్తించి మంగళవారం తిరుమల 2టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 2టౌన్ సిఐ చంద్రశేఖర్ కేసు నమోదు చేశారు. తాజాగా ఓ కార్పొరేషన్ ఉద్యోగి భక్తులను మోసంచేసి 300 రూపాయలు దర్శన టిక్కెట్ల పేరుతో ఎలాంటి టిక్కెట్లు లేకున్నా నలుగురు భక్తులను దర్శనానికి పంపు తుండగా టిటిడి విజిలెన్స్ వింగ్ అధికారులు పట్టుకున్నారు. నకిలీ టిక్కెట్లు తో భక్తులను దర్శనానికి కార్పొరేషన్ ఉద్యో గులుపంపుతున్నట్లు గుర్తించారు. దీంతో ఒప్పంద సిబ్బం దిని విజిలెన్స్ వింగ్ అధికారులు అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు.

# బెయిల్ కోసం సుప్రీంకు వెళ్లండి

## కోడికత్తి కేసులో నిందితునికి సూచించిన విజయవాడ ఎన్ఐఎ కోర్టు

**విజయవాడ,జులై4,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్‌పై ఆయన ప్రతిపక్షనేతగా ఉన్న సమయంలో కోడికత్తి హత్యాయత్నం కేసుపై విజయవాడ ఎన్ఐఏ కోర్టులో విచారణ జరిగింది.ఈ సందర్భంగా తనకు బెయిల్ ఇవ్వాలని నిందితుడు శ్రీనివాస్ ఎన్ఐఏకోర్టును తన న్యాయవాది ద్వారా అభ్యర్థించాడు.దీనిపై కోర్టు స్పందిస్తూ నిందితుడు బెయిల్ కోసం సుప్రీంకోర్టుకు వెళ్లాలని సూచించింది.గతంలో శ్రీనివాస్‌కు ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన బెయిల్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది.ఈ కేసుల వాదనలన్నింటిని లిఖితపూర్వకంగా దాఖలు చేయాలని సీఎం జగన్‌తరపు న్యాయవాదిని న్యాయస్థానం ఆదేశించింది.ఈ కేసు తదుపరి విచారణను ఈ నెల11కు వాయిదా వేసింది.తన కేసులో విచారణ జాప్యాన్ని నిరసిస్తూ జైల్లోనే దీక్ష చేపడతామని నిందితుడు శ్రీనివాసరావు తెలిపాడు. ఈనెల 11నుంచి దీక్షను ప్రారంభిస్తానని తెలిపాడు.జగన్ ఎన్నికల ప్రచారానికి వెళ్లే కార్యక్రమంలో భాగంగా 2018లో విశాఖ విమానాశ్రయంలో ఉండగా ఆయనపై కోడి కత్తి శ్రీనివాసరావు దాడి చేసారు.ఈ ఘటనపై ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది.ఘటనా స్థలంలోనే పట్టుబడిన నిందితునిగా వున్న శ్రీనివాస్‌కు దాదాపు గత ఐదేళ్లుగా బెయిల్ లభించడంలేదు.

# 'అల్లూరి' మనకు స్ఫూర్తి: విజయసాయిరెడ్డి

## వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి



మంగళవారం వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో అల్లూరి జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

**అమరావతి, జులై 4, ప్రభాతవార్త ప్రతినిధి:** బ్రిటీష్ వలస పాలకులకు వ్యతిరేకంగా ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన విప్లవ యోధుడు అల్లూరి సీతారామరాజుఅని అన్నారు. ఆయన చేసిన పోరాటం చరిత్ర పుటల్లో సువ ర్ణాక్షరాలతో లిఖించా లని పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్, జాతీ య ప్రధాన కార్య దర్శి, రాజ్యసభ సభ్యుడు విజయ సాయిరెడ్డి అన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారా మరాజు జయంతి వేడుకలను వైకాపా కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వ హించారు. పార్టీ నేతలు డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, డొక్కా మాణిక్యవరప్రసాద్, లేళ్ల అప్పిరెడ్డి, వరదు కళ్యాణి తదితరులు అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ, ఎంతో ఘనచరిత్ర కలిగిన స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరిని తరతరాలవారు స్మరించుకునేలా సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఒక జిల్లాకు ఆయన పేరు పెట్టటం జరిగిందన్నారు. అల్లూరి స్ఫూర్తితో, ఆదివాసీల హక్కులని కాపాడటంలోనూ, వారికి అన్నిరకాలుగా అండదండలు అందించటంలో వైకాపా ప్రభుత్వం ముందుగా ఉందన్నారు.గిరిజనులకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేశామని, వారి ఆధీనంలోని పోడు భూముల వ్యవసాయాన్ని ఎవరూ ఆటంకపరచకుండా వ్యవసాయ పట్టాలను ఇచ్చామన్నారు.. గిరిజనుల హక్కుల పరిరక్షణకు ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు.. అల్లూరిగారి లాంటి కారణజన్ములు చాలా అరుదుగా పుడతారని, అలాంటివారిని స్మరించుకోవటం మన అదృష్టమని అన్నారు. డాక్టర్ ఉమ్మారెడ్డి మాట్లాడుతూ, అల్లూరి వింటేనే ప్రతిఒక్కరిలో పోరాట స్ఫూర్తి రగులుతుందని తెలిపారు. డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ, తెలుగుజాతి ముద్దుబిడ్డ అల్లూరి 126వ జయంతి సందర్భంగా ఆయన్ని తలచుకోవటమే తెలుగు వారి గొప్పదనాన్ని ప్రపంచానికి చాటుతున్నట్టుగా మనం భావించాలని అన్నారు. అల్లూరి త్యాగాలకు ప్రత్యేకస్థానం ఉందన్నారు.కార్యక్రమంలో బాపట్ల ఎంపి నందిగం సురేష్, ఎమ్మెల్సీలు మొండితోక అరుణ్‌కుమార్, పార్టీ ఎస్టీ విభాగ అధ్యక్షుడు హనుమంతు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాటస్ఫూర్తితో ప్రజల్లో చైతన్యం నింపిన వీరుడు 'అల్లూరి'

## మన్యంవీరుని త్యాగాలను విస్మరించిన వైఎస్సార్సీ ప్రభుత్వం

## టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు వర్ల రామయ్య

**అమరావతి, జులై 4, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ కార్యాలయంలో మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అల్లూరి చిత్రపటానికి పార్టీనేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడారు. రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి తన పోరాట స్ఫూర్తితో మన్యం ప్రజలను చైతన్యం చేసిన వీరుడు అల్లూరి అని కొనియాడారు.. నేడు రాష్ట్రవ్యాప్తంగా ఇటువంటి కార్యక్రమాన్ని జగన్ ప్రభుత్వం నిర్వహించకపోవటం తెలుగు ప్రజలను తీవ్రదిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు.. మహాత్మాగాంధీ చేతనే ఘనంగా కొనియాడబడిన పోరాట యోధుడి పటిమను, త్యాగాన్ని జగన్ రెడ్డి ప్రభుత్వం విస్మరించిందని వర్ల రామయ్య దుయ్యబట్టారు. అల్లూరి విషయంలో సిఎం చారిత్రక అవగాహన రాహిత్యం, నిర్లక్ష్యవైఖరి వెల్లడిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. సోమవారం సాయంత్రం టిడిపి అధ్యక్షుడు చంద్రబాబునాయుడు సమ క్షంలో విజయవాడలో మంగళవారం సాయంత్రం అల్లూరి జయంతి సంగతి తెలుసుకుని హడావుడిగా సిఎం కలెక్టర్లకు ఫోన్‌చేసి కంటితుడుపుగా అల్లూరి జయంతి కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించటం జరిగింద న్నారు. అల్లూరి 125వ జయంతి ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రధానిమోడీ సమక్షంలో భీమవరంలో జరిగిందని, కానీ, ముగింపు సభ హైదరాబాద్‌లో జరగటం ఆ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరై నివాళులర్పించారని అన్నారు.. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావటానికి ముఖ్య నాయకుడు అల్లూరి అని అన్నారు. అలాగే బ్రిటీషుపాలకులపై తిరుగుబాటు చేసిన మొట్టమొదటి నాయకుడు అని అన్నారు. కాగా సిఎం జగన్ జోక్యంచేసుకుని అల్లూరి జయంతి ముగింపు సభ కూడ మన్యం జిల్లాలో ఏర్పాటు చేసి ఉంటే అల్లూరికి నిజమైన నివాళి అయ్యేదన్నారు. మన సిఎం లోపం తెసుకుని తెలంగాణ సిఎం ఈ అల్లూరి జయంతి ముగింపు సభ నిర్వహించే అవకాశాన్ని దక్కించు కున్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కొత్తపల్లి శామ్యూల్ జవహర్ మాట్లాడుతూ అల్లూరి కేవలం 27 ఏళ్ల వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరులతో చాలా పరిమితి వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహ శక్తి ఢీకొన్నారని అననఅనరు. ఆయన పుట్టుకతో క్షత్రియుడు అయినా, మన్యం ప్రాంతంలో గిరిజనులు పడుతున్న బాధలను చూసి చలించిపోయి బ్రిటీషు నాయకుల గుండెల్లో నిద్రపోయారన్నారు. గిరిజనులకు బ్రిటీషు సామ్రాజ్యం నుంచి విముక్తి కల్పించారన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, పార్టీ నాయకులు పివి రమణ, పారా రామకృష్ణ, పరుచూరి కృష్ణ, దేవినేని శంకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వర్ల రామయ్య తదితరులు





# యేడాదికి మోక్షం!

## రూ.2.07కోట్లతో నూతన మండపం నిర్మాణానికి శ్రీకారం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శేషాచలంకొండల్లో తిరుమల పాపవినాశనం మార్గంలో ఎంతో విశిష్టమైన పురాతన పార్వేటమండపం స్థానంలో కొత్తగా అధునాతన మండపం నిర్మించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీకారం చుట్టింది. ఈ పనులు చేపట్టేందుకు గత ఏడాది జులై 11వతేదీ తిరుమలలో జరిగిన తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి సమావేశంలో నిర్ణయించి ఆమోదించారు. 2.07కోట్ల రూపాయల అంచనాతో పాతమండపం స్థానంలో కొత్తగా ఆధునిక సౌకర్యాలతో నిర్మించాలని తీర్మానించారు. అయితే ఈ పనులు ఏడాది కాలంలో చేపట్టలేకపోయారు. పాత పార్వేటమండపాన్ని యధాతధంగా కొనసాగిస్తూ వచ్చారు. ఇటీవల టిటిడి అభివృద్ధి పనుల జాబితాలో ఉన్న వాటిని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పరిశీలించి పునః సమీక్షిస్తున్నారు. ఇందులో ఎంతో ప్రాధాన్యత ఉన్న పార్వేటమండపం పనులు కూడా చేపట్టలేదని గుర్తించారు. ఈ పనులు చేపట్టాలని, నాణ్యతతో ఏడాదిలో జరిగే కొన్నిరోజులు జరిగే స్వామివారి కైంకర్యాలకు అనుకూలంగా అధునాతనమండపాన్ని నిర్మించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ పనులు తాజాగా మంగళవారం ఉదయం మొదలయ్యాయి. ఇప్పటికే పురాతనంగా ఉన్న పార్వేటమండపాన్ని తొలగించి ఆ స్థానంలో కొత్తమండపం 2.07కోట్ల రూపాయల అంచనాతో నిర్మించేందుకు పనులు మొదలుపెట్టారు. సాధారణంగా కలియుగంలో శ్రీనివాసుడు కనుమపండుగ మరుసటిరోజు వేటకు వెళ్లడం ఆనవాయితీ. ఈ ఉత్సవాన్ని పార్వేటమండపం లోనే తిరుమల ఆలయ అర్చకులు, అధికారులు ఆనవాయితీగా జరిపిస్తారు. అంతేగాక ప్రతి ఏటా కార్తీకమాసంలో వనభోజన కార్యక్రమం కూడా ఈ పరిసరాల్లోని ఉసిరిచెట్ల నడుమ పార్వేటమం డపంలోనే వేదోక్తంగా కైంకర్యాలు, పూజా కార్యక్రమాలతో జరిపిస్తారు. దీంతో ఈ మండపం ప్రాశస్త్యం సంతరించుకుంది. ఈ పనులు వీలైనంత త్వరగా పూర్తిచేసేందుకు చూడనున్నారు. ఇందుకోసం నూతన మండపాన్ని నిర్మించే పనుల కోసం చరిత్ర చెరిగిపోకుండా రాతిస్తంభాలను సిద్ధం చేశారు.

# 11న గోవిందుని ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

## అష్టదళపాదపద్మారాధన సేవ రద్దు

## 10న విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సులేఖలుస్వీకరించరు

**తిరుమల,జులై 4ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 17వతేదీ సోమవారం జరిగే ఆణివార ఆస్థానం పర్వదినం పురస్కరించుకుని 11వతేదీ మంగళవారం ఆలయంలో"కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం"నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఉదయం 6గంటలకు ఒక మహాయజ్ఞంలా జరిగే ఈ కార్యక్రమం సుమారు ఐదుగంటల పాటు కొనసాగుతుంది. తిరుమంజనం కార్యక్రమం సందర్భంగా 11వతేదీ విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేస్తారు. ముందురోజు 10వతేదీ విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించరు. ప్రోటోకాల్ విఐపిలు స్వయంగా వస్తే అనుమతినిస్తారు. ఉదయం ఆలయం లోపల మూలవిరాట్టును తెల్లనివస్త్రంతో కప్పి ఆలయంలోపల ఉప ఆలయాలు, బంగారు వాకిలి, ఆనందనిలయం పరిసరాలు, మహద్వారం వరకు సుగంధద్రవ్యాలు కలగలిపిన నీటితో శుద్ధిచేస్తారు. అనంతరం ఆలయ అర్చకులు ఆగమోక్తంగా పూజాది కార్యక్రమాలు నిర్వహించి మధ్యాహ్నం12గంటలకు భక్తులకు స్వామివారి దర్శనం కల్పిస్తారు. కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం సందర్భంగా 11వతేదీ ఆలయంలో జరిగే అష్టదళపాదపద్మారాధన సేవ రద్దుచేశారు. సంవత్సరంలోనాలుగుదఫాలు ఈ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం పవిత్రకార్యక్రమం నిర్వహిస్తారు. ఆణివార ఆస్థానం,ఉగాది ఆస్థానం, బ్రహ్మోత్సవాలు,వైకుంఠ ఏకాదశి పర్వదినాలకు ముందు వచ్చే మంగళవారం ఈ కార్యక్రమం చేపడతారు.

## 17న ఆపదమొక్కులవాడికి 'ఆణివార ఆస్థానం'

## సాయంత్రం పుష్పపల్లకి,ఆర్జితసేవలు రద్దు

**తిరుమల,జులై 4ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి పూర్వం వార్షిక లెక్కలు నివేదించే 'సాలకట్ల ఆణివార ఆస్థానం"ఆనవాయితీగా ఆషాడమాసం దక్షిణాయనం పుణ్యకాలంలో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు నిర్వహిస్తారు. ఈ ప్రాధాన్యత ఘట్టం ఈనెల 17వతేదీ సోమవారం గోవిందుని ఆలయంలో బంగారువాకిలిలో జరిపిస్తారు. ఆణివార ఆస్థానంకు తిరుమల ఆలయంలో ఎంతో ప్రాశస్త్యం ఉంది. ఆరోజు ఉదయం సుప్రభాతసేవతో మేల్కొలిపే అర్చకులు ఉదయం మొదటి గంటి తరువాత విశ్వక్సేనులవారిని, ఉత్సవమూర్తులను బంగారువాకిలిలో కొలువుదీర్చుతారు. అక్కడ జీయర్లు, ఆలయ అర్చకులు, వేదపండితులు, టిటిడి అధికారులు స్వామివారికి వేదోక్తంగా ఆస్థానం నిర్వహిస్తారు. 17వతేదీ సోమవారం ఆలయంలో జరిగే కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలు రద్దుచేశారు.


BAJAJ FINSERV

## బంగారు అభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

### బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

### రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు&షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(17-07-23): అక్కయ్యపాలెం జివిఎల్; PI90GOL4490174, 4542192. అమలాపురం; P5T2GOL4406087, 4490291, 4490169, 4490656, 4490504. అనకపల్లి; P570GOL4463809, 4464209, 4463877, 4598317. అనంత్‌పూర్; P567GOL4412894, 4456130, 4520067, 4524472. చీరాల; P6R9GOL4421224, 4429121, 4437298, 4455324, 4510666, 4523639, 4530335. కడప P583GOL4571398. డాబాగార్డెన్స్ జీఎల్; PI55GOL4399916, 4499660. ద్వారకానగర్ జీఎల్; PI52GOL4524299, 4600057, 4609325, 4627706. ఏలూరు; P566GOL4422780, 4422961, 4422871, 4422823, 4422708, 4436736, 4438913, 4449527, 4563709, 4574711, 4574837, 4600526, 4631815. గుడివాడ; P563GOL4436345, 4596441. గూడూర్; P5N7GOL4549320, 4623014. (18-07-23): గుంటూర్; P443GOL4484224. గుంటూర్; P443GOL4484224, 4519589, 4605400. హెచ్‌బి కాలోని జివిఎల్; PI58GOL4402808, 4480419. హిందూపూర్ P4J6GOL4499134. జంగారెడ్డిగూడెం; PU29GOL4402622, 4421416, 4428207, 4429474, 4436294, 4457255, 4456163, 4479689, 4529944, 4541044, 4564874, 4581525. కాకినాడ; P469GOL4491686, 4540030. కంచర పాలెం జివిఎల్; PI54GOL4400104, 4416215, 4440493, 4542720, 4552634, 4570409, 4601094. కాసీబుగ్గ; P6X9GOL4440256, 4440054, 4564502. కొత్తపేట గుంటూర్; P73FGOL4399170, 4502233, 4499228. కూర్మన్నపాలెం జివిఎల్; PI57GOL4408076, 4428833, 4429171, 4457045, 4466892, 4466607, 4466449, 4508753, 4541976, 4552029, 4564187, 4566016, 4571051, 4570998, 4570952, 4571211, 4571647, 4604857, 4619031, 4618225, 4628537, 4632913. కర్నూల్; P482GOL4529103, 4528935, 4549137, 4564508. మదనపల్లె; P6Q8GOL4529237. (19-07-23): మధురవాడ జీవిఎల్; PI93GOL4403200. మధురవాడ జీవిఎల్; PI93GOL4403200, 4455224, 4584088. మార్కాపూర్; PW03GOL4413732, 4428583, 4428755, 4428489, 4428663, 4564491, 4583145, 4622923. మురళిపాలెం జివిఎల్; PI94GOL4436869, 4480598, 4564383, 4563352, 4628539. నంద్యాల్; P4J5GOL4437288, 4445590, 4459377, 4459141, 4459225, 4519474, 4549620, 4549683, 4549756, 4549494. నరసారావుపేట; P6W7GOL4520928, 4521088, 4570521. నెల్లూర్; P468GOL4439522, 4484534, 4503388, 4501247, 4501209, 4541422, 4548282, 4548238, 4570802, 4583469, 4628583. నెల్లూరు జివిఎల్; P19IGOL4398961, 4406187, 4423552, 4427250, 4439842, 4448973, 4446215, 4464966, 4464898, 4464856, 4475918, 4475973, 4476000, 4475725, 4482758, 4524487, 4525001, 4524142, 4523975, 4523647, 4549403, 4589083, 4627210. కొత్త గాజువాక జివిఎల్; PI53GOL4483762, 4561513. పాత గాజువాక జివిఎల్; PB47GOL4413024, 4415610, 4415758, 4412308, 4423899, 4431673, 4448840, 4454646, 4465865, 4523306, 4534808, 4535346, 4534632, 4534958, 4544818, 4563940, 4571783, 4582244, 4587988. ఒంగోలె; P564GOL4421990, 4422084, 4489574, 4487571, 4488664, 4504451, 4530021, 4597704, 4630574. పెద్దవాల్తైర్ జివిఎల్; PI56GOL4440377, 4599701, 4620603, 4620492. పెందుర్తి జివిఎల్; PI92GOL4406073, 4415849, 4419773, 4420060, 4440400, 4448873, 4459375, 4466197, 4471941, 4489902, 4488331, 4530033, 4540964, 4551774, 4566236, 4571834, 4592886, 4605023, 4612869, 4618915, 4627620, 4627703. (20-07-23): రైల్వే కోడూరు; PW04GOL4520629. రాజమండ్రి; P467GOL4421508, 4483008, 4630373. రాజాం; PU36GOL4522272. రవీంద్ర నగర్ జీవిఎల్; PI95GOL4458285. రాయచోటి; P6Y3GOL4436266, 4455483, 4455539, 4463674, 4498976, 4523445, 4548063, 4564396, 4561370, 4573534, 4592265, 4592154, 4596670, 4620307. శ్రీకాకుళం; P525GOL4406999, 4406951, 4406872, 4407051, 4414566, 4474772, 4512796, 4562257, 4562081, 4570709, 4588795. శ్రీకాళహస్తి; PX96GOL4474418, 4582846, 4589454, 4623106. శృంగవరపు కోట; P25WGOL4411986, 4439059, 4455573, 4503405, 4503064, 4503310, 4540650. సూళ్లూరుపేట; PT47GOL4399887, 4455821, 4521127, 4606590, 4606508. తాడిపత్రి; P6F5GOL4499534, 4499658. తణుకు; P6I4GOL4436642, 4436552, 4483327, 4481741, 4561039, 4588986. తెనాలి; P5L0GOL4401712, 4399737. (21-07-23): తిరుపతి; P442GOL4400439. తిరుపతి; P442GOL4400439, 4400714, 4400879, 4400064, 4400552, 4448813. తుని; P6I3GOL4399922, 4463054, 4491359, 4530226. విజయవాడ; P409GOL4398993, 4399026, 4508347, 4513412, 4510507, 4513632, 4513770, 4542571, 4549625, 4575908, 4592549. విజయవాడ అడిషనల్; PA76GOL4430525, 4438138, 4457693, 4509610, 4549672, 4549589, 4583513, 4604901. వైజాగ్; P408GOL4401838, 4400448, 4399161, 4413871, 4435860, 4464737, 4483484, 4501837, 4520272, 4521056, 4552039, 4565067, 4561115, 4573346, 4591068, 4592039, 4600980, 4600725, 4605860, 4620320, 4623371, 4628279, 4628293, 4630924. వైజాగ్ గోపాలపట్నం జివిఎల్; PB91GOL4403785, 4413754, 4430295, 4454673, 4458230, 4490385, 4490950, 4542679, 4549387, 4566275, 4573093, 4598033, 4605930, 4607794, 4608610, 4628359, 4631368. విజయనగరం; P470GOL4436640, 4448321, 4472293, 4474150, 4492080, 4504154, 4502357, 4511172, 4522034, 4534476, 4552315, 4562482, 4562370, 4562399, 4561593, 4571040, 4583767, 4592207, 4617861.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త


ఏ సమస్యనైనా ఎదుర్కోగలవాడు మేధావి.

-కార్లైల్

# అడ్రస్సులేని రహదారి భద్రత!

మానవుడు సుఖానికి సంతోషానికి అభివృద్ధి దోహదం కావాలి. సుఖం కోసం అభివృద్ధిమార్గాలను అన్వేషిస్తాం. రోడ్లు అభివృద్ధికి సోపానాలని అందరికి తెలిసిందే. మరీ ఆ సోపానాలే మృత్యువుకు మార్గాలైతే ఎవరికి చెప్పుకోవాలి? ఏమని చెప్పుకోవాలి? రోడ్డు ప్రమాదాల్లో మరణించేవారి, క్షతగాత్రులయ్యేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. ఇలాంటి సందర్భాల్లో మృతులకు సంబంధించిన బంధువులు, స్నేహితులు గుండెలు బాదుకొని ఏడ్చేవారిని చూసి కన్నీరు సైతం ఘనీభవించే స్థితికి చేరుకున్నామేమోననిపిస్తున్నది. రహదారి భద్రత విషయంలో ఎన్నోసార్లు న్యాయస్థానాలు అటు కేంద్రాన్ని, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించాయి. పెద్దపెద్ద ప్రమాదాలు జరిగినప్పుడు,లేక ప్రముఖులు ఎవరైనా ప్రమాదాల్లో చనిపోయినప్పుడు అన్నిస్థాయిల్లో చర్చలు జరుగుతుంటాయి. నివారణ చర్యలు తీసుకుంటున్నట్లు, పునరావృతం కాకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేస్తామని ప్రకటించడం, ఆ తర్వాత మరిచిపోవడమో లేక మరిచిపోయినట్లు నటించడమో ఆనవాయితీగా మారిపోయింది. తాజాగా మొన్న శనివారం తెల్లవారుజామున మహారాష్ట్రలో ఘోర ప్రమాదం చోటుచేసుకున్నది. బుల్దానా జిల్లాలో జాతీయ రహదారిపై జరిగిన ఈ ఘోర దుర్ఘటనలో ఇరవైఐదు మంది ప్రయాణికులు అగ్నికి ఆహుతయ్యారు. శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు నాగ్‌పూర్ నుంచి పూణెకి ముప్పైమూడు మందితో బయలుదేరిన బస్సు పింపల్‌ఖూటా వద్ద జాతీయ రహదారిపై స్తంభాన్ని డివైడర్‌ను ఢీకొన్న బస్సు బోల్తాపడిపోయింది. నిమిషాల వ్యవధిలో మంటలు చెలరేగడంతో ప్రయాణికులు తప్పించుకునే అవకాశం లేకుండాపోయింది. ఇరవై ఐదు మంది సజీవదహనం కాగా అందులో పదకొండు మంది పురుషులు, పద్నాలుగు మంది మహిళలు ఉన్నారు. మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా కాలి మాంసం ముద్దలుగా మిగలడంతో డిఎన్ఎ పరీక్షల ద్వారానే గుర్తించాల్సిన పరిస్థితి ఏర్పడింది.ప్రమాదానికి అతి వేగంతో పాటు డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని ప్రాథమిక దర్యాప్తులో వెలుగుచూసినట్లు తెలిసింది. ఘటనపై ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే విచారణకు ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ఐదులక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. ఈ ప్రమాదంతోనైనా ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని ప్రైవేట్ వాహనాల వేగాన్ని నియంత్రించాలని ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్ అభిప్రాయ పడ్డారు. ప్రమాదాలను అడ్డుకోవడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్‌థాకరే ప్రస్తుత పాలకులపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఈ ప్రమాదం గూర్చి మరవక ముందే మంగళవారం మహారాష్ట్రలోనే జరిగిన రోడ్డు ప్రమాదంలో మరో పదిమంది మృత్యువాత పడ్డారు.ముంబాయి ఆగ్రా జాతీయ రహదారిపై ధులేజిల్లా పలస్నేర్ గ్రామసమీపంలో ఒక ట్రక్కు బ్రేకులు ఫెయిల్ కావడంతో నియంత్రణ కోల్పోయి కార్లు బైకులపైకి దూసుకుపోవడంతో పదిమందివరకు మరణించగా మరో అరడజనుమంది గాయపడ్డారు.అలాగే తెలంగాణలో మంగళవారం జరిగిన ప్రమాదాల్లో ఆరుగురుమరణించారు. దేశంలో ప్రమాదాలు అంతకంతకు పెరిగిపోతుండడం అందులో అధికశాతం ప్రమాదాలు చోదకుల నిర్లక్ష్యం, తప్పిదంవల్లనే జరుగుతున్నాయని నిపుణుల అధ్యయనాల్లో తేలింది.కొందరు డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండడంవల్ల ఈప్రమాదాలు జరుగుతున్నాయి. మరొకపక్క రహదారుల్లో మద్యం షాపులు పెట్టి అమ్మేందుకు పాలకులు కూడా ప్రోత్సహిస్తున్నారు. దీనివల్ల ఆశించిన మేరకు ఆదాయం పెరుగుతుండవచ్చు కానీ జరుగుతున్న అనర్థాలను పట్టించుకోకపోవడం దురదృష్టం. ఒకరుకాదు, ఇద్దరుకాదు పదులు, వందలు కాదు ఏటా వేలసంఖ్యలో రోడ్డుప్రమాదాల్లో అసువులు బాస్తున్నారు. కుటుంబ సభ్యులను కోల్పోయిన అభాగ్యులకు ఏమిచ్చినా, మాటలతో ఎంత ఊరట కల్పించినా ఆ లోటు తీర్చలేం, పూడ్చలేం. తమ ఆప్తులను కడసారి చూడడానికి కూడా నోచుకోని వారెందరో ఉన్నారు. ఈ ప్రమాదాల నివారణలో పాలకులు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయడం లేదేమోననిపిస్తున్నది. గంటకు రెండు వందల కిలోమీటర్లకుపైగా వేగంతో దూసుకువెళ్లే వాహనాలు తయారు చేస్తున్నారు. వాటిలో భద్రతకు సంబంధించిన అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నిబంధనల మీద నిబంధనలు పెడుతున్నారు. కానీ అవి పూర్తిగా ఆచరణకు నోచుకోవడం లేదు. ప్రపంచవ్యాప్తంగా ప్రమాదాలు పెరుగుతున్నా భారతదేశం అగ్రస్థానంలో ఉందని చెప్పొచ్చు. యేటా ప్రపంచంలో రహదారి ప్రమాదాల్లో దాదాపు పద్నాలుగు లక్షల మందికిపైగా ప్రాణాలు కోల్పోతున్నట్లు అంచనా. భారత్‌లో లక్షాయాభైవేల మందికి పైగా చనిపోతున్నారు. ప్రపంచంలోని మోటారు వాహనాల్లో భారత్‌లో ఉన్నది రెండు శాతం మాత్రమే. అయినా మొత్తం రహదారి ప్రమాదాల మరణాల్లో పదకొండు శాతం భారత్‌లోనే జరగడం ఆందోళనే కాదు ఆవేదన కలుగుతున్నది. ఆస్తినష్టం కూడా భారీగానే జరుగుతున్నది. ఆస్ట్రేలియా, బ్రిటన్ తదితర దేశాల్లో ఆయా ప్రభుత్వాలు చట్టాలు తీసుకురావడమే కాదు సమర్థవంతంగా అమలు చేయడంతో కొంతవరకు ప్రమాదాలు నివారించగలిగాయి. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర పాలకులు చట్టాలు చేయడమేకాదు అవి అమలు చేసేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి. మానవతాదృష్టితోనైనా ఈ ప్రమాదాల నివారణకు నడుం కట్టాలి. ఇంకా ఇలాగే నిర్లక్ష్యం చేస్తే వాహనాలు మృత్యుదేవతల్లా రోడ్లపై వీరవిహారం చేయక మానవు. వేలాది మంది ప్రాణాలు అర్థాంతరంగా ముగియక తప్పవు.

మనిషిలో అంతర్గత పోరాటం ఆరంభమైనదంటే ఆ మనిషి ఎంతో కొంత విలువైనవాడే.



రాబర్ట్ బ్రౌనింగ్

మానవ మేధ స్వేచ్ఛగా ఉన్నప్పుడే సమాజ సంక్షేమానికి నిజమైన భద్రత లభిస్తుంది.



లాస్కీ

## ప్రజావాక్కు



### కోతుల బెడద పరిష్కరించండి

రాష్ట్రంలో కోతుల బెడద రోజురోజుకి పెరిగిపోతుంది. అడవులను విడిచి గ్రామీణ ప్రాంతాల్లోకి అవి ప్రవేశిస్తున్నాయి. పల్లెలను వాటి జీవన ఆవాసాలుగా మార్చుకుంటున్నాయి. ఆకలితో అలమటిస్తూ ఊర్లలో ప్రజలపై దాడులు చేస్తున్నాయి. జనాల చేతుల్లో ఏదైనా కనిపిస్తే లాక్కునే సమయంలో వారిని తీవ్రంగా గాయపరుస్తున్నాయి.ఇలాంటి పరిస్థితుల మధ్య జనాలు బెంబేలెత్తుతున్నారు. అడవుల్లో కోతులకు సరైన ఆహారం దొరక్కపోవడంతో ఇలాంటి పరిస్థితి నెలకొనడానికి ముఖ్య కారణంగా చెప్పవచ్చు. ప్రభుత్వం స్పందించి కోతులను పట్టి అడవుల్లో విడిచిపెట్టాలి. స్థానికంగా ఆయా గ్రామపంచాయతీల పాలకవర్గం తక్షణ చర్యలు తీసుకోవాలి. అదే విధంగా అడవుల్లో వాటికి అవసరమైన సరిపడా ఆహారాన్ని సమకూర్చాలి. వాటికోసం ఏర్పాటు చేసిన మంకీ ఫుడ్‌కోర్టులను పునరుద్ధరించి సక్రమంగా నిర్వహించాలి.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

### షిప్పింగ్ హార్బర్ నిర్మాణం

శ్రీకాకుళం జిల్లా ప్రజలు మత్స్యకారులు దాదాపు మూడున్నర దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న భావనపాడు షిప్పింగ్ హార్బర్ ఎట్టకేలకు నిర్మాణానికి నోచుకోబోతోందన్న వార్తనిజంగా ఒక శుభవార్త. భావనపాడువద్ద షిప్పింగ్ హార్బర్ నిర్మాణానికి గత 30 ఏళ్లుగా స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. 1996వ సంవత్సరంలో ఇక్కడ పనులకు శంకుస్థాపన కూడా జరిగినా పలు కారణాల వలన నిర్మాణం ముందుకు సాగలేదు. అయితే గత ఎన్నికల్లో ఇచ్చిన హామీకి అనుగుణంగా దాదాపు మూడువేల కోట్ల రూపాయలతో దీనిని నిర్మించేందుకు అదానీ కంపెనీతో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అవగాహన కుదుర్చుకుంది. దీని ద్వారా ఎగుమతులు, దిగుమతులు సులభతరమవడమే కాకుండా మత్స్యకారులకు కూడా మత్స్యసంపదను ఇతర ప్రాంతాలకు పంపించుకునేందుకు వీలుంటుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### రైతుకు కరవైన ఆదరణ

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులు అరకొరగా పండిన ధాన్యాన్ని తీసుకొచ్చి కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం విక్రయించడంకోసం అడుగడుగునా లంచం ఇవ్వక తప్పట్లేదు. తూకంచేసే గుమస్తాల నుంచి విక్రయ దస్తావేజులు పరిశీలించే అధికారుల వరకు అందిన కాడికి దండుకుంటున్నారు. ఆరుగాలం కష్టపడి నష్టపోయిన రైతును ఆదరించాల్సిన అధికారులు సైతం ఇటువంటి దురాక్రమణాలకు పాల్పడుతున్నారు.

-పుప్పాల నవీన్‌పటేల్, మహబూబాబాద్

### అంటురోగాలు షురూ!

రెండు తెలుగురాష్ట్రాల్లో రుతుపవనాల రాకతో వానలు మొదలయ్యాయి.వర్షాకాలం వచ్చేసింది. వాతావరణంలో తేమ, చల్లగా ఉండడంవలన దోమలు,ఈగలు ఎక్కువవుతున్నాయి. సూక్ష్మజీవులు,వైరస్‌లు వృద్ధిచెందుతాయి.వీటి కారణంగా మలేరియా, ఫైలేరియా, డెంగీ, టైఫాయిడ్, కలరా, అతిసారం, ఫ్లూ వంటి జబ్బులతోపాటు వైరస్ జ్వరాలు సోకే ప్రమాదం పొంచి ఉంది. ఎక్కువగా చిన్న పిల్లలు, వృద్ధులు, వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండే వారు వీరి బారిన పడతారు. మలేరియా తీవ్రమైన చలిజ్వరంతో మొదలవుతుంది. రోజూ విడిచి రోజూ జ్వరం వస్తూ ఉంటుంది. తలనొప్పి, ఒళ్లునొప్పులు కూడా ఉంటాయి. చికెన్‌గునియాలో చలితో జ్వరం, వాంతులు, కీళ్లనొప్పులు, శరీరంపై దద్దుర్లు వంటి లక్షణాలు కనబడతాయి. వర్షాకాలంలో వ్యాధులకు దూరంగా ఉండాలంటే రోగనిరోధక శక్తిని పెంచే పాలు,పండ్లు, కూరగాయలు, డ్రైఫ్రూట్స్‌ల తీసుకోవాలి. పిల్లలకు టీకాలు వేయించాలి. పౌష్టికాహారం ఎక్కువగా తీసుకోవాలి. జంక్‌ఫుడ్‌లకు దూరంగా ఉండాలి.

-డి.జె.మోహన్‌రావు, ఆమదాలవలస, శ్రీకాకుళం

### ఆదేశాలతో సరి?

ఇక నుంచి ప్రతి సంవత్సరం మూడు నెలలు భూసార పరీక్షలు నిర్వహించాలని ముఖ్యమంత్రిగారు మూడునెలల క్రితం ఆదేశించారు.అయినా రాష్ట్రంలో ఎక్కడా భూసార పరీక్షలు నిర్వహిస్తున్న దాఖలాలు లేవు. ఈభూసార పరీక్షలు గత ప్రభుత్వంలో యేటా క్రమంతప్పకుండా నిర్వహించేవారు. రైతులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చేవారు. వాస్తవం చెప్పాలంటే గత నాలుగు సంవత్సరాల నుంచి నామమాత్రంగా కూడా భూసార పరీక్షలు నిర్వహించడం లేదు. సిబ్బందికొరత, ప్రయోగశాలల్లో సదుపాయాలు మృగ్యం.ఇవేమీ సమీక్షించకుండా ఊరికే ఆదేశాలు ఇస్తే ప్రయోజనం లేదు. అధికారులు ముఖ్యమంత్రి మెప్పు కోసం లెక్కలుచెప్పడంతప్పవాస్తవాలు భిన్నంగా ఉంటున్నాయి.

-జి.రామకృష్ణ, కృష్ణాజిల్లా

### ఎన్నికల హడావిడి

రాష్ట్రంలో ఎన్నికలు ఇప్పుడే అన్నట్లుగా ఎన్నికల వేడి, వాతావరణం ఊపందుకుంటున్నాయి. రాష్ట్రరాజకీయ పార్టీ అధ్యక్షులు వారి వారి పార్టీలలో అభ్యర్థుల ఎంపిక కోసం వివిధ రకాలైన సర్వేలునిర్వహించడం జరుగుతుంది. రాబోయే ఎన్నికల కోసం పార్టీ తరపున అభ్యర్థి నిలబెట్టడం కోసం,కార్యకర్తల సూచనలు, సలహాలు, అభ్యర్థి సెలక్షన్ కోసం పార్టీ ముఖ్య నాయకులు చేస్తున్న హడావుడి అంతా ఇంతాకాదు

- మహేష్, వరంగల్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అంతరాలు తొలగించే విద్య అవసరం

ప్రపంచవ్యాప్తంగా ఏదేశంలో నైనా, ఏరాష్ట్రంలోనైనా అనుసరించే విద్యావిధానంపై సమాజ ప్రభావం దీర్ఘకాలికంగా ఉంటుంది. విద్య అనేది విద్యార్థులను సమాజ అవసరాలకు అనుగుణంగా తయారు చేస్తుంది. కనుక ఇప్పటికైనా పాలకులు విద్యావ్యాపారాన్ని అన్ని రూపాల్లో అరికట్టి ప్రజల ఆర్థిక,రాజకీయ సాంస్కృతిక అభివృద్ధికి అవసరమైన విద్యావిధానాలను రాజ్యాంగ విలువలపై రూపొందించి కేజీ నుంచి పీజీ వరకు, పరిశోధన రంగంలో కూడా సమాన అవకాశాలతో కూడిన సమాన ఉచితవిద్యను అందించి, ఇతర అభివృద్ధి చెందిన దేశాలలోవలె కామన్‌స్కూల్ విధానాన్ని నిర్వహించిశాస్త్రీయ లౌకిక ప్రజాతంత్ర విద్యావిధానాన్ని మానవీయ విలువలు పెంపొందించే విధంగా ఏర్పాటు చేయవలసిన అవసరం పాలకవర్గాలపైఉంది.



తండ సదానందం

విద్యా వికాసంతోనే పురోగమనాభివృద్ధి జరుగుతుంది. దేశ ప్రగతికి సాధనం విద్య. అభివృద్ధిని సాధించిన దేశాలే నేడు అభివృద్ధి పథంలో దూసుకు వెళుతున్నాయి. ఏ దేశమైనా అభివృద్ధి చెందిన దేశమంటే అక్కడ విద్యాభివృద్ధిని సాధించినట్లే. విద్యకు అధిక నిధులు కేటాయించి అందరికీ సమాన విద్యను ఉచితంగా అందుబాటులోకి తేవడం మూలంగానే ప్రగతి పథంలో పయనించడానికి మార్గం సుగమమైంది అని చెప్పవచ్చు. ప్రపంచ దేశాలలో నార్వే, స్వీడన్, ఫిన్లాండ్, కెనడా, అమెరికా దేశాలలో సైతం అత్యుత్తమ విద్యా విధానం అమల్లో ఉంది. అంతరాలు లేని విద్యను ప్రజలందరికీ ఒకే రకమైన విద్యను నాణ్యతతో కూడిన గుణాత్మక విద్యను అందిస్తున్నాయి. కానీ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయినను అందరికీ అంతరాలు లేని విద్య అందుబాటులోకి రాలేదు. రకరకాల విధానాలు రకరకాల పద్ధతులతో కూడిన విద్య ధనవంతులకు ఒకరకమైన విద్యఅనగా నాణ్యమైన విద్య, పేదలకు ఒకరకమైన విద్య అనగా నాసిరకం విద్యను ప్రభుత్వాలు అందిస్తున్నాయి. ప్రభుత్వాలు మారినప్పుడల్లా విద్యావిధానాలు మారుతున్నాయి. వాటి అవసరాలకు, ఆలోచనలకు అనుగుణంగా మారడం వల్ల విద్య సమాజ అభివృద్ధికి దోహదపడటం లేదు. సమాజ హితం, సంక్షేమం కోసం విద్యావిధానాలు రాలేదు. ఇప్పటికీ భారతీయ విద్యావిధానం ఫలితాలు ఇవ్వని ప్రయోగంగానే, విద్య పాలకవర్గాలకు ఉపయోగపడేవిధంగా మిగిలిపోయింది. పరిపాలన సౌలభ్యం కోసం వలస పాలకులు మెకాలే విద్యావిధానం తెచ్చి అమలు చేయడం జరిగింది. అధికార మార్పిడి జరిగిన తర్వాత దేశంలో కొంత మేరకు నాణ్యమైన విద్యను అందించాలని మొదటి తరం పాలకులు తాపత్రయపడ్డారు. తర్వాత ముఖ్యంగా ఆర్థిక సంస్కరణలు అమలైన తర్వాత ప్రపంచీకరణ నేపథ్యంలో పెట్టుబడిదారీ విధానాన్ని పెంచిపోషించే విధంగా ప్రయత్నాలు శరవేగంగా జరిగాయి. నేటి పరిస్థితుల్లో విద్య లాభసాటి వ్యాపారంగా మారి,కార్పొరేట్ విద్య మూడుపువ్వులు ఆరు కాయలుగా బలంగా పునాదులు వేసుకుంది. ఫలితంగా ఎన్నో దురావస్థలు మొదలయ్యాయి.భావితరాల బాల్యాన్ని, వారి అమూల్యమైన జీవితాలను చిదిమేస్తున్నాయి. మార్కెట్లో వస్తువులను ఆకర్షించడానికి ఎలాగైతే మాయాజాల పద్ధతులను ఉపయోగిస్తారో విద్యలో కూడా వాటిని ప్రవేశపెట్టి కార్పొరేట్ సంస్థలలో చదివితేనే ఉన్నతంగా స్థిరపడతారు అనే విధంగా వ్యవస్థను రూపొందించి, చదివిస్తే అందులోనే చదివించాలని ప్రజల మనసుల్లో విషబీజాలు మొలకెత్తింపచేసిఉన్న అరకొర ఆస్తులను తెగనమ్మి విద్యకు అధికంగా ఖర్చు చేస్తూ ఆర్థిక ఇబ్బందులతో తల్లిదండ్రులు సతమతమవుతుండగా, మరోపక్క ఇష్టంలేని చదువులతో,రకరకాల పరీక్షలలో మార్కులు తెచ్చుకోలేక, అటు తల్లిదండ్రుల ఆశయాలు, నమ్మకాలను నిలబెట్టుకోలేక తనువులు చాలిస్తున్న విద్యార్థులు అనేకం. ఇలాంటి విషాద సంఘటనలు లేని రోజులు లేవు. ప్రాణాలను పణంగాపెట్టే ఇలాంటి విద్యావిధానం మరి ఎక్కడ ఉండదు. ఉండకూడదు. భావితరాలు బలయ్యే విధానం ఎందుకు? ఇలాంటి దుర్మార్గపు విధానాన్ని అంతమొందించడానికి పాలకులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి. కానీ ఈ రాష్ట్రంలో ఈ దేశంలో అలాంటి చర్యలు మచ్చుకైనా కూడా కనపడవు.రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వాల చట్టాల ప్రకారం సమాన విద్య, నిర్బంధ ఉచిత విద్య, శాస్త్రీయ విద్య, అందరికీ అందించాలనే నిబంధనలను తుంగలోతొక్కి ప్రైవేటీకరణ కార్పొరేషన్ విధానాలకు వత్తాసుపలుకుతూ, విద్యను అలక్ష్యం చేయడం దేశ ప్రగతికి నిరోధం. ప్రభుత్వమే రకరకాల సంస్థలు, పద్ధతుల పేరిట విద్యను అందించడం అభ్యంతరకరం. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్,జనరల్ రెసిడెన్షియల్, సోషల్ వెల్ఫేర్,



బిసి వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, మైనారిటీ, ఏకలవ్య, ఆదర్శ పాఠశాలలు,కస్తూరిబా గాంధీ పాఠశాలలు, కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాలు, సింగరేణి, సైనిక్‌స్కూల్స్, రైల్వే స్కూల్స్ వంటి వాటిని ప్రభుత్వరంగంలో నిర్వహిస్తుండగా, మిషనరీ స్కూల్స్, సరస్వతి విద్యామందిర్, టెక్నో, కాన్సెప్ట్, ఇంటర్నేషనల్, ఐఐటి ఫౌండేషన్, మెడికల్ ఫౌండేషన్ పేరిట పలు రకాల పాఠశాలలు ప్రైవేట్‌రంగంలో నిర్వహిస్తున్నారు. వీటన్నింటిలో ఒకే రకమైన విద్య, ఒకే రకమైన బోధన ఉండదు. ఒకే దేశం, ఒకే భాష, ఒకే మతం, ఒకే చట్టం, ఒకే ఆలోచన, ఒకే అభిప్రాయం, ఒకే జెండా, ఒకే పార్టీ ఇలా ఏక్‌భారత్, శ్రేష్ట్ భారత్ ప్రస్తావనతో ముందుకు సాగుతున్న నేటి కేంద్రప్రభుత్వం అందరికీ ఒకే విద్యా విధానం ఉండాలని కోరుకోకపోవడంలో మతలబ్‌ఏమిటో?వ్యాపార సంబంధాలలో విదేశీ వ్యవహారాల సంబంధాలలో అంటకాగుతున్న అమెరికా దేశంలో కూడా ఒకే విద్యావిధానం అది ప్రభుత్వం రంగంలోనే ఉండడం విశేషం.అక్కడ 87శాతం పిల్లలు ప్రజాధనంతో నడిచే ప్రభుత్వస్కూల్లోనే చదువుతున్నారు. ఇతర దేశాల కంటే అమెరికాలో ఒక్కో విద్యార్థిపై పెట్టే ఖర్చు చాలా ఎక్కువ. సగటున యేడాదికి ఒక విద్యార్థిపైసుమారు 14,840 డాలర్లు అనగా మన కరెన్సీలో 12లక్షల 17వేలు, కాగా మన దేశంలో ఒక్కో విద్యార్థిపై కేవలం 8297 రూపాయలు మాత్రమే ఖర్చు చేస్తున్నారు. ఈ విషయం ఇటీవల అమెరికాను పర్యటించిన పాలకపెద్దలకు తెలియందికాదు. పలు విషయాలలో ఆ దేశాన్ని అనుసరిస్తున్న విద్యా విధానంలో మాత్రం అనుసరించకపోవడం శోచనీయం. దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొన్ని రకాల పాఠశాలలో నాణ్యమైన విద్యను, అన్ని రకాల భౌతిక మౌలిక వసతులను సమకూర్చ ప్రయత్నం చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా మారుమూల పల్లెల్లో ఉన్న సర్కారు బడులపై శీతకన్ను వేయడం విద్యనుపేదలకు దూరం చేయడమే.ఈ మధ్య కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా 26వేల 65 సర్కార్ స్కూళ్లలో మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా రెండేళ్ల కిందట 7289.54 కోట్లతో మూడు దశలలో పాఠశాలల అభివృద్ధి చేస్తామని ఎక్కువ మంది పిల్లలు చదివే 9123 బడులను ఎంపిక చేసి 3497.62 కోట్లు ఖర్చు చేస్తామని ప్రకటించి 2022-23 విద్యాసంవత్సరానికి కేవలం 299.33కోట్లు మాత్రమే ఖర్చు చేసి ఈ యేడాదికి మండలానికి రెండు స్కూళ్ల మాత్రమే అభివృద్ధి చేస్తామని పూర్తిస్థాయిలో చేయలేకపోవడం చేసిన పనులకు సకాలంలో బిల్లు చెల్లించకపోవడంతో పనులన్నీ మధ్యలోనే ఆగిపోవడంతో పాఠశాలలో చదివే విద్యార్థినీలు మూత్రశాలలుమరుగుదొడ్లు లేక నానాఅవస్థలు పడుతున్నారు. మధ్యాహ్నభోజన కార్మికులు అప్పులపాలై శ్రమకు తగ్గఫలితం కనీసం రోజువారి కూలీ కూడా గిట్టుబాటుకాక నాణ్యమైనభోజనం అందించడంలో అనేకఅవరోధాలు ఎదుర్కొంటున్నారు. పాఠశాలకు వచ్చే విద్యార్థులలో నూటికి అరవై శాతం పైగా అర్ధాకలితో వచ్చే పౌష్టికాహారం ఎరుగని పిల్లలే ఉంటారు.పాఠశాలల్లోనే కాదు అన్నిరకాల ప్రభుత్వసంస్థల హాస్టల్‌లో యూనివర్సిటీలలో నాణ్యమైన,శుచికరమైన భోజనం అందించకపోవంతో తరచుగా ఆయా విద్యార్థులు హాస్పిటల్స్ బారినపడి తీవ్రఅనారోగ్యానికిగురై ప్రాణాలు కోల్పోయిన సంఘటనలుఅనేకం, ఎన్నో అనుభవంలో ఉన్నాయి.అలాగే నేడు ప్రభుత్వ యాజమాన్యంలో నడిచే అన్నిరకాల విద్యాసంస్థలలో ప్రాథమికస్థాయినుండి యూనివర్సిటీ స్థాయి వృత్తిపరమైన మెడికల్, ఇంజినీరింగ్ లాంటి ప్రతిష్టాత్మకమైన కోర్సులకు చెందిన కళాశాలలో సైతం బోధన, బోధనేతర సిబ్బంది ఖాళీలుఎక్కిరిస్తున్నాయి. నాణ్యమైన విద్య అందక విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా నిర్వీర్యం అవుతుంది. పాఠశాల విద్యాశాఖలో 24వేల ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాల్సిన అవసరం ఉంది.వీటికితోడు రాష్ట్రంలో విద్యార్థులకు ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ల కింద 5117 కోట్లు చెల్లించకుండా పెండింగ్‌లో ఉంచడం, విద్యాసంవత్సరం ప్రారంభమై 20రోజులు గడుస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో పుస్తకాలు, యూనిఫామ్స్ ఈ సంవత్సరం నుంచి అందచేస్తామన్న నోటుపుస్తకాల పంపిణీకూడా జరగలేదు. దీంతో జూన్ నెలలో కావలసిన సిలబస్ ప్రారంభంకాకపోవడం ఇబ్బందికరం. ప్రపంచవ్యాప్తంగా ఏదేశంలో నైనా, ఏరాష్ట్రంలోనైనా అనుసరించే విద్యావిధానంపై సమాజ ప్రభావం దీర్ఘకాలికంగా ఉంటుంది. విద్య అనేది విద్యార్థులను సమాజ అవసరాలకు అనుగుణంగా తయారు చేస్తుంది. కనుక ఇప్పటికైనా పాలకులు విద్యావ్యాపారాన్ని అన్ని రూపాల్లో అరికట్టి ప్రజల ఆర్థిక,రాజకీయ సాంస్కృతిక అభివృద్ధికి అవసరమైన విద్యావిధానాలను రాజ్యాంగ విలువలపై రూపొందించి కేజీ నుంచి పీజీ వరకు, పరిశోధన రంగంలో కూడా సమాన అవకాశాలతో కూడిన సమాన ఉచితవిద్యను అందించి, ఇతర అభివృద్ధి చెందిన దేశాలలోవలె కామన్‌స్కూల్ విధానాన్ని నిర్వహించిశాస్త్రీయ లౌకిక ప్రజాతంత్ర విద్యావిధానాన్ని మానవీయ విలువలు పెంపొందించే విధంగా ఏర్పాటు చేయవలసిన అవసరం పాలకవర్గాలపైఉంది.●

# సిలికాన్ ఇండియా కలలు సాకారమయ్యేనా?

బి. మధుపాలి

సెమికండక్టర్, కంప్యూటర్, మైక్రో లేదా ఇంటిగ్రేటెడ్ చిప్స్‌రూపంలో ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ ఐసిటి ఉపకరణాల ముఖ్య భాగాలుగా ప్రపంచ మానవాళి ముందు మరో అద్భుత ప్రపంచాన్ని నిలుపుతున్నాయి. నేటి అత్యాధునిక డిజిటల్ విప్లవంతో దేశ సరిహద్దు రేఖలు చెరిగిపోయి,దూరాలు అర్థరహితం కావడంతో భూగోళం ఓ కుగ్రామంగా మారిపోవడం చూస్తున్నాం. అరచేతిలో స్మార్ట్‌ఫోన్ వైకుంఠం తిష్టవేసింది. డిజిటల్ అంతర్జాలవలలో ప్రపంచ నలుమూలలు అనుసంధానించబడ్డాయి. ఎలక్ట్రానిక్ ఉపకరణానికి మెదడుగా కంప్యూటర్ సిలికాన్ చిప్ పనిచేస్తుంది. ఆధునిక డిజిటల్ ప్రపంచానికి గుండెకాయగా సెమికండక్టర్ చిప్స్ పేరు పొందాయి. నేటి ఆధునిక శాస్త్రసాంకేతిక యుగంలో సెమికండక్టర్ చిప్స్ రూపంలో సమాచారాన్ని నిల్వ ఉంచడం ఆప్తులతో ప్రేమల్ని పంచుకోవడం (కమ్యూనికేషన్ చిప్స్)వేకువనే నిద్ర లేవడం (లాజిక్ చిప్స్)నిద్రించినప్పుడు అవయవాల పర్యవేక్షణ (సెన్సార్ చిప్స్)చేయడం లాంటి పలుఅంశాలతో సెమికండక్టర్ చిప్స్ బహువిధాలుగా మన జీవనశైలిలో తెలియకుండానే భాగం అయ్యాయి. ప్రపంచంలో ఏ భాగంలో ఏ సమయంలో పయనించినా మనకు సుస్పష్టంగా దారిని చూపగల గూగుల్ మ్యాప్‌లు మానవాళికి ఎంతో మేలు చేస్తున్నాయి. చిప్స్‌లో అంతర్భాగంగా ఎలక్ట్రానిక్ సర్క్యూట్‌పొరలు సిలికాన్ ఉపరితలంపై ఏర్పడి ఉంటాయి.సమాచార నిల్వ,సమాచార ప్రసారం, వేగంగా డేటాను విశ్లేషించడం లాంటి ముఖ్య విధులను సెమికండక్టర్ చిప్స్ నిర్వహిస్తూ, నేటి డిజిటల్ విప్లవానికి కారణమవుతూ ఐసిటి వ్యవస్థలకు పునాదులుగా మారుతున్నాయి. ఆధునిక డిజిల్ ప్రపంచంలో అర్ధవాహక చిప్స్‌హీరోలుగా అగ్రభాగాన నిలుస్తున్నాయి.ముఖ్యంగా సెమికండక్టర్ చిప్స్‌లాజిక్, మెమోరీ చిప్స్‌అనబడే రెండు రకాలు ఉంటాయి.ప్రతి ఎలక్ట్రానిక్ ఉపకరణంలో ఈ రెండు రకాల చిప్స్‌అవసరం అవుతాయి.ప్రాసెసర్స్, గ్రాఫిక్ కార్డులు లాంటివి లాజిక్ చిప్స్‌కు ఉదాహరణలు కాగా ర్యామ్, యస్‌డి కార్డులు మెమొరీ చిప్స్‌కు ఉదాహరణలుగా పేర్కొనవచ్చు. 1971లో 4004 ట్రాన్సిస్టర్‌చిప్స్ తయారు చేసిన ప్రపంచం నేడు బిలియన్ల ట్రాన్సిస్టర్లను తయారు చేసేస్థితికి చేరినా డిమాండ్‌కు తగిన ఉత్పత్తులను చేయలేకపోవడం విచారకరమే.కొవిడ్ సమయంలో మానవాళిని ఏకంచేసిన సెమికండక్టర్ చిప్స్‌తో కూడిన స్మార్ట్ ఫోన్, డిజిటల్ టివిలాంటి అనేక ఎలక్ట్రానిక్ ఉపకరణాలు వాడుకుంటున్నాం. ఆన్‌లైన్ విద్యాబోధనలు, వర్క్‌ఫ్రమ్‌హోమ్, ఇ-వాణిజ్యాలు మన జీవన శైలిలో అనివార్యంగా భాగం కావడంచూశాం. అనేక ఎలక్ట్రానిక్ ఉపకరణాలు తయారు చేసే పరిశ్రమలు తమ ఉత్పత్తులను తగ్గించుకున్నాయి. అత్యంత చిన్నదైనప్పటికీ చిప్స్ లేకుండా డిజిటల్ ప్రపంచం క్షణం కూడా గడవదు. ఆసియాకు చెందిన తైవాన్, చైనా, దక్షిణ కొరియాల్లోని కంపెనీలు సిలికాన్ చిప్స్‌ను పెద్దఎత్తున తయారు చేయడం జరుగుతోంది.రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, యూయస్-చైనా సంబంధాలు చెడిపోవడంతో చిప్స్ కొరత పెరిగింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న చిప్స్‌కొరత ఇండియాలో కూడా తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నది. ఈ చిప్స్ కొరతను తీర్చడానికి భారత ప్రభుత్వం స్వదేశీ ఉత్పత్తులను సిలికాన్ ఇండియా ప్రోగ్రామ్స్‌నుప్రోత్సహిస్తున్నది. నేడు రాజస్థాన్, ఆంధ్ర, గుజరాత్, పశ్చిమబెంగాల్, తమిళనాడు లాంటి రాష్ట్రాల్లో సిలికాన్ ముడి సరుకులు అందుబాటులో ఉన్నాయి. ప్రపంచ దేశాలతో పోటీ పడటానికి సిలికాన్ చిప్స్ తయారీలో స్వయంసమృద్ధిని పొందడం కనీస అవసరం అయింది. ●

# నిరుద్యోగులకు ఉపాధి కల్పించలేరా?



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

భూగోళంలో ఆరింట ఒకవంతు జనాభా భారత్‌లోనే ఉందనే సంగతి మర్చిపోకూడదని, భారత్ అభివృద్ధి ప్రపంచ అభివృద్ధి అని అమెరికా కాంగ్రెస్‌లో ఇటీవల మన ప్రధానమంత్రి ప్రసంగించారు. భారత్ త్వరలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారిపోతుందని కూడా అన్నారు. ప్రపంచం మొత్తం భారత్‌వైపే చూస్తుందని అన్నారు. మనదేశంలో 70శాతం జనాభా పనిచేసే వయసున్న వారు ఉండడం వలన దేశాన్ని యంగ్ ఇండియా అని పిలుస్తున్నారని, యువశక్తి అధికంగా ఉండడం వలన (సగటు భారతీయుని వయసు 28 సంవత్సరాలు)మనదేశం ప్రపంచంలో మొదటిస్థానంలో రావడం మూలాన జనాభా ఉత్పత్తి కారకంగాను, వినియోగకారకంగానూ కూడా ఉన్నందున అగ్రరాజ్యంగా మనదేశం అవతరించేస్తుందని, ఇక ఈ శతాబ్దం మనదేనని భావిస్తున్నారు. మంచిదేగాని మన ప్రజలు ఉద్యోగరీత్యా, ఆదాయాలరీత్యా, విద్య, ఆరోగ్య, లింగ,వర్ణ కుల వివక్ష రీత్యా ఉన్నతమైన ఆర్థిక వ్యవస్థవైపు ప్రజలందరూ పాల్గొని ఆనందంగా ఉండే విధంగా భారత్ మెరిసిపోతుందా అనేది ఇప్పుడు ఉండే పరిస్థితుల రీత్యా పరిశీలించాల్సిందే! ఎందుకంటే ఉద్యోగం లేదా పనిచేసే వయసు 15-64 సంవత్సరాలు అనుకుంటే అలాంటి వాళ్లు 92.5 కోట్ల మంది ఉన్నారు. వీళ్లు ఉత్పత్తి వినియోగం, ఆదాయం కూడా చేయగలరు.ఉద్యోగాల విషయానికి వస్తే గత యేడాది జులైలో పార్లమెంట్‌లో అడిగిన ఒక ప్రశ్నకు కేంద్రప్రభుత్వం సమాధానమిస్తూ 2014-22 మధ్యకాలంలో ప్రభుత్వానికి 22.05 కోట్లు దరఖాస్తులు వచ్చాయని అయితే అందులో ఉద్యోగనియామక ఉత్తర్వులు అందుకున్నది కేవలం 7.2 లక్షలు మాత్రమే లేదా 0.3 శాతం మందికి ఉద్యోగాలు మాత్రమే లభించాయి. ప్రస్తుతం దేశంలో ఉద్యోగాలు లేక నిరాశ నిస్పృహలతో అల్లాడుతున్నారు. అంతేకాకుండా ప్రపంచ జనాభా లెక్కల ప్రకారం దేశ యువజనాభాలో 30.7శాతం అటు చదువు లేదు ఇటు ఉద్యోగం లేదు. పోనీ ఏదైనా శిక్షణ పొందుతున్నారా అంటే అదీలేదు. మెరిసే భారత దేశంలో వీళ్లపాత్రఏమో అర్థం కాదు. 2022 ఏప్రిల్ నాటికి 48 లక్షల ఉద్యోగస్తులు కేంద్ర ప్రభుత్వంలో ఉండగా వారిలో ప్రభుత్వరంగ సంస్థల్లో 10 లక్షలు, ప్రభుత్వ బ్యాంకుల్లో 8లక్షలు, రాష్ట్రప్రభుత్వ ఉద్యోగస్తులు 1.32 కోట్లు. మొత్తం రెండుకోట్ల మంది దేశంలో ఉద్యోగస్తులు ఉన్నారు. అయితే మనదేశ జనాభా 140 కోట్ల మంది ఉంటే ఉద్యోగస్తులు మాత్రం 1.5 శాతంగా ప్రజలకు తమ సేవలు చేస్తున్నారు. ఈ విధంగా దేశంలో ఉద్యోగాలు లేకుండా ఉత్పత్తి కార్యక్రమాలు లేకుండాపోతే ఆదాయాలు ఉండవు. ఆర్థికవ్యవస్థ ఎలా పురోగమనవైపు పయనిస్తుంది. దేశం ఎలా మెరిసిపోతుంది? దేశం ఎదుర్కొంటున్న ఇంకో ముఖ్యమైన సవాల్ మహిళల సాధికారిత. లింగ వివక్షత రీత్యా 147 దేశాలలో మనదేశం స్థానం 127వది. స్త్రీల ఆదాయాలు అధికారిత రాజకీయ సాంకేతిక సామాజిక పరిస్థితులు బేరీజు వేసి మనదేశానికి 127వ ర్యాంకు వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఇచ్చింది. ఈ శతాబ్దంలోనైనా స్త్రీల సాధికారిత జరిగేనా? మహిళలు అతి తక్కువగా కేవలం 22 శాతం మాత్రమే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందుతున్నది మనదేశంలోమాత్రమే.అమెరికాలో అయితే 73శాతం,చైనాలో ఇది 76శాతంగా ఉన్నది. ఆరోగ్యంపై దేశం పెడుతున్న ఖర్చు ప్రపంచంలోనే అత్యాల్పం. నేషనల్ ఫ్యామిలీ హెల్త్‌సర్వే ప్రకారం (2021) దేశంలో ఐదేళ్ల కంటే తక్కువ వయసు వారిలో 35 శాతం మంది వృద్ధి కుంటుపడింది. ప్రపంచ ఆరోగ్య సంస్థల లెక్కల ప్రకారం మనదేశంలో ప్రతి పది వేలమంది పౌరులకు కేవలం ఐదు ఆస్పత్రి బెడ్లు మాత్రమే



ఉన్నాయి. మహిళల్లో సగం మంది రక్తహీనతతో బాధపడుతున్నారు. ఆకలి ఎక్కువగా ఉన్న 107 దేశాలలో భారత్‌ది 94వస్థానం. ప్రపంచంలో 1/4 మంది పేదలు భారతీయులే. ఇలా ప్రజల సేవల విషయంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం కనపరిచి నౌకాశ్రయాలను, విమానాశ్రయాలను నిర్మించి రోడ్లు, రైల్వేలని ఈ దేశంలో అన్ని వసతులు సదుపాయాలు ఉన్నాయని ప్రపంచ పారిశ్రామికవేత్తలు ఈ దేశానికి వచ్చి పెట్టుబడులు పెట్టి దేశ ఆర్థిక అభివృద్ధికి సహాయపడాలని ప్రధాని, మంత్రులు, ముఖ్యమంత్రులు విదేశీ పెట్టుబడిదారులను యాచిస్తున్నారు. దేశ స్వాతంత్ర్య తొలిరోజుల్లో భారత ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపించి తద్వారా ఉత్పత్తులను ఉద్యోగ కల్పన పెంచాలని తలపెట్టి సఫలీకృతులయ్యారు. నేడు అవే సంస్థలను అమ్మేస్తున్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రభుత్వం అమ్మడాన్ని పెట్టుబడులు ఉపసంహారణ అంటాం. ప్రస్తుతం మనదేశంలో 3200 విదేశీ కంపెనీలు ఉన్నాయి. వారి దప్పిక తీరలేదు అన్నట్లుగా ప్రైవేటీకరణ ప్రక్రియ ఇప్పుడు పతాకస్థాయికి చేరుకున్నది. 2017-18 వరకు 347439 కోట్ల రూపాయలకు ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేశారు. ఇటువంటి పరిస్థితుల్లో ఉద్యోగ కల్పన వీలుకాదు. అశేష ప్రజానీకం నిరుద్యోగంతో కనీస సౌకర్యాలు పొందలేకపోతున్నారు. దేశంలో 42.5 శాతం సంపద ఒకే ఒక శాతం జనాభా దగ్గర ఉంది. 50 శాతం జనాభా దగ్గర 2.8 శాతం సంపద మిగిలి ఉంది. మనదేశం అత్యంత అసమానతతో కూడుకున్న దేశమని 157 దేశాలలో 95వస్థానంలో ఉన్నదని సిఐఎ ప్రపంచ ఫేస్‌బుక్‌లో తెలియచేసింది. మంచినీరు కూడా లభించని దేశాలలో మనదేశం 122 దేశాల్లో 120వస్థానంలో ఉంది. దీనికంతటికి కారణం ప్రభుత్వాలు ఉద్యోగ కల్పనపై పెట్టుబడులు పెట్టకపోవడం వలన మెరిసే భారత్ ధనికుల పరంగానే ఉంది. ఇప్పుడు మరలా అగ్రరాజ్యం అమెరికాతో న్యూవరల్డ్ ఆర్డర్ ఆవిష్కరణ అంటూ భారత్‌ప్రగతి అమెరికాకు ఉత్తమం అంటూ అమెరికా టెక్నాలజీ భారత్‌కు ఉపయోగపడాలని సాంకేతిక బదలాయింపులు జరగాలని, పెట్టుబడులు రావాలని వాణిజ్య ఒప్పందాలు, చేసుకునేందుకు శతవిధాలా ప్రయత్నించడం మూలాన ఈ శతాబ్దంలో మనదేశం ఎలా అభివృద్ధి చెందుతుందో వేచి చూడాలి. ●

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం జులై 5 2023





# బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలుగా పురందేశ్వరి నియామకం పట్ల హర్షం



**కాకినాడ సిటీ, జులై 4, (ప్రభాతవార్త):** బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలుగా దగ్గుబాటి పురందేశ్వరి నియామకం పట్ల కాకినాడ నగరానికి చెందిన నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పురందేశ్వరి నాయకత్వంలో రాష్ట్రంలో బిజెపి 2024 ఎన్నికల గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని వారు చెప్పారు. పురందేశ్వరి చేస్తున్న సమస్యలపై రాష్ట్ర పిలుపునుసరించి తాము క్షేత్రస్థాయిలో వివిధ రకాలుగా ప్రజల్లో పర్యటన చేస్తామని చెప్పారు. పురందేశ్వరికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాష్ట్ర మీడియా విభాగ అధికార ప్రతినిధి యెనిమిరెడ్డి మాలకొండయ్య, బిజెపి కాకినాడ సిటీ మాజీ అధ్యక్షుడు చిట్నీడి శ్రీనివాస్, నాయకులు గట్టి సత్యనారాయణ, సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న, తుమ్మల పద్మజ, వేటుకూరి సూర్యనారాయణ రాజు, పైడా కృష్ణమోహన్, కవికొండల భీమశేఖర్, రంబాల వెంకటేశ్వరరావు, చక్క రమేష్, దొడ్డు వీరేంద్ర తదితరులు ఉన్నారు.

# జగనన్న సురక్ష కార్యక్రమం బాధ్యత వాలంటీర్లు, సచివాలయ సిబ్బందిదే : హోమ్ శాఖామాత్యులు డా. తానేటి వనిత



**తాళ్ళపూడి, జులై 4, (ప్రభాతవార్త):** రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష పథకం సక్రమంగా నిర్వహించాల్సిన బాధ్యత వాలంటీర్లు సచివాలయ సిబ్బందిపైనే ఉందని రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. పథకాన్ని సక్రమంగా అమలు చేయడంలో వాలంటీర్లు సచివాలయ సిబ్బంది వారితో పాటు నాయకులు కార్యకర్తలు కలిసి ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా సురక్ష కార్యక్రమాన్ని సక్రమంగా చేపట్టాలని రాష్ట్ర హోం శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత పేర్కొన్నారు వేగేశ్వరపురం సచివాలయం టు వద్ద జరిగిన సురక్ష కార్యక్రమంలో ధృవీకరణ పత్రాలను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేగేశ్వరపురం గ్రామానికి సుమారు 40 లక్షల రూపాయల వ్యయం తో కూడిన విద్యుత్ అభివృద్ధి పనులు చేపట్టామని పేర్కొన్నారు. ప్రజలకెవరికైనా సమస్యలుంటే చెప్పాలని మంత్రి వనిత కోరిన సందర్భంలోనే గ్రామంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించుకున్నారు. ఇటీవల కరెంట్ షాక్‌కు గురైన యువకుని సమస్యను మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. గ్రామంలో కొంతమంది రైతులు తమకు సంబంధించిన భూములను దేవాదాయ శాఖ వని ఫిర్యాదు చేయడం పట్ల రైతులు మంత్రి వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో డ్రైనేజీ సమస్య ఉందని, గోదావరి నది తీరంలో గల ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికి అడ్డంకులు తొలగించాలని తదితర సమస్యలను గ్రామస్తులు మంత్రి వద్ద తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్ జగనన్న సురక్ష ద్వారా 519 సమస్యలకు పరిష్కారం చూపుతూ ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశామని తెలిపారు. వెగేశ్వరపురం విచ్చేసిన మంత్రి వనితకు గ్రామ సర్పంచ్ కొమిరెడ్డి పరశు రామారావు మరియు వైకాపా నాయకులు స్వాగతం పలికారు ఎంపీటీసీ లక్ష్మణరావు, ఉపసర్పంచ్ మదన్, ఎంపీపీ జొన్నకుటి పోసిరాజు, ఏఎంసీ వల్లభ శెట్టి శ్రీనివాసు, జెడ్పి వైస్ చైర్మన్ పోసిన శ్రీలేఖ మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ, ఎంపీడీవో వెంకటరమణ, డిప్యూటీ తాసిల్దార్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మంత్రి దిష్టికి తీసుకువచ్చిన పలు సమస్యలకు అక్కడే ఉన్న అధికారులను పిలిచి సమస్య పరిష్కారం చేసి తమకు తెలియజేయాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం తాళ్ళపూడి మండలం పోచవరంలో సర్పంచ్ కాకర్ల హేమలత, మండల వైకాపా అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వరరావుల అద్వర్యంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోమ్ శాఖా మంత్రి డా.తానేటి వనిత ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. సొసైటీ అధ్యక్షులు దొరబాబు, తహసీల్దార్ రాధిక, ఈఓపిఆర్డీ వీరన్న, పంఛాయతి కార్యదర్శి రామ లక్ష్మీ, రఫీ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గుడికి వెళ్ళాలన్నా పూజ చేయాలన్నా దైవానుగ్రహం ఉండాలి : పుల్లేటికుర్రులో ప్రత్యేక పూజలు నిర్వహించిన సినీ నటుడు సుమన్




**అంబాజీపేట, జులై 4, (ప్రభాతవార్త):** దైవానుగ్రహం లేకుండా ఏ పనులూ చేయలేమని, గుడికి వెళ్ళాలన్నా, పూజ చేయాలన్నా అదృష్టం ఉండాలని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా స్వామి అనుగ్రహం ఉంటే సాధ్యం కానిదేదీ ఉండదని ప్రముఖ సినీ నటుడు సుమన్ తెలిపారు. గురుపౌర్ణమిని పురష్కరించుకుని అంబాజీపేట మండలం పుల్లేటికుర్రులో చౌడేశ్వరీ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి వారి ఆలయంలో సినీ నటుడు సుమన్ మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుల్లేటికుర్రుకు చెందిన ప్రముఖ వాస్తు, జ్యోతిష్య, పంచాంగ కర్త కారుపర్తి నాగమల్లేశ్వర సిద్ధాంతి ఆధ్వర్యంలో సుదర్శన హోమం నిర్వహించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో సుమన్ తరచూ పాల్గొంటారని, కుటుంబ క్షేమం, ప్రజల క్షేమం కొరకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. సుదర్శన హోమంతో పాటు గణపతి హోమం, నవగ్రహపూజ, సుబ్రహ్మణ్య, ఆంజనేయ ఆరాధన వంటి పలు పూజలు నిర్వహించామని నాగమల్లేశ్వర సిద్ధాంతి తెలిపారు. అంతకుముందు ఆలయ మర్యాదలతో సుమన్‌కు స్వాగతం పలికారు. ఆయనవెంట స్వర్ణాంధ్ర వ్యవస్థాపకులు పడాల రామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ గురుపౌర్ణమిని పురష్కరించుకుని గత రెండు రోజులుగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ప్రముఖ దేవాలయాలను దర్శించానన్నారు. ద్రాక్షారామం మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వరస్వామి, అంతర్వేది శ్రీ లక్ష్మీనృసింహస్వామి వార్ల ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించానని తెలిపారు. ఏలేశ్వరంలో ప్రముఖ నాడీపతి వైద్యులు కృష్ణంరాజు ఆధ్వర్యంలో గోమాత క్షేత్రాన్ని సందర్శించానని, ఈ క్షేత్రంలో ఒక అడుగు ఎత్తు ఉన్న సుమారు 100 ఆవు దూడలతో పాటు, రెండు, మూడు అడుగుల ఎత్తు ఉన్న సుమారు 1000 ఆవులు ఉన్నాయన్నారు. హిందువులు పరమ పవిత్రంగా భావించే గోమాతలను సంరక్షించడంతో ఆ క్షేత్రం ఆంధ్రాకే గర్వకారణమన్నారు.

**తెలుగుతో పాటు పలు భాషా చిత్రాల్లో చేస్తున్నా :**

ఫ్యాక్షనిజంకు ముగింపు పలకాలనే ఉద్దేశ్యంతో "సిద్ధప్ప గట్టు" చిత్రంలో లీడ్ రోల్‌లో మను దర్శకత్వంలో నటిస్తున్నానని, పురుషులతో సమానంగా మహిళలు వ్యాపార,ఉద్యోగ రంగాల్లో ముందుండాలని, ముఖ్యంగా మహిళలు కత్తులు, తుపాకీలు చేతపట్టకూడదనే మెసేజ్ ఓరియెంటెడ్ చిత్రం చేస్తున్నానని సుమన్ తెలిపారు. అనంతపురంలో జరిగిన నిజ జీవిత కథ ఆధారంగా ప్రసాద్ దర్శకత్వంలో "చెంగప్ప"అనే చిత్రం చేస్తున్నానని, ఓ కాలేజ్ లో చదివిన విద్యార్థి అదే కాలేజ్ కి ప్రిన్సిపాల్‌గా రావడం, ఆయనకు ఎదురైన ప్రతిఘటనలు ఇతివృత్తంలో సినిమా చేస్తున్నామని చెప్పారు. అలాగే తమిళం, కన్నడం, ఒరియా వంటి పలు భాషల్లో సినిమాలు చేస్తున్నానన్నారు. (మిగతా 6వ పేజీలో)

## ప్రభుత్వ లక్ష్యాలను సాధించడానికి సమిష్టిగా కృషి చేద్దాం



**గండేపల్లి, జులై 4, (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలో జరుగుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శిక్షణా తరగతులను పరిశీలించడానికి వచ్చిన అనపర్తి మండల విద్యాశాఖాధికారి నల్లమిల్లి సత్తిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ సాంకేతిక విద్యను బాల్యం నుంచి అందించడంలో ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. శిక్షణ నేర్చుకున్న అంశాలు తరగతి గదిలో వినియోగించాలని కోర్సు డైరెక్టర్ అనపర్తి మండల విద్యాశాఖ అధికారి నల్లమిల్లి సత్తిరెడ్డి పిలుపునిచ్చారు. కాకినాడ జిల్లా, సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో రామానుజన్ భవనంలో ఐ.ఎఫ్.పి మరియు బైజూస్, స్మార్ట్ టీవీలపై నిర్వహించిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. సకాలంలో పాఠ్యాంశాలను పూర్తి చేసి ప్రభుత్వ లక్ష్యసాధనకు సమైక్యంగా కృషి చేయాలని ఆయన కోరారు. ఐఎఫ్.పి, స్మార్ట్ టీవీలను ఏ విధంగా ఉపయోగించాలనే అంశంపై రిసోర్స్ పర్సన్స్ ఏ.హనుమంతరావు, వై.సురేష్ కుమార్ ప్రయోగాత్మకంగా వివరించారు. అనపర్తి, బిక్కవోలు, రంగంపేట మండలానికి చెందిన 84 మంది ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు నాగరాజు, శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

## వాడవాడలా ఘనంగా వంగవీటి మోహన రంగా జయంతి



**రావులపాలెం, జూలై 04 (ప్రభాతవార్త) :** వంగవీటి మోహనరంగా 76వ జయంతిని మంగళవారం రావులపాలెం మండల పరిధిలో ఘనంగా నిర్వహించారు. గోపాలపురం గ్రామ సెంటర్, ముమ్మిడివరప్పాడు గ్రామాల్లోని వంగవీటి మోహన్ రంగా విగ్రహాలకు తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం, నమ్ముకున్న వారి కోసం ఎన్నో సేవలు అందించి అనతికాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు రంగా అన్నారు. బడుగుల కోసం పాటుపడి వారి మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని గుర్తు చేసారు. ఆయన చేసిన సేవలను నేటి యువతరం స్ఫూర్తిగా తీసుకుని వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్ళడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారి నాగేశ్వరరావు, అడపా శేషు, తెలగాని సత్తిపండు, ఖండవిల్లి అబ్బులు, ధర్నాలయ్య, యాళ్ల మునీశ్వరరావు, సలాది శ్రీను, గొర్రెల నాగరాజు, మద్దింశెట్టి శ్రీను, ఆకుల మణికంఠ, అడప సతీష్, రంగా అభిమానులు పాల్గొన్నారు.


# జగనన్న సురక్ష కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీ అనురాధ



**అల్లవరం, జులై 4, (ప్రభాతవార్త):** అమలాపురం పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ మండలంలోని మొగళ్లమూరు గ్రామంలో జరిగిన "జగనన్న సురక్ష" కార్యక్రమంలో పాల్గొని సభను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ అనురాధ మాట్లాడుతూ, సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించడమే లక్ష్యంగా "జగనన్న సురక్ష" కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సుపరిపాలనకు నిదర్శనంగా, రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి సంక్షేమ పథకాలను అందించే లక్ష్యంతో రాష్ట్రంలో గ్రామ, వార్డు సచివాలయాల వద్ద "జగనన్న సురక్ష" కార్యక్రమం ద్వారా ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ క్యాంపుల్లో ఎలాంటి ఫీజులు వసూలు చేయకుండానే అర్హులకు 11 రకాల సర్టిఫికెట్లు అందజేస్తారని, కుల, నివాస ధ్రువీకరణ సర్టిఫికెట్లతో పాటు ఆదాయ ధ్రువీకరణ, డేట్ ఆఫ్ బర్త్, మరణ ధ్రువీకరణ, మ్యుటేషన్ ఫర్ ట్రాన్సాక్షన్, మ్యుటేషన్ ఫర్ కరక్షన్స్, మ్యారేజ్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డులో మొబైల్ నంబర్ అప్‌డేట్, కౌలు గుర్తింపు కార్డులు (సీసీఆర్‌సీ), కొత్త రేషన్‌కార్డు లేదా రేషన్‌కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లో సభ్యుల పేర్ల తొలగింపు వంటి 11 సర్వీసులు ఈ క్యాంపులలో ఉచితంగా అందజేస్తున్నట్లు ఎంపీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, ఎండీఓ కృష్ణమోహన్ వైయస్ ఆర్‌సీపీ మండల అధ్యక్షులు కొనుకు బాపూజీ, సర్పంచ్ రాయుడు విష్ణు ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా వంగవీటి మోహన్ రంగా జయంతి

**అమలాపురం, జులై 4, (ప్రభాతవార్త):** దివంగత వంగవీటి మోహన్ రంగా జయంతి అమలాపురంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ వంగవీటి రంగా జయంతి వేడుకలు ఘనంగా జరిగింది. తొలుత స్థానిక కురసాల వారి వీధిలోని రంగా విగ్రహానికి బస్ స్టాండ్ తదితర పలుచోట్ల రంగా విగ్రహాలకు జనసేనపార్టీ అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ శెట్టిబత్తుల రాజబాబు ఆధ్వర్యంలో పూలమాలలంకరణ చేసి ఘన నివాళులర్పించారు. వంగవీటి రంగా బడుగు బలహీన వర్గాలకు అందించిన సేవలను రాజబాబు గుర్తు చేయడం జరిగింది. అనంతరం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతిని పురస్కరించుకొని స్థానిక క్షత్రీయ కళ్యాణమండపం వద్దగల అల్లూరి విగ్రహానికి జనసేనపార్టీ నాయకులు పూలమాలంకారణ గావించి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అదేవిధంగా స్థానిక గడియార స్థంభం సెంటర్లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన స్వర్గీయ కొణిజేటి రోశయ్య 90వ జయంతి కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు ఆర్యవైశ్య సంఘం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో



జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సందాడి శ్రీనుబాబు, కార్యదర్శి చిక్కాల సతీష్, సంయుక్త కార్యదర్శి చిక్కం భీముడు, నాయకులు సుధా చిన్నా, ఆకుల బుజ్జి, పొణకాల ప్రకాష్, చిక్కం సూర్యమోహన్ తదితరులు పాల్గొన్నారు. అమలాపురం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు, కొణిజేటి రోశయ్య జయంతి కార్యక్రమంలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్ పర్సన్ ముదునూరి శ్రీరామ రాజు, జోన్ చైర్ పర్సన్ జంపన సుమన్ వర్మ, అమలాపురం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గోకవరపు శ్రీ మల్లికార్జున స్వామి, కార్యదర్శి చిక్కాల సతీష్, కోశాధికారి తాడికొండ సురేష్ కుమార్, ఇతర సభ్యులు ఈకార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్ హిమాన్షు శుక్లా



**మామిడికుదురు, జులై 4, (ప్రభాతవార్త):** మామిడికుదురు మండలంలోని అప్పనపల్లి పాటు రేవుపై నిర్మిస్తున్న బ్రిడ్జిని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, పి.గన్నవరం ఎమ్మెల్యే కోడేటి చిట్టిబాబుతో కలసి మంగళవారం పరిశీలించారు. వంతెన నిర్మాణ పనులు వారం రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇరువైపులా సిమెంట్, కాంక్రీటుతో బెర్ములు ఏర్పాటు చేయాలని సూచించారు.అనంతరం పాశర్లపూడిలంకలో డ్రైన్ పై శిథిలావస్థకు చేరిన కల్వర్టును పరిశీలించారు. దాని పునః నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు.జడ్పిటీసీ కశిరెడ్డి ఆంజనేయులు,సర్పంచ్లు తెలగారెడ్డి సూర్య ప్రకాశరావు, అడబాల తాతకాపు, తహశీల్దార్ రియాజ్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

## జగనన్న సురక్ష ద్వారా అర్హులైన అందరికీ లబ్ధి

**రాజానగరం, జులై 4, (ప్రభాతవార్త):** జగనన్న సురక్ష ద్వారా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి లబ్ధి చేకూరుతుందని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే వైసిపి ప్రభుత్వం ధ్యేయమని తూర్పు గోనగూడెం గ్రామ సచివాలయం వద్ద తహసీల్దార్ ఎన్.ఎస్ పవన్ కుమార్ పర్యవేక్షణలో ఈపిఓపిఆర్డి ఎ.శ్రీనివాస్, ఎ.పి.ఎం ఆగస్టిన్ అధ్యక్షతన జగనన్న సురక్ష క్యాంపును మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండారపు వీర్రాజు మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన అనే మాటను సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి నెరవేరుస్తున్నారన్నారు. అర్హులై ఉండి ఇప్పటివరకు సంక్షేమ పథకాలు అందుకోని వారిని గుర్తించి వారికీ పథకాలు వర్తింపజేసేందుకే తాజాగా జగనన్న సురక్ష కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు. గతంలో సర్టిఫికెట్ల కోసం కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరిగేవారని, ఇప్పుడా పరిస్థితి లేదని, ప్రభుత్వమే ఇంటింటికీ అధికారులను, వలంటీర్లను పంపించి ఏ కుటుంబానికి ఏ సర్టిఫికెట్ కావాలో వెంటనే అందిస్తున్నారన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సురక్ష కార్యక్రమంలో కుల ధ్రువీకరణ పత్రాలు 809 మందికి, ఆదాయ ధృవ పత్రాలు 607 మందికి, కుటుంబ సభ్యుల ధ్రువపత్రాలు రెండు, ఆధార్ ఫోన్ అనుసంధానం 68, రేషన్ కార్డులు 19, హౌస్ ఓల్డ్ మ్యాపింగ్ నాలుగు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజనగరం మండల కన్వీనర్ దూరం పెద్ద, కోలపాటి.వెంకన్న,చల్లా.శ్రీను పెద్దిరెడ్డి వెంకటేశ్వరరావు చొల్లంగి శ్రీను, తోట. బాబురావు, అబ్బిరెడ్డి వెంకటేశ్వరరావు, అబ్బిరెడ్డి బొజ్జియ్య,గొడ్డి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి ఆశయ సాధనకు కృషి చేయాలి

-ఏపీఆర్సీఎస్ జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు



**పెదపూడి, జూలై 4, (ప్రభాతవార్త):** పెదపూడి మండలం గొల్లల మామిడాడ గ్రామంలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 126వ జయంతిని పురస్కరించుకుని స్థానిక మెయిన్ రోడ్‌లో గల రిక్షా స్టాండ్ వద్ద ఏపీ ఆర్ సి ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మడికి సత్యం, పారిశుధ్య కార్మిక సంఘం నాయకులు బొచ్చ ఏసుల ఆధ్వర్యంలో ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వల్లూరి రాజబాబు మాట్లాడారు. నాడు బానిసత్వం పోవాలని, దోపిడి, పీడన, పరాయి పాలన నుండి విముక్తిని కోరి, ఈ దేశ ప్రజల ధనమాన ప్రాణాలను కాపాడాలని అతి చిన్న వయసులోనే దేశం కోసం రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన వ్యక్తి అల్లూరి అని కొనియాడారు. కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కన్వీనర్ వడ్డమూరి మంగాదేవి, ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా డివిజన్ నాయకులు వల్లూరి సత్తిబాబు, రిక్షా కార్మిక సంఘం నాయకులు అప్పన్న, సూరిబాబు, శంకరం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అల్లూరి 126 జయంతి



**సీతానగరం, జూలై 4, (ప్రభాతవార్త):** మండలంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను సిపిఐ (ఎంఎల్) రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా కార్యదర్శి పలివెల వీరబాబు ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. స్థానిక మూడు బొమ్మల సెంటర్ వద్ద, చిన్న కొండేపూడి లక్ష్మీదేవి గుడి వద్ద రాజుపాలెం వద్ద అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు పూలమాలలు వేసి కేక్ కత్తిరించి పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చుతూ కేక్ కత్తిరించి చాక్లెట్లు పంపిణీ చేస్తూ పుట్టినరోజును నిర్వహించారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ అతి చిన్న వయసులో దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహావీరుడు అల్లూరి అని అల్లూరి పేరు వినగానే బ్రిటిష్ వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తేవని అంత గొప్ప దేశభక్తి కలిగిన వీరుల వల్లే ఈ దేశానికి స్వతంత్రం వచ్చిందని అన్నారు. యువత అంత గొప్ప స్థాయిలో దేశభక్తిని స్ఫూర్తిని స్వతంత్ర సమరయోధుల నుంచి పొందాల్సిన అవసరం ఎంత ఉందన్నారు. మూడు బొమ్మల సెంటర్ వద్ద మాజీ జెడ్పిటిసి కాండ్రు త్రివేణి శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ బ్రహ్మర్షులు రాజు, సింగవరం సర్పంచ్ సంగన చిన్న పోశయ్య అల్లూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళ అదృశ్యం



**అమలాపురం రూరల్, జూలై 4, (ప్రభాతవార్త):** ఇంటి నుండి బయటకు వెళ్లిన ఒక మహిళ అదృశ్యమైన సంఘటన అమలాపురం రూరల్ మండలం తాండవపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే... తాండవపల్లి గ్రామానికి చెందిన గుత్తుల పద్మ (42) ఈనెల 4వ తేదీ తెల్లవారుజామున ఇంటి నుండి బయటకు వెళ్ళింది. అయితే ఆమె ఎంతసేపటికి తిరిగి రాకపోవడంతో ఆమె కోసం చుట్టు ప్రక్కల, బంధువుల ఇళ్ల వద్ద గాలించారు. అయినప్పటికీ పద్మ ఆచూకీ లభించకపోవడంతో గూడాల నాగ జమున అమలాపురం తాలూకా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు అదృశ్యంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తాలూకా ఎస్ఐ అందే పరదేశి తెలిపారు. పద్మ ఆచూకీ తెలిసినవారు తాలూకా పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఆయన కోరారు.

# మాజీ ముఖ్యమంత్రి రోశయ్య జన్మదిన వేడుకలు



**కాట్రేనికోన, జులై 4, (ప్రభాతవార్త):** మాజీ ముఖ్యమంత్రి ఆర్యవైశ్య సంఘ పితామహులు ఆర్థిక వేత్త డాక్టర్ కొణిజేటి రోశయ్య జన్మదిన వేడుకలు కాట్రేనికోన వాసవి ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల ఉప అధ్యక్షుడు కొత్త గుండు రాంబాబు, గ్రంధి నానాజీ ఆధ్వర్యంలో గ్రంధి నాని బాబు కాంప్లెక్స్ వద్ద రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రంధి నాని బాబు మాట్లాడుతూ డాక్టర్ రోశయ్య ఆర్యవైశ్య సంఘాల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని అంతేకాకుండా 16 సార్లు రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టి రాజకీయ దురంధరుడిగా, ఆర్థికవేత్తగా మాజీ ముఖ్యమంత్రిగా తమిళనాడు గవర్నర్‌గా నిష్కాలంకంగా ఎన్నో పదవులు నిర్వహించిన మహోన్నతుభావుడన్నారు. ఆయన ఆశయాలకు భావాలకు సంఘ సభ్యులంతా కట్టుబడి అభివృద్ధి పదంలో నడవాలని సూచించారు. ప్రభుత్వం అధికారికంగా రోశయ్య సేవలను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చెరుకు సత్య రామకృష్ణ, గ్రంధి సత్యనారాయణమూర్తి, కంచర్ల శ్రీను, చెరుకు బుజ్జి, రాంబాబు రామలింగయ్య, రాంబాబు, చిట్టూరి కృష్ణ వైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రూ. 2 వేల నోట్లు మార్పు ఆశతో మోసం

**రాజానగరం, జులై 4, (ప్రభాతవార్త):** ప్రభుత్వం రెండు వేల రూపాయల నోట్లు రద్దు ప్రకటించడంతో అడ్డదారుల్లో డబ్బులను మార్చుకోవాలన్న తపృడు ఆలోచనతో వేసిన ఫలించలేదు. చివరికి పోలీసులకు చిక్కారు. దీనిపై రాజానగరం పోలీస్ స్టేషన్లో నార్త్ జోన్ డిఎస్పీ కె. వెంకటేశ్వరావు, సిఐ పి.కాశీవిశ్వనాథం, ఎస్ఐ సుధాకర్ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు తెలిపారు. మండపేటకు చెందిన మాజేటి లక్ష్మీనారాయణ రెండు వేల రూపాయల నోట్లు రూ.60 లక్షల బదులుగా ఐదు వందల రూపాయల నోట్లు రూ.50 లక్షల ఇచ్చేందుకు కొందరితో ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఈ నెల ఒకటో తేదీన రూ.60 లక్షలు పట్టుకుని కొంతమూరు రావాలని చెప్పారు. దీంతో లక్ష్మీనారాయణ అతని స్నేహితుడితో. కలిసి వచ్చాడు. అయితే వీరికన్న ముందుగా విశాఖపట్నం గాజువాకకు చెందిన ద్రాక్షారపు విజయ్, పోతుల శంకర్రావు మరో ఇద్దరు కారులో వచ్చి దూరంగా ఉన్నారు. వీరిలో ఒక వ్యక్తి ఫోన్ మాట్లాడుతూ లక్ష్మీనారాయణ దగ్గరకు వస్తుండగా ఒక్కసారిగా పోలీస్ సైరన్ వేసుకుంటూ కారు వచ్చింది. అతని దగ్గర ఉన్న రూ.60 లక్షలు తీసుకుని వెళ్లిపోయారు. దీనిపై బాధితులు ఫిర్యాదు మేరకు రాజానగరం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విజయ్, శంకర్ మరో ఇద్దరిని నిందితులుగా గుర్తించి చేసి వీరి నుండి రూ.42 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం డబ్బులు మార్చుకోవాలని తప్పుడు మార్గంలో సంపాదించాలని వెళితే కష్టాలు తప్పవని హెచ్చరించారు.



# పారదర్శకంగా రీ సర్వే : జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా



**అమలాపురం రూరల్, జులై 4, (ప్రభాతవార్త):** భూములను నవీకరణ చేసేందుకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే మరింత పారదర్శకంగా చేయాలంటూ సంబంధిత రెవెన్యూ, సర్వే అధికారులకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశించారు. మంగళవారం ఆయన అమలాపురం తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. పైలెట్ ప్రాజెక్ట్ క్రింద ఫేజ్-1లో అమలాపురం రూరల్ మండలం పాలగుమ్మి గ్రామంలో చేపట్టి పూర్తిచేసిన రీ సర్వేను, ఫేజ్-2లో నల్లమిల్లి, నడిపూడి, జనుపల్లి, బండారులంక, గున్నేపల్లి అగ్రహారం, వన్నెచింతలపూడి, ఇందుపల్లి, పేరూరు గ్రామాల్లో జరుగుతున్న రీ సర్వే రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూముల్లో వ్యత్యాసాలు ఉండకుండా పారదర్శకంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం రీ సర్వే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ సర్వే వల్ల రెవెన్యూ రికార్డులు కూడా పారదర్శకంగా ఉంటాయన్నారు. అనంతరం కార్యాలయంలోని పలు సమస్యలను ఉద్యోగులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దాంతో ఆయన స్పందిస్తూ ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పరమట శ్రీ పల్లవి, డిప్యూటీ తహశీల్దార్ అడపా సుబ్రమణ్యం, కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# గుడికి వెళ్ళాలన్నా పూజ చేయాలన్నా దైవానుగ్రహం ఉండాలి :

## పుల్లేటికుర్రులో ప్రత్యేక పూజలు నిర్వహించిన సినీ నటుడు సుమన్

(5వ పేజీ తరువాయి)

**అట్టడుగు వర్గాలకు చేరువైన వైసీపీ ప్రభుత్వం..**

**సందిగ్ధంలో పడ్డ ప్రతిపక్ష పార్టీలు..**

వైసిపి ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో నవరత్నాల పథకాలు అమలు చేయడం ద్వారా రాష్ట్రంలోని అట్టడుగు వర్గాలకు వైసిపి ప్రభుత్వం చేరువయ్యిందని, ఏపీలో మరోసారి వైసిపి ప్రభుత్వం ఏర్పాటు కానుందని ప్రముఖ సినీ నటుడు సుమన్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గత పాలక పార్టీలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను ఓటు బ్యాంకుగా పరిగణించాయన్నారు. వైసిపి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమన్యాయం అమలు చేస్తున్నారని, మంత్రివర్గంలో అన్ని కులాలకు ప్రాధాన్యతను కల్పించారన్నారు. అన్ని పార్టీలు మేనిఫెస్టోను ప్రకటిస్తాయని, ప్రకటించిన మేనిఫెస్టోను 95 శాతం అమలు చేసిన వైసీపీ ప్రభుత్వం దేశానికే ఆదర్శమన్నారు. గతంలో కర్ణాటక మాదిరిగా వైఎస్ఆర్ సీపీకి కాంగ్రెస్ పార్టీ మద్దతుగా నిలుస్తుందన్నారు. ఏపీలో ప్రతిపక్ష పార్టీలు సరైన ప్రణాళికతో ముందుకు వెళ్లడం లేదన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్నికలకు కలిసి వెళ్లే ముందు ఉమ్మడి సీఎం అభ్యర్థిని ప్రకటిస్తేనే ప్రజలు నమ్ముతారన్నారు. అన్ని పార్టీలకు మేనిఫెస్టో చాలా ముఖ్యమన్నారు. ఎన్నికలకు ఇంకా తొమ్మిది నెలల సమయం ఉందని, ఎన్నికలకు ఒక్కరోజు ముందే పార్టీల అంచనాలు తారు మారవుతాయన్నారు. తాను స్వయంగా క్షేత్రస్థాయి పర్యటనలో తెలిసిన ప్రజల అభిప్రాయాలు, తన అభిమానుల ద్వారా తెలిసిన విషయాలు ఆధారంగా మరోసారి ఏపీలో వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు కానుందని తన అభిప్రాయంగా సుమన్ తెలిపారు.

# హామీలు నెరవేర్చుతూ.. పాలన

**యు.కొత్తపల్లి, జులై 4 (ప్రభాతవార్త) :** ఇచ్చిన హామీల నెరవేర్చుతూ సంక్షేమం, అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు అన్నారు. మండలంలోని కొత్త ఇసుక పల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సర్పంచి తమిలిశెట్టి సుబ్బారెడ్డి, కుతుకుడు మిల్లి శివారు నిదానం దొడ్డిలో సర్పంచి కర్రి చిన్నారావుల ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాలను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రతిక్షణం సీఎం పాటుపడుతున్నరన్నారు. సమాజంలో అన్ని వర్గాల వారికి లబ్ది చేకూరుతుంది. మధ్యవర్తులు లేకుండా నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి సంక్షేమ పథకాల సొమ్మును వేయడం జరుగుతుంది. ఎవరైనా అర్హత ఉండి పథకాలు పొందలేని లబ్దిదారులను పూర్తిస్థాయిలో గుర్తించడానికి జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభం జరిగింది. అన్ని వర్గాలకు ఆమోదయోగ్యమైన పాలన దేశంలో మరే రాష్ట్రంలోనూ జరగడం లేదు. జగనన్న సురక్ష పథకంలో వివిధ సర్టిఫికెట్లకు దరఖాస్తు చేసుకున్నవారికి సర్టిఫికెట్లను అందజేశారు. అలాగే నిదానం దొడ్డికి వచ్చే రెండు ప్రధాన రహదారులు పూర్తిగా ధ్వంసం కావడంతో రోడ్లకు, అలాగే



ఎంపీపీ పాఠశాల శిథిలావస్థకు చేరిందని నూతన పాఠశాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సర్పంచి కోరారు. దీనికి ఎమ్మెల్యే బదులిస్తూ ప్రధాన రహదారుల నిర్మాణానికి, అదనపు తరగతి గదుల నిర్మాణానికి నిధులు కూడా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పుష్పామణి, ఎంపీడీవో అబ్రహం లింకన్, మండల వైయస్సార్సీపి అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రావు చిన్నారావు, ఎస్సీ ఎస్టీ డివిజన్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బండి దావీదు, కొత్తపల్లి, ఎండపల్లి, నాగులపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు మారిశెట్టి సత్తిబాబు, గుండ్ర రాజబాబు, అబ్బిరెడ్డి రామచంద్రారెడ్డి, పలువురు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# నాడు - నేడు ఫర్నీచర్ పరిశీలన




**సఖినేటిపల్లి, జూలై 4, (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం నాడు - నేడు పథకం ద్వారా విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలను కల్పిస్తుందని ఎంపిడిఒ జి భీమారావు, ఎమ్ ఈ ఓ -1 డి.కిషోర్ కుమార్‌లు తెలిపారు. మండలంలోని అంతర్వేది పాలెం ఉన్నత పాఠశాల, మధ్య గ్రూప్‌లో ఉన్న ఉన్నత పాఠశాల, అంతర్వేదిపాలెం ప్రభుత్వ జూనియర్ మహిళా కళాశాలలలో ఏర్పాటు చేసిన ఫర్నీచర్‌ను వారు పరిశీలించారు.

# ఘనంగా రంగా జయంతి వేడుకలు



**మామిడికుదురు, జులై 4, (ప్రభాతవార్త):** బెజవాడ బెబ్బులి స్వర్గీయ వంగవీటి మోహన రంగా జయంతి సందర్భంగా మామిడికుదురు మండలంలోని పెదపట్నంలంక గ్రామంలో ఉన్న రంగా విగ్రహానికి జనసేన నాయకులు మంగళవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ శాసనసభ సభ్యుడిగా నియోజకవర్గ ప్రజలకు, బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షుడు జాలెం శ్రీనివాసరాజా, ఎంపీటీసీ కొమ్ముల జంగమయ్య, అడబాల తాతకాపు, కంకిపాటి నరసింహారావు, చెరుకూరి సత్తిబాబు, కొమ్ముల మాధవరావు, కాట్రేనిపాడు నాగేంద్ర, కొమ్ముల రాము, సర్పిల్ అబ్బాస్, సుందరనీడి చంటి, తదితరులు పాల్గొన్నారు. మామిడికుదురు సెంటర్లో రంగా అభిమానులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మెండా వెంకటేశ్వరావు, గుండాబత్తుల శివ, ఇంటి మహేంద్ర, కటకంశెట్టి కృష్ణాజీ, రామేశ్వరపు నాగేశ్వరరావు, మెండా కొండలరావు తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గెద్దం వెంకటేశ్వరరావు, అప్పన శ్రీరామకృష్ణ తదితరులు రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ఆర్ఆర్ పార్క్ స్థలాన్ని నేను సూచించలేదు : ఎమ్మెల్యే గొల్లపల్లి



**యానాం, జూలై 4, (ప్రభాతవార్త):** యానాం నియోజకవర్గం యానాంలో గత 25 ఏళ్ళుగా కనకాల పేట, భీమ్ నగర్, యూ కే వి నగర సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్‌ని తొలగించి యానాంలో ప్రజలకి ఎటువంటి ఇబ్బంది లేని ప్రదేశంలో పెట్టాలి అని కోరినని అక్కడ పెట్టండి ఇక్కడ పెట్టండి అని నేను ఎప్పుడూ అధికారులు సూచించలేదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు. గతంలో ప్రభుత్వ అధికారులు నిర్ణయించిన స్థలాన్ని పరిశీలించి తుది నిర్ణయం తీసుకున్నారు. ఇందులో నాకు ఎలాంటి సంబంధం లేదు అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.అదేవిధంగా ఇప్పుడు వస్తున్న ఆర్ ఆర్ పార్క్ కూడా అక్కడ ఎలాంటి చెత్తని డంప్ చేసే అవకాశం లేదు అని స్పష్టం చేశారు. మంగళవారం ప్రాంతీయ పరిపాలనా అధికారి మునిస్వామి, సర్వే డిపార్ట్మెంట్ వెళ్లి గతంలో నేను ప్రపోజల్ పెట్టిన స్థలాన్ని పరిశీలించారు. యానాం ప్రజలకి ఎటువంటి ఇబ్బంది కలిగే పని ఎప్పుడు చేయబోనని హామీ ఇచ్చారు.

# వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడాల నానిబాబుకు మాతృ వియోగం



**కాకినాడ కలక్టరేట్, జూలై 4, (ప్రభాతవార్త):** కాకినాడ రూరల్ మండలం చీడిగ గ్రామానికి చెందిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడాల నానిబాబు మాతృమూర్తి వేదవతి మంగళవారం ఉదయం 10.30 ని.లకు మరణించారు ఆమె గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడు తున్నారు మెరుగైన వైద్యం కోసం ప్రయివేటు ఆసుపత్రిలో చేర్పించారు కాగా మంగళవారం ఉదయం మరణించారు ఆమె మృతికి పలువురు నాయకులు కార్యకర్తలు ప్రజలు సంతాపం తెలియ చేశారు అంత్యక్రియలు బుధవారం ఉదయం జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలియ చేశారు.

# విద్యార్థులకు బహుమతులు అందజేత



**అంబాజీపేట, జులై 4, (ప్రభాతవార్త):** అల్లూరి సీతారామరాజు 126వ జయంతిని పురస్కరించుకుని స్థానిక శాఖా గ్రంథాలయంలో గత నెల 18న విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మంగళవారం బహుమతులు పంపిణీ చేశారు. సీనియర్ విభాగంలో ఎల్.నవ్యకళ, కె.వీ.వీ.సత్యనారాయణ, కె.ఏకపల్లి, జూనియర్ విభాగంలో ఎ.ఎల్.ప్రసన్న, ఎస్.కె.షర్మిల, ఎస్.హరితసాయి దుర్గ, సబ్ జూనియర్స్ విభాగంలో ఎస్.కె. సహంజ, పి.లక్ష్మి మణికంఠ, కె. భవ్య వెంకటలాస్యలు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల్లో నిలిచారన్నారు. అంతుకు అల్లూరి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ రికార్డ్ అసిస్టెంట్ జి.శ్రీనివాస్, రీడర్స్ ఫారం సభ్యులు వీరిన గోపాలం, యర్రంశెట్టి పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించటమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు



**గండేపల్లి, జులై 4, (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం మురారి సచివాలయం వద్ద ఎంపీపీ చలగళ్ళ దొరబాబు ఆధ్వర్యంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పరిపాలన చేస్తుందన్నారు. ప్రజలకు అవసరమయ్యే 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమం లక్ష్యమన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుక్కల ఆనందబాబు, ఉపసర్పంచ్ జాస్తి వసంత్, జడ్పీటిసి పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు బాబు, ఏఎంసీ చైర్మన్ జనపరెడ్డి బాబు, వైస్ ఎంపీపీ కుంచే రాజా, ఎంపీపీలు తోట రవి, అత్తులూరి నాగబాబు, తాల్లూరి మధు కుమార్ , దొమ్మ శ్రీను, దాసరి మోహన్ కుమార్, మన్యం దుర్గాప్రసాద్, ఉండవిల్లి తాతారావు, ఏడీ ఫిషరీస్ కే కరుణాకర రావు, ఎంపీడీవో వెంకట రామన్, తాసిల్దార్ కె వి వి సత్యనారాయణ, ఏపీవో గంగాభవాని, ఎపిఎం సన్యాసిరావు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# కరపత్రాలతో బిజెపి పథకాలు ప్రచారం



**సఖినేటిపల్లి, జులై 4, (ప్రభాతవార్త):** మండల బిజెపి శ్రేణులు సఖినేటిపల్లి గ్రామంలో కరపత్రాల ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర బిజెపి కో-ఆపరేటివ్ సెల్ డైరెక్టర్ మాలే శ్రీనివాస్ నగేష్ మాట్లాడుతూ అమ్మ ఒడి పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి బటన్ నొక్కిన ఇంతవరకు తల్లుల ఎకౌంట్లో పూర్తిస్థాయిలో జమ కాలేదని ఎద్దేవా చేశారు. మండల పార్టీ అధ్యక్షులు చంపాటి శివరామకృష్ణంరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అంతర్వేదిపాలెం గ్రామంలో అల్లూరి సీతారామ రాజు జయంతి సందర్భంగా పూలమాలంకరణలు చేసి ఘన నివాళులు తెలిపారు. మండల మండల పార్టీ ఉపాధ్యక్షులు తిరుమల వెంకటేశ్వరరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పోతురాజు సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇందుకూరు సుబ్బరాజు, పార్టీ సీనియర్ నాయకులు అల్లూరి సత్యనారాయణ రాజు, మండల కార్యదర్శి కానుబోయిన నాగరాజు, దొడ్డ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలి : ఎమ్మెల్యే పర్వత

## కత్తిపూడిలో గడపగడపకు మన ప్రభుత్వం



**శంఖవరం, జులై 4, (ప్రభాతవార్త):** పేదప్రజల జీవితాలు మెరుగుపడాలనే గొప్ప లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి పనిచేస్తున్నారని ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత ప్రసాద్ వెల్లడించారు. శంఖవరం మండలం కత్తిపూడి గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో కలసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రజల ముంగిటకు పరిపాలనను, ప్రభుత్వ సేవలను చేరువచేసి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను గడప గడపకు వెళ్లి లబ్ధిదారులకు వివరించారు. పథకాలు అందుకుంటున్న వారి సంతృప్తి స్థాయిని స్వయంగా తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పర్వత మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ పథకాలు మంజూరు కావాలంటే కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది.. ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. దేశంలోనే ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో గ్రామ సచివాలయం, వాలంటీర్ వ్యవస్థల ద్వారా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అందిస్తోందన్నారు. కులాలు, మతాలు, పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఒకవైపు సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ ప్రభుత్వం మరోవైపు అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శివ రామకృష్ణయ్య సర్పంచ్ కొల్లు వెంకట సత్యనారాయణ వైసిపి నాయకులు గాబు కృష్ణ, గౌతు నాగు, గౌతు అర్జిబాబు, ఎంపీటీసీ చల్లా ప్రసాద్, జీలకర్ర విష్ణు, చొప్పా రాంబాబు మంగా దేవి, కొప్పిసెట్టీ బాబులు మాదే పల్లి మహేష్, బాబ్జి, సోమేష్, పినకా సతీష్, వాలంటీర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రప్రజల భవిష్యత్తు గ్యారెంటీ చంద్రబాబు పరిపాలనతోనే సాధ్యం : మాజీ మంత్రి గొల్లపల్లి

**మల్కిపురం, జులై 4, (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కు గ్యారంటీ ఇవ్వగల అర్హత చంద్రబాబు నాయుడుకి మాత్రమే ఉందని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. లక్కవరం యం జి గార్డెన్స్ లో ఈ నెల 13వ తేదీన జరిగబోయే భవిష్యత్తు గ్యారంటీ బస్సు యాత్ర కొరకు జరిగిన రాజోలు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా గొల్లపల్లి సూర్యారావు, పరిశీలకులుగా చిటికెల రామ్మోహనరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి మాట్లాడుతూ ఈ నాలుగు సంవత్సరాల వైస్సార్సీపీ ప్రభుత్వ పాలనలో ప్రజల భవిష్యత్తు, రాష్ట్ర భవిష్యత్తు సర్వనాశనం అయిపోయిందన్నారు. సంపద సృష్టించలేని అసమర్ధుడి పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. అప్పులు చేస్తూ పంచిపెడుతూ, వడ్డీలు కట్టలేక, అన్నీ రకాల వస్తువుల ధరలు పెంచేసి ప్రజలను ప్రజల్ని ఆర్ధికంగా నాశాసనం చేసింది ఈ వైస్సార్సీపీ ప్రభుత్వం అన్నారు. మద్యపాన నిషేధం, నలభై అయిదు సంవత్సరాలకె పెంక్షన్, ఏటా జాబ్ క్యాలెండర్, రైతు భరోసా, కార్పోరేషన్ల నిధులు పెంచుతాను అనడం వంటి అమలు కానీ హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక ముఖం చాటేసిన ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ని గద్దె దించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు చంద్రబాబు నాయుడు తోనే గ్యారెంటీ అని గొల్లపల్లి అన్నారు. జులై13వ తేదీ ఉదయం 7.30 నుండి 9 గంటల వరకు మామిడికుదురు గ్రామంలో ఈలి శ్రీనివాసరావు ఇంటి వద్ద బ్రేక్ ఫాస్ట్ ఉంటుందిని, 9 గంటలకు మామిడికుదురు గ్రామం నుండి భవిష్యత్తు గ్యారెంటీ బస్సు యాత్ర ప్రారంభం అవుతుందని ఈదరాడ, మగటపల్లి, గొగోన్నమఠం, పొన్నమండ, ములికిపల్లి, మెరకపాలెం, కాట్రేనిపాడు లంక, గొల్ల పాలెం మీదుగా మధ్యాహ్నం 12 గంటలకు తూర్పు పాలెం చేరుకుంటుందని, 1.30 కు అడబాల సాయిబాబు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనాలు ముగించుకుని అనంతరం కేసనపల్లి, పడమటిపాలెం, శంకరగుప్తం, చింతలమోరి, మోరి పోడు, మోరి మీదుగా జంపన వారి కలవగట్టు నుండి సఖినేటిపల్లి మూడు తూముల సెంటర్ కు చేరుకుని, అంతర్వేది రోడ్డు సెంటర్స్ టేకిశెట్టిపాలెం, మల్కిపురం, విశ్వేశ్వరాయపురం మీదుగా లక్కవరం యం జి గార్డెన్‌కు సాయంత్రం 5.30 నిమిషాలకు చేరుకుంటుందని 6 గంటలకు యం జి గార్డెన్స్‌లో జరుగు సభలో జోన్ 2 నాయకులు ప్రసంగిస్తారని ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలు భారి స్థాయిలో పాల్గొని విజయవంతం చేయాల్సినదిగా కోకారు. ఈ కార్యక్రమంలో మంగెన భూదేవి, మంగెన రాధాకృష్ణ మూర్తి, చెల్లింగి సత్యనారాయణ, అడబాల సాయిబాబు, సాగి పాపయ్య రాజు, కాండ్రేగుల సత్యనారాయణ, ఎంపీపీ కేతా శ్రీనివాస్, అడబాల యుగంధర్, ముప్పర్తి నాని, గుబ్బల శ్రీనివాస్, మొల్లేటి శ్రీనివాస్, చాగంటి స్వామి, రాపాక నవరత్నం, తాడి సత్యనారాయణ, బోళ్ల వెంకట రమణ, బోనం సాయిరాం, రుద్రరాజు బంగార్రాజు, కాండ్రేగుల భవానీ లావణ్య, కందికట్ల నిర్మల, సర్పంచ్ కడలి దుర్గాదేవి, కడలి పద్మావతి, కాండ్రేగుల రాము, పొలమూరి శ్యాంబాబు,



బొక్కా గోవింద్, సర్పంచ్ యెనుముల నాగు, సర్పంచ్ రాపాక ఆనంద్ కుమార్, సర్పంచ్ మందపాటి నాగేశ్వరరావు, గొణిపాటి రాజు, అయినవిల్లి సత్యనారాయణ, మెరుగుమువ్వల సత్యవరప్రసాద్, మానుకొండ దుర్గాప్రసాద్, కడలి దుర్గాప్రసాద్, చిటికెల వెంకన్న, అంతర్వేది పాలెం పుల్లయ్య, పితాని సూరిబాబు, చిట్టూరి సంతోష్, వలవల శేఖర్, చెల్లింగి లీలా శ్రీనివాస్, కోళ్ల జయేంద్ర కృష్ణ, పిన్నంరాజు శ్రీనివాసరాజు, జంపన సత్యనారాయణ రాజు, ముదునూరి ప్రసాదరాజు, అడబాల చంటి, బేతినీడి శ్రీనివాసరాజు, పామర్తి రమణ, రావి మురళీకృష్ణ, కడలి వెంకటరమణారావు, గుబ్బల కుమార్, షేక్ ఇస్మాయిల్, రావి వెంకన్నబాబు, కేసరి వెంకటేష్, అరుమిల్లి భాను సుధాకర్, వారధి హరికృష్ణ, కాండ్రేగుల స్వామి, కడలి నారాయణమూర్తి, చెల్లుబోయిన శ్రీనివాస్, బొడ్డపల్లి చిట్టిబాబు, కడలి పెద్ద, మామిడిశెట్టి నాగరాజు, గాలిదేవర వెంకన్న బాబు, కొండేపూడి నారాయణరావు, చింతా కనకరాజు, చెల్లింగి జానకిరామయ్య, కలిగితి వెంకటేశ్వరావు, సోమిసెట్టి ప్రకాష్, యల్లమిల్లి లక్ష్మణరావు, ముగ్గు పెద్దిరాజు, అడబాల రమేష్, అడబాల సత్యనారాయణ, కొల్లు నాగమల్లేశ్వరరావు, యాలంగి రాంబాబు, ఉల్లూరి శ్రీనివాస్, పెదపాటి అనంద్, అన్నంనీడి పురుషోత్తం, సాగిరెడ్డి బాబులు, సీరిగినీడి చిన్న, దొడ్డా సుబ్బారావు, దొడ్డా వెంకటేశ్వరరావు, దొడ్డా బాబులు, చెవ్వాకుల వెంకటరత్నం, అంబటి లక్ష్మీనారాయణ, యడ్ల బాబులు, బొక్కా పృధ్వి, మన్నే కొండలరావు, మోటూరి సుబ్రహ్మణ్యం, తోలేటి రాంబాబు, గుండుమేను నాగేశ్వరరావు, కొల్లు సుబ్బారావు, గోసంగి శ్రీనివాస్, గుబ్బల నూకాలు, గెద్దాడ శ్రీనివాసరావు, కట్టా శ్రీనివాసరావు, కనుమూరి శ్రీనివాస రాజు, రామేశ్వరం ప్రభాకర్, బొరుసు ఉమా, నల్లి బాబూరావు, మల్లాడి పెద్దిరాజు, చిట్టాల సూర్యనారాయణ, కొప్పాడి ఏడుకొండలు జ్ కొల్లు అంజి, సుబ్బారాయుడు, చెల్లుబోయిన నర్సింహామూర్తి, పిల్లి ప్రకాష్, అనిశెట్టి సత్యనారాయణ, గుబ్బల కృష్ణ, కంచి అప్పారావు, భూపతిరాజు రంగరాజు, ముత్యాల నాగన్న, కొల్లు బాలకృష్ణ, చింతా రమేష్, కడలి వెంకట రత్నం, పడాల శ్రీను, చెల్లుబోయిన జయసూరి బాబు, చింతా పండు, తమ్మినేడి రామకృష్ణ, బెల్లంకొండ వెంకట సత్యనారాయణ, యెనుముల శ్రీధర్, జానా పార్వతీశం, వాస్కురి సత్యనారాయణ, బత్తిన గంగాధర్, మేడిది రత్నరాజు, భూపతి రాజు సత్యనారాయణ రాజు, అప్పారి పండు, జిల్లెళ్ల పావెల్ రెడ్డి, బొక్కా సూర్యనారాయణ, మార్గాని అన్నవరం, కాలే బుజ్జిబాబు, ఇల్లింగి వేణు యనుముల రమణ, కట్రెడ్డి వీరా వెంకట సత్యనారాయణ, చిట్టూరి పాపారావు, అంతర్వేది పాలెం శ్రీను, కడలి సత్యనారాయణ, పొన్నమండ నూకాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాలు



**కాకినాడ రూరల్, జులై 4, (ప్రభాతవార్త):** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 126వ జయంతి ఉత్సవాలను అఖిల భారత క్షత్రియ మహాసభ ఆంధ్రప్రదేశ్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బుద్ధరాజు త్రిమూర్తులు రాజు, స్టేట్ యూత్ ప్రెసిడెంట్ రామ్ మంతెన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాకినాడ నాగమల్లి తోట జంక్షన్ వద్ద అల్లూరి సీతా రామరాజు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బుద్ధరాజు త్రిమూర్తుల రాజు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాట సమయంలో బ్రిటిష్ వారికి ఎదురు నిలిచి, గిరిజన ప్రజలకు అండగా నిలిచి వారి ఆరాధ్య దైవంగా నిలిచారన్నారు.

**అల్లూరిని యువత ఆదర్శంగా తీసుకోవాలి : బిజెపి నేతలు**

మన్యం ప్రాంతంలో బ్రిటిష్ వారిని గడగడలాడించిన అల్లూరి సీతా రామరాజు విప్లవ పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని కాకినాడ రూరల్ మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కాళ్ల ధనరాజు కోరారు. అల్లూరి 126వ జయంతి సందర్భంగా బిజెపి నేతలు పూలమాలను వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పక్కి మణిబాల, చిన్న అప్పాజీ, విజయరామయ్య, క్షత్రియ పరిషత్ సభ్యులు, అల్లూరి అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా కొణిజేటి రోశయ్య 90వ జయంతి వేడుకలు



**గండేపల్లి, జులై 4, (ప్రభాతవార్త):** గండేపల్లి మండల ఆర్యవైశ్య సంఘము ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు కొణిజేటి రోశయ్య 90వ జయంతి వేడుకలు గండేపల్లి హై స్కూల్‌లో మంగళవారం నిర్వహించారు. ఆర్యవైశ్య ముద్దు బిడ్డ, రాజకీయ దురందరుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీముఖ్యమంత్రి, మాజీ తమిళనాడు గవర్నర్ కీర్తిశేషులు కొణిజేటి రోశయ్య జయంతి పురస్కరించుకుని గండేపల్లి మండల ఆర్యవైశ్య సంఘము అధ్యక్షులు కొత్త చిన్న వీరభద్రరావు (శివ) ఆధ్వర్యంలో మండలంలోని ఆర్యవైశ్య సంఘము సభ్యులు ముందుగా రోశయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్కూల్ ఉపాధ్యాయులు, ఆర్యవైశ్య నాయకులు రోశయ్య ప్రతిభను స్కూల్ విద్యార్థులకు తెలియజేసి 380 మంది విద్యార్థులకు లాంగ్ నోట్ బుక్స్, పెన్స్, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘము గండేపల్లి మండల వాలంటరీ మెంబెర్స్ బూర్ల సాయి, మాతంశెట్టి వీర వెంకట సురేష్, గండేపల్లి మండలం ఆర్యవైశ్య సంఘము ఉపాధ్యక్షులు మండవిల్లి సుబ్బారావు, వివిధ గ్రామాల అధ్యక్షులు వాకచర్ల విష్ణు, బత్తుల నానాజీ, ఉప్పల వీర బద్ద్రావు, గౌరవ అధ్యక్షులు ఆతుకూరి శ్రీనివాసరావు, వాకచర్ల నాగేశ్వరరావు, కాపుగంటి వీర రాఘవులు, వరదా శ్రీనివాస రావు, గ్రంధి నాగబాబు, చెక్కా గంగరాజు, పిరాట్ల చిరంజీవి రాంబాబు, కాపుగంటి మురళి, గుల్లపూడి సాయి, కొత్త బద్ధ్రావు, స్కూల్ విద్యా కమిటీ మాజీ చైర్మన్ సూరిబాబు, ఆర్య వైశ్య సంఘము సభ్యులు, స్కూల్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీవీసీ అధ్యాపకునికి పి హెచ్. డి డిగ్రీ ప్రదానం



**అల్లవరం, జులై 4, (ప్రభాతవార్త):** స్థానిక బోనం వెంకట చలమయ్య ఇంజనీరింగ్ కళాశాల-ఓడలరేవు-ఈసీఈ విభాగంలో అసోసియేట్ ప్రొఫిసర్‌గా పనిచేస్తున్న శివశంకర ఫణి తమ్మిరెడ్డి, కె ఎల్ యూనివర్సిటీ "ఆన్ అల్ట్రాలో పవర్ పరల్లెలు ఆక్సిలెర్టర్ ఫర్ ఎనర్జీ ఏఫిసైంట్ ఇన్ మల్టీ కోర్ ఎంబేడోడ్ సిస్టం" అనే అంశంపై చేసిన పరిశోధనకు పి హెచ్ డి డిగ్రీని ప్రదానం చేసింది. ఈ పీ హెచ్ డి పరిశోధన డాక్టర్ కె.శ్రీనివాసరావు పర్యవేక్షణలో, డాక్టర్ ఎం. దుర్గ ప్రకాష్ సహాయ పర్యవేక్షణలో జరిగింది. ఈ పరిశోధనలో భాగంగా అల్ట్రాలో పవర్ ప్రాసెసింగ్ సిస్టమ్ పుల్ప ద్వారా రిస్క్ -ఫోర్ ప్రాసీసీర్స్‌ని ఉపయోగంచి ఎంబేడ్డెడ్ సిస్టమ్‌లో తక్కువ ఓల్టేజ్ వద్ద హై పెర్ఫార్మన్స్‌తో రికాన్ఫిగ్రేషన్ ఆర్చిలేటర్‌ని రూపొందించారు ఇది వి ఎల్ ఎస్ ఐ టెక్నాలజీ సహాయంతో పనిచేస్తుంది ఈ సందర్భంగా బీవీసీ విద్యా సంస్థల అధినేత బోనం కనకయ్య, చైర్మన్ కృష్ణ సతీష్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమౌళి, వైస్ అసిస్టెంట్ ప్రిన్సిపాల్ టీవీ. జనార్దనరావు, ఎ. ప్రవీణ్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది శివ శంకర్ ఫణికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శివశంకర్ ఫణి మాట్లాడుతూ తమ పరిశోధనకు తమ అమూల్యమైన సహకారాన్ని అందించిన బీవీసీ సంస్థ కు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేసారు.

# పేదలకు ఆహార ప్యాకెట్లు అందజేత



**పెదపూడి, జులై 4, (ప్రభాతవార్త):** అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ గొల్లలమామిడాడ శ్రీ సూర్య నూతన అధ్యక్షుడు కడమి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక తుల్యబాగ వద్ద నిరాశ్రయులైన పేదలకు ఆహార ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా విప్లవ వీరుడు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన అల్లూరి సీతారామరాజు మన ప్రాంత వాసి కావడం అందరి అదృష్టం అన్నారు. కార్యక్రమంలో సీనియర్ సభ్యులు ఆర్ ఏ ఆర్ కే చౌదరి, లయన్ పప్పు రామకృష్ణారెడ్డి, లయన్ గోవిందు, లయన్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు : డాక్టర్ చంద్రశేఖర్

## డెంగ్యూ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి : డెంగ్యూ మాసోత్సవ ర్యాలీ




**శంఖవరం, జులై 4, (ప్రభాతవార్త):** పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సీజనల్ వ్యాధులను అధిగమించి ఆరోగ్యం ఉండవచ్చని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి చంద్రశేఖర్ పేర్కొన్నారు. రావికంపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డెంగ్యూ మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నప్పుడు అనేక రకాల వైరస్‌లు, ఆరోగ్య సమస్యలు మనల్ని చుట్టుముడతాయని, అలాంటప్పుడు మనం వాటి నుంచి మనల్ని కాపాడుకునేందుకుందు జాగ్రత్తలు పాటించాలన్నారు. బాడీ టెంపరేచర్ పెరగటం..వాంతులు, విరేచనాలు కంటి నొప్పి, మంటలు తలనొప్పి చర్మ సమస్యలు చిగుళ్ళ నుంచి రక్త స్రావం మూత్రం, జలుబు, దగ్గు లక్షణాలు ఉంటే వైద్యులను సంప్రదించాలన్నారు. జ్వరాలు ఎక్కువగా దోమల వల్ల వస్తుంటాయని కాబట్టి ముందు వాటిని తరిమేయాలన్నారు. చుట్టుపక్కలా నీటి గుంటలు, చెత్త లేకుండా జాగ్రత్త పడాలనీ, పడుకునేపటప్పుడు కాళ్లు, చేతులు, శరీరాన్ని కవర్ చేసుకోవాలనీ, ఒంటికి వేప నూనె కొబ్బరి నూనెతో కలిపి రాసుకోవాలని, సాయంత్రం వేళల్లో ఇంట్లోకి దోమలు కాకుండా కిటికీలు, తలుపులు మూసి ఉంచాలన్నారు. ఇంటి చుట్టూ పరిసరాలను ఎప్పటికప్పుడూ శుభ్రం చేసుకోవాలని, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూసుకోవాలన్నారు. పూలకుండీలు, డ్రమ్ములు, డబ్బాల్లో నీటిని ఎప్పటికప్పుడు క్లీన్ చేస్తుండాలనీ. ఇలా చేయడం వల్ల దోమలు ఎక్కువ కాకుండా ఉంటాయనీ, ఆహారం విషయంలో జాగ్రత్త అవసరమని బయటి ఆహారం తీసుకోకూడదు. ఆయిలీ ఫుడ్‌కి దూరంగా ఉండాలనీ. వండిన ఆహార పదార్థాలపై ఎప్పటిప్పుడూ మూతలు పెట్టాలనీ. వీలైనంత వరకూ తాజాగా వండుకున్న ఆహారాన్నే తీసుకోవాలన్నారు. సీజనల్ ఫ్రూట్స్ తీసుకోవడం చాలా ముఖ్యం నీటిని కూడా కాచి చల్లార్చి త్రాగాలన్నారు. సూపర్వైజర్ రమేష్ సుబ్రహ్మణ్యం సిబ్బంది పాల్గొన్నారు.

# అఘోర వారాహి మూలమంత్ర జపం



**అమలాపురం, జులై 4, (ప్రభాతవార్త):** విశ్వశాంతి,లోకకల్యాణార్ధం శ్రీ గౌతమ మహర్షి అక్షయపాత్ర ఆధ్వర్యంలో విద్యుత్ నగర్ లో గల శ్రీ ఆదిశేష నిలయమునందు నిర్వహిస్తున్న వారాహి షోడశరాత్రి పూజామహోత్సవాలలో భాగంగా పదహారోవరోజు అఘోరవారాహి మూలమంత్ర సామూహిక జపం జరిగింది.ఓం అఘోరరూపవారాహి హ్రీం స్ఫుర స్ఫుర ప్రస్ఫుర ప్రస్ఫుర ఘోరా ఘోర తారా తనురూపా చట చట ప్రచట ప్రచట కహ కహ వామ వామ బంధ బంధ ఘాతయ ఘాతయ అఘోరరూప వారాహి హుం ఫట్ ఓం జపం చేసి, మహిళా సాధకులు కూష్మాండబలి, ఆహుతులు సమర్పించారు. ఓం వారాహి జయవారాహి జయజయవారాహి అంటూ భక్తులు జయ జయ ద్వానాల మధ్య యజ్ఞకుండంలో హొమద్రవ్యాలతో ఆహుతులు సమర్పించారు. ఓ శ్వేతవారాహీ మాతా కోట్ల సంవత్సరాలుగా ప్రతీ సంకల్పంలో మీ నామాన్ని స్మరించే మాకు మీ అనుగ్రహా శీస్సులు సదా మా పై ప్రసరించి, మీ స్మరణతో జీవించే వరాన్ని అనుగ్రహించు. సదా మీ కరుణ మాపై వర్షించు. మానవ శరీరంలో ఆజ్ఞాచక్రేశ్వరిగా విలసిల్లే ఓ వారాహీమాత నీకివే మా ప్రణతులంటూ సాధకులు ప్రార్ధించారు.

# అల్లూరి దేశభక్తి భావజాలాన్ని ప్రతి యువత అలవర్చుకోవాలి



**ఆలమూరు, జులై 4, (ప్రభాతవార్త):** చిన్న వయసులోనే అల్లూరి సీతారామరాజు దేశ పరిస్థితులను అధ్యయనం చేసి అనేక ప్రదేశాల్లో తిరిగి ప్రజలు పడుతున్న కష్టాలను ఆకలింపు చేసుకుని ముఖ్యంగా గిరిజనులు పడుతున్న కష్టాలు గిరిజనులపై బ్రిటిష్ ముష్కరలు చేస్తున్న దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటాన్ని ఎంచుకుని బ్రిటిష్ వారిని గడగడలాడించారని, అల్లూరి దేశభక్తి భావజాలాన్ని ప్రతి యువత అలవర్చుకోవాలి ఎంపీడీవో కే జాన్ లింకన్ అన్నారు. అల్లూరి సీతారామరాజు 125వ జయంతిని పురస్కరించుకుని ఆలమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం నుండి తెల్లదొరలు పోవాలని పోలీస్ స్టేషన్‌లను ముట్టడించి మెరుపు దాడి చేయడం అల్లూరి సీతారామరాజుకే చెల్లిందన్నారు. అల్లూరి సీతారామరాజు ఆశయాలను నేటి యువత కొనసాగించాలని, విద్యార్థి దశలోనే అల్లూరి దేశభక్తి చైతన్యం కలిగి గిరిజనుల కోసం పోరాటం చేశాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ మురళి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పోసమ్మ, మండల ప్రజా పరిషత్ పరిపాలన అధికారి వి రామ స్వరూప్, ఈవో పి ఆర్ డి రాజ్ కుమార్, పలువురు పంచాయతీ కార్యదర్శులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పారిశుధ్య పనులు తనిఖీ చేసిన అదనపు కమిషనర్



**కాకినాడ సిటీ, జులై 4, (ప్రభాతవార్త):** నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు మంగళవారం 3 సర్కిల్ల పరిధిలోని 8వ వార్డ్‌లో గల రాజ్యలక్ష్మి నగర్, బాలాజీ వీధిలో ప్రాంతాలలో పారిశుధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొన్నిచోట్ల చెత్త తొలగింపులో సిబ్బంది అలసత్వాన్ని గుర్తించారు. మెరుగైన పారిశుధ్య నిర్వహణ కోసం ఎన్నో పాలనా సంస్కరణలు అమలు చేస్తున్నప్పటికీ. ఈ సందర్భంగా ఏడిసి నాగ నరసింహారావు మాట్లాడుతూ ప్రజలు తడి పొడి- చెత్తను వేరువేరుగానే ఇవ్వాలని స్పష్టం చేశారు. అలాగే సేకరించిన చెత్తను విభజించి హూపర్ టిప్పర్ వాహనాలలో తరలించాలని ఆదేశించారు. ఆదివారం కూడా చెత్త సేకరణ జరగాల్సిందేనని స్పష్టం చేశారు. ఆ మేరకు చెత్తను సేకరించే ఏజెన్సీకి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని, శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీలు ఈ విషయంలో ప్రత్యేక బాధ్యత తీసుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. పారిశుధ్య సేవల్లో ఎలాంటి లోపాలు గుర్తించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎం.హెచ్.ఓ పృథ్వి చరణ్, శానిటరీ ఇన్స్పెక్టర్ టి.ప్రసాద్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# సవరప్పాలెంలో సమస్యలు స్వాగతం





**అమలాపురం రూరల్, జూలై 4, (ప్రభాతవార్త):** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నేడు అమలాపురం రూరల్ మండలం సవరప్పాలెం గ్రామంలో పర్యటించనున్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు డాక్టర్ పినిపే శ్రీకాంత్‌కు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. సవరప్పాలెం ఎస్సీ ఏరియాలో గల చెరువును పూడ్చి అక్కడ ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మించాలంటూ స్థానికులు ఎప్పటినుండో కోరుతున్నారు. ఈ విషయాన్ని గతంలో మంత్రి విశ్వరూప్ దృష్టికి కూడా స్థానికులు తీసుకువెళ్లారు. బుధవారం గడపగడపకు కార్యక్రమంలో పాల్గొనేందుకు రానున్న డాక్టర్ శ్రీకాంత్ ముందుకు ఈ సమస్యను మరోసారి తీసుకువచ్చేందుకు స్థానిక ఎస్సీ నాయకులు సిద్ధపడుతున్నారు. అలాగే మెయిన్ విలేజ్ లో డ్రైన్ నిర్మించాలంటూ కూడా అక్కడ స్థానికులు చాలా కాలం నుండి పట్టుబడుతున్నారు. మురికి నీరు దిగక ఇబ్బందులు పడుతున్నామని, డ్రైన్ నిర్మిస్తే ఆ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని అంటున్నారు. ఈ అంశాన్ని కూడా శ్రీకాంత్ ముందు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు.

ఇక గ్రామంలో నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలు అసంపూర్తిగా వెక్కిరిస్తున్నాయి. నిధులు కొరత కారణంగా ఈ భవనాలు పూర్తికాక అద్దె భవనాల్లో ఉద్యోగులు ప్రభుత్వ విధులు నిర్వహిస్తున్నారు. ఈ భవన నిర్మాణాలు పూర్తయ్యేలా మంత్రి తనయుడు డాక్టర్ పినిపే శ్రీకాంత్ చొరవ తీసుకుంటారని గ్రామస్తులు ఆశిస్తున్నారు. ఇప్పటికే సమస్యల పరిష్కారంలో దూకుడు ప్రదర్శించే శ్రీకాంత్ సవరప్పాలెం గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఏ విధంగా స్పందిస్తారో వేచి చూద్దాం.

# పథకాల సేవలందించే ప్రక్రియే జగనన్న సురక్ష: తహాశీల్దార్ లక్ష్మమ్మ




**అయినవిల్లి, జులై 4, (ప్రభాతవార్త):** ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి కుల, మత, ప్రాంతీయ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతివారికి సంక్షేమ పథకాల సేవలందించే ప్రక్రియే జగనన్న సురక్ష కార్యక్రమం అని అయినవిల్లి మండలం తాహశీల్దార్ నాగలక్ష్మమ్మ తెలిపారు. మండలంలోని కె జగన్నాధపురం గ్రామ సచివాలయం మంగళవారం ఆ గ్రామ సర్పంచ్ మేడిశెట్టి ఉషారాణి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తహశీల్దార్ నాగలక్ష్మమ్మ పాల్గొని మాట్లాడుతూ గతంలో సర్టిఫికెట్ల కోసం ఆఫీసు కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరిగేవారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని, ప్రభుత్వమే ఇంటింటికి అధికారులను, వాలంటీర్లను పంపించి ఏ కుటుంబమైనా అర్హత వుండి ఇంకనూ సంక్షేమ పథకాలు పొందని వారిని గుర్తించి వారికి ఉచితంగా 11 ప్రభుత్వ ధరఖాస్తులను అందించడం జరుగుతుందని ఆమే తెలిపారు. కొన్ని సమస్యలు చట్టప్రకారం పరిష్కరించడం జరుగుతుందని, సివిల్ వివాదాలకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో భాద్యతాయుతంగా అధికారులు వాటిని గురించి తెలియజేస్తారని చెప్పారు. గ్రీవెన్స్, గడపడగపకూ మన ప్రభుత్వంలో వచ్చిన ప్రతి అర్జీని స్వయంగా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, సీనియర్ అధికారులు స్వయంగా పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకం ద్వారా గ్రామంలో కుల ధ్రువీకరణ పత్రాలు 453, ఆదాయ ధ్రువపత్రాలు 608, కౌలు కార్డులు 4 ఉచితంగా అందజేయడం జరిగిందని వివరించారు. ఈ పథకం ద్వారా ఇంకా ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకపోతే దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏ దుర్గారావు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 'వార్త' కథనానికి విద్యుత్ అధికారుల స్పందన

## ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు స్తంభం తొలగింపు

**యు.కొత్తపల్లి, జూలై 4 (ప్రభాతవార్త) :** మండలంలోని కొండెవరంలో జిల్లా పరిషత్తు పాఠశాలకు వెళ్లే దారిలో పిరమళ్ళ స్తంభం వద్ద ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని విద్యుత్తు శాఖ అధికారులు తొలగించారు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు స్తంభం అనే శీర్షికన జూన్ 8వ తేదీన ప్రచురించిన 'వార్త' కథనానికి ఆ శాఖ అధికారులు స్పందించారు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు స్తంభాన్ని తొలగించి దాని స్థానంలో నూతన స్తంభాన్ని ఏర్పాటు చేశారు. ఎటువంటి ప్రమాదం చోటు చేసుకోకుండా విద్యుత్ స్తంభాన్ని మార్చడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



# పంట కాలువ పూడికతీత పనులు ఏర్పాటు

## పెనికేరు గ్రామ సర్పంచ్ వనెం చిన్నావతి జార్జిబాబు ఆధ్వర్యంలో




**ఆలమూరు, జులై 4, (ప్రభాతవార్త):** ఆలమూరు మండలంలోని పెనికేరు గ్రామ శివారు ఓఎన్జిసి రిగ్ వద్ద నుండి గుమ్మిలేరు వరాలకాలువ వరకు సాగునీరు అందించే ప్రధాన పంట కాలవ పూడికతీత పనులను గ్రామ సర్పంచ్ వనెం చిన్నావతి జార్జిబాబు ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభించారు. సుమారు రెండు కిలోమీటర్ల మేర భారీ ప్రోక్లైన్ సహకారంతో పనులు చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని ఆనుకుని ఉన్న పంట కాలువ కొన్ని దశాబ్దాలుగా 500 ఎకరాల పంట భూమికి సాగునీరు అందిస్తుందన్నారు.గత కొంతకాలంగా డంపింగ్ యార్డ్ నుండి కోటు కాలువ ద్వారా వస్తున్న చెత్త పేరుకుపోయి నీరు ముందుకు ప్రవహించకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రైతుల కోరిక మేరకు తమసొంత నిధులతో పనులు ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

# కొనసాగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమాలు



**చాగల్లు, జులై 4, (ప్రభాతవార్త):** తూర్పుగోదావరి జిల్లా, చాగల్లు మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమములో భాగముగా మంగళవారం నాడు స్థానిక మల్లవరం మరియు యస్. ముప్పవరం సచివాలయాలలో సురక్ష క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి రాంప్రసాద్ మాట్లాడుతూ సదరు కార్యక్రమములో మల్లవరం సచివాలయములో 843 మరియు యస్ ముప్పవారంలో 365 సర్టిఫికెట్స్ అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు చేతుల మీదుగా లబ్దిదారులకి అందజేయడం జరిగిందని, ఆధార్ సేవలు కూడా నిర్వహించామని తెలియచేసారు. త్వరగా ఈ సురక్ష కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సచివాలయ సిబ్బంది ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# యువత అల్లూరిని స్ఫూర్తిగా తీసుకోవాలి : వీసీ ఆచార్య కె.పద్మరాజు



**రాజానగరం, జులై 4, (ప్రభాతవార్త):** చిన్న వయస్సులోనే స్వాతంత్ర ఉద్యమానికి నాయకత్వం వహించి, మన్యంలో విప్లవ జ్వాలలను రగిల్చిన అల్లూరి సీతారామరాజును యువత ఆదర్శంగా తీసుకోవాలని వీసీ ఆచార్య కె.పద్మరాజు అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఈసీ హాల్‌లో అల్లూరి సీతారామరాజు 126వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వీసీ పద్మరాజు అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ మన్యసీమలో తూర్పు కొండమీద కనిపించిన ఆకుపచ్చని సూర్యోదయం అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. ఆయన దేశభక్తి, పోరాటం, పట్టుదల వంటి శుభ లక్షణాలను యువత స్వీకరించాలని అన్నారు. విశ్వవిద్యాలయంలో చక్కని వాతారవణంలో చదువుకోవడానికి కారకులైన తల్లిదండ్రుల శ్రమను ఎప్పటికి మర్చిపోకూడదని, దానికి తగిన ప్రతిఫలాన్ని విద్య అనే అయుదంతో సమకుర్చుకోవాలన్నారు. యువత సమాజం పట్ల బాధ్యతగా మెలగాలని, దేశభక్తిని పెంపొందించుకోవాలని చెప్పారు. సీతారామరాజు చిన్న వయస్సులోనే విప్లవవీరుడుగా చరిత్రను సృష్టించారని, అదే వయస్సు కలిగిన విద్యార్థులు సమాజానికి ఏ విధంగా ఉపయోగపడుతున్నారని ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. విద్యార్థులు అల్లూరిని స్ఫూర్తితో విద్యలో రాణిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, జన్మభూమికి జన్మనిచ్చిన వారికి సహకారులుగా ఉండాలని సూచించారు. అల్లూరి సీతారామరాజుకు నివాళులర్పిస్తూ విద్యార్థులు, అధ్యాపకులు తమ అభిప్రాయలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, సీఈ ఎస్.లింగారెడ్డి, డా.ఎం.గోపాలకృష్ణ, డా. తలారి వాసు, డా.కె.వి.ఎన్.డి. వరప్రసాద్, పీడీ డా.ఎ.సత్యనారాయణ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Print and Published Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajahmahendravaram - 533 103, Phone : 2469407, 2469408, RNI No. 64863/96, Editor: Damerla Sai Baba, Responsible for election of News-under the PRB Act. Regd.No. H/SD/337/90-11 Air Surcharge : Delhi : 40Ps



# క్లైమాక్స్ కోసం భారీసెట్

ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కలయికలో అత్యంత ప్రతిష్టాత్మకంగా వచ్చిన పుష్ప–ది రైజ్ సూపర్‌హిట్ అయిన సంగతి విదితమే.. ప్రస్తుతం పుష్ప–2 కోసం అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.. ఇప్పటికే పుష్ప2కు సంబంధించిన కీలక ఎపిసోడ్స్ పూర్తయ్యాయని తెలిసింది. ఒక్క క్లైమాక్స్ సీక్వెన్స్ మాత్రమే మిగిలి ఉందని ఈ క్లైమాక్స్ కోసం ప్రస్తుతం భారీసెట్ వేస్తున్నారని తెలిసింది.. ఈ సీక్వెన్స్‌లోనే రష్మిక పాత్రకు సంబంధించిన డెత్‌మిస్టరీ కూడ రివీల్ కానుందని తెలుస్తోంది. ఈ సీక్వెల్‌లో కొన్ని కీలక పాత్రలతోపాటు పలు కొత్త పాత్రలు కూడ ఈ పుష్ప2లో పరిచయం కానున్నాయి.. అందుకే పుష్ప2 కోసం అభిమానులు రెట్టిం పు ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈచిత్రాన్ని భారీ ఎత్తున నిర్మిస్తోంది.. దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.



# 'రుద్రంగి' సెన్సార్ కంప్లీట్

ప్రముఖ నటుడు జగపతిబాబు ప్రధాన పాత్రలో, అజయ్ సామ్రాట్ రచన, దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం రుద్రంగి. ఈచిత్రం జూలై 7న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.. ఇప్పటికే ఈచిత్రం నుంచి విడుదలైన ప్రచార చిత్రాలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈచిత్రం సెన్సార్ కార్యక్రమాలను పూర్తిచేసుకుంది. ఈచిత్రానికి సెన్సార్ బోర్డు యుబైఎ సర్టిఫికెట్ అందించారు. ఈచిత్రం సెన్సార్ కట్స్ తర్వాత 142 నిముషాల నిడివి కలిగి ఉంది.. సెన్సార్ బోర్డు 8 కట్స్‌ను చేయటం జరిగింది.. రసమయి ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈచిత్రంలో మమతా మోహన్‌దాస్, విమలారామన్, ఆశిష్ గాంధీ,గనవి లక్ష్మణ్, కాలకేయ ప్రభాకర్, దివి వదత్య కీలకపాత్రల్లో నటించారు.

## కొత్త కామెడీ టైమింగ్‌ను చూస్తారు..

శ్రీసింహా కోడూరి హీరోగా నటిస్తున్న చిత్రం 'భాగ్ సాలే'.. నేహాసోలంకి నాయికగా నటిస్తోంది. ప్రణీత్ బ్రాహ్మాండపల్లి దర్శకత్వం వహిస్తున్నారు. క్రైమ్‌కామెడీగా ఈసినిమా తెరకెక్కింది. వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్ నిర్మాతగా, బిగ్‌బెన్ , సినీ వ్యాలీ మూవీస్ అసోసియేషన్‌తో అర్జున్ దాస్యన్, యష్.రంగినేని , కల్యాణ్ సింగనమల నిర్మించారు. ఈచిత్రం ఈనెల 7న విడుదల కానుంది.. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ప్రముఖ దర్శకులు హరీష్‌శంకర్, వశిష్ట తదితరులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. హరీష్ శంకర్ మాట్లాడుతూ, మత్తువదలరా




సినిమాచూశాక సింహాకు ఫ్యాన్ అయ్యానని అన్నారు. కలర్‌ఫొటో చూసి కాలభైరవకు ఫ్యాన్ అయ్యానని అన్నారు.ఈ ఇద్దరూ ఎంతో ఒదిగి ఎంతోసింపుల్‌గా ఉంటారని, ప్రణీత్ చేసిన సూర్యకాంతం నాకు చాలా నచ్చిందన్నారు. భాగ్ సాలే కథ చెప్పాడని, బాగా నచ్చిందన్నారు. ఈసినిమా అంతా సరదాగా సాగుతూ ఉంటుందన్నారు.ఈచిత్రంలో కొత్త కామెడీ టైమింగ్‌ను చూస్తారన్నారు. ఈచిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపార. శ్రీ సింహా మాట్లాడుతూ, ముందుగా ఈసినిమా గురించి వీడియో బైట్ ఇచ్చిన మెగాస్టార్ చిరంజీవి గారికి థాంక్స్ అని అన్నారు. రాజీవ్ మామ, జాన్ వంటి సీనియర్లలో నటించటం ఆనందంగా ఉందన్నారు. ఈసినిమాకు ఇంతగా సపోర్ట్‌చేసిన నిర్మాతలు అర్జున్, యష్‌గారికి థాంక్స్ అన్నారు. ఈచిత్రంలో అందరినీ కచ్చితంగా నవ్విస్తామని అన్నారు. కార్యక్రమంలో ప్రణీత్ బ్రాహ్మాండపల్లి, దశరథ్, వశిష్ట, యష్ రంగినేని, విష్ణు ఇందూరి, కాలభైరవ, కెమెరామెన్ రమేష్ మాట్లాడారు.

## 'హత్య' మూవీ నుంచి 'ఎవరు నువ్వు' పాట



బిచ్చగాడు–2 మూవీతో రీసెంట్ హిట్ అందుకున్న తమిళ హీరో విజయ్ అంటోనీ, మరో సినిమాతో అలరించేందుకు రెడీ అవుతున్నారు. సరికొత్త లైన్‌తో క్రైమ్ థ్రిల్లర్ బ్యాక్‌డ్రాప్‌లో హత్య మూవీతో ఆడియెన్స్ ముందుకు రాబోతున్నారు. ఇన్వెస్టిగేషన్ థ్రిలర్ నేపథ్యంలో సాగే ఈసినిమాలో విజయ్ దేవరకొండ డిటెక్టివ్ పాత్రలో కన్పించనున్నారు. హీరోయిన్‌గా రితికా సింగ్ నటిస్తోంది.. ఇటీవల రిలీజ్ చేసిన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా ఈమూవీ నుంచి ఎవరునువ్వు? అనే లిరికల్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు.. ప్రేక్షకులను సరికొత్త ట్రాన్స్‌లకి తీసుకెళ్లేలా ఉంది.. ఈ పాటను ఎంఎస్ కృష్ణ, అంజనా రాజగోపాలన్ ఆలపించగా, భవ్యశ్రీ సాహిత్యం అందించారు. గిరీష్ గోపాలకృష్ణన్ అందించిన సంగీతం విన సొంపుగా ఉంది.. ఈపాటతో సినిమాపై మరింత అంచనాలను పెంచేశారు. బాలాజీ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతోంది.. ఈచిత్రం జూలై 21న థియేటర్లలోకి రాబోతోంది..విజయ్ అంటోనీ కంప్లీట్ మేకోవర్‌తో సరికొత్త లుక్‌లోకన్పిస్తున్నారు. లోటస్‌పిక్చర్స్‌తో కలిసి ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ ఈ మూవీని నిర్మిస్తున్నాయి..

## వైభవంగా 'ఇద్దరు' ప్రీరిలీజ్ ఈవెంట్

అర్జున్ సర్జా, రాధిక కుమారస్వామి, జెడి చక్రవర్తి, కీలకపాత్రధారులుగా రూపొందుతున్న చిత్రం ఇద్దరు. ఎస్ఎస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై డిఎన్‌రెడ్డి సమర్పణలో ఫర్హాన్‌ఫాతిమా నిర్మిస్తున్నారు. సమీర్ దర్శకుడు.. ఈనెల 7న విడుదల కానున్న ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను తాజాగా



హైదరాబాద్‌లో నిర్వహించారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈచిత్రం సక్సెస్‌కావాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో ప్రసన్నకుమార్, తీన్మార్ మల్లన్న,దర్శకుడు సమీర్, నటుడు సమీర్ మాట్లాడారు కరాటే లక్ష్మి, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

## ఉత్కంఠభరితంగా 'మంగళవారం' టీజర్



'ఆర్‌ఎక్స్100' మూవీ డైరెక్టర్ అజయ్ భూపతి, హీరోయిన్ పాయల్‌రాజ్‌పుత్‌తో కలిసి చేసిన సినిమా 'మంగళవారం'.. టైటిల్ పోస్టర్‌తోనే ఈసినిమాపై ఆసక్తి నెలకొంది.. ఇప్పటికే ఈసినిమా నుంచి విడుదలైన ఫస్ట్‌లుక్, పోస్టర్‌లోబోల్డ్ లుక్‌లో పాయల్‌రాజ్‌పుత్ ఆకట్టుకుంది.. తాజాగా ఫియర్ ఇన్ ఐస్ కళ్లలో భయం అనే పేరుతో టీజర్‌ను విడుదల చేశారు.. టీజర్ ఆద్యంతం ఆసక్తిగా ఉత్కంఠభరితంగా సాగింది.. ఈచిత్రంచూస్తుంటే సినిమా క్రైమ్‌థ్రిల్లర్ కాన్సెప్ట్‌తో తెరకెక్కినట్టు తెలుస్తోంది. పొలాల మధ్య సీతాకోకచిలుకలు గుండ్రంగా ఎగరటంతో ప్రారంభమైన టీజర్‌లో మొదట ఓ అమ్మవారి ఆలయాన్ని చూపించారు. ఆ తర్వాత అందరూ ఏం జరుగబోతోందో? అన్న భయంతో పైకే చూస్తున్నట్టుగా కన్పించారు. టీజర్ చివరల్లో ఎవరో ఓ వ్యక్తి ముఖానికి అమ్మవారి మాస్క్ వేసుకోవటం ఇంట్రెస్టింగ్‌గా అన్పించింది.. ఆ తర్వాత అమ్మవారి విగ్రహాన్ని మాస్క్‌ని మరోసారి చూపించి ముగించారు. ఆ వ్యక్తి ఎవరనేది రివీల్ చేయలేదు.. బి.అజనీశ్ లోక్‌నాథ్ అందించిన బ్యాగ్రౌండ్ మ్యూజిక్ హైలెట్‌గా నిలిచింది.. విలేజ్ బ్యాగ్రౌండ్‌లో సాగే ఓ స్పెల్ బిండింగ్ యాక్షన్ థ్రిల్లర్ అని తెలుస్తోంది..




# చీరకట్టులో సోయగం!

చీరకట్టు అందంలో ఎలాంటి మజా ఉంటుందో మౌనిరాయ్ మరోసారి రుజువుచేస్తూ తాజాగా ఫొటోషూట్‌లో రివీల్ చేసింది. కేజీఎఫ్ చిత్రంలో ఐటమ్ నంబర్‌తో అదరగొట్టిన ఈ బ్యూటీని సౌత్ అభిమానులు సులువురుగా గుర్తుపట్టగలరు. ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్స్ ఈ బ్యూటీ ఇచ్చే ట్రీట్‌కు ఫిదా అయిపోతుంటారు. తన ఫొటోలను అభిమానులను మరోసారి ఉర్రూతలూగిం చిందీ బ్యూటీ.. తాజాగా చిలకాకుపచ్చ మిరమిట్ల చీరలో అందాలను ఆరబోస్తున్న తీరు కుర్రహృదయాలను కొల్లగొట్టింది.. శిల్పి ఉలి వేసి చెక్కిన అందమైన విగ్రహకన్యలా కన్పించిందంటూ అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. ఇటీవల ఈ భామ దిశా పటానీతో కలిసి 'పింక్ లుక్'లో నటించి ఆశ్చర్యపరిచింది.. ఈ ఫొటోలు సోషల్‌మీడియాలో చర్చనీయాంశంగా మారాయి.. కెరీర్ పరంగా చూస్తే, ఏక్తాకపూర్ 'క్యుంకీ సాస్ భీ కభీ భహు థీ'తో టివి రంగంలోకి అడుగుపెట్టిన మౌని,, నాగిన్‌లో నటించి పాపులర్ అయ్యింది.. 2018లో అక్షయ్‌కుమార్ 'గోల్డ్' చిత్రంతో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది.. గత ఏడాది అయాన్ ముఖర్జీ 'బ్రహ్మాస్త్ర'లో నటించింది. ప్రస్తుతం సైన్స్‌ఫిక్షన్ హారర్ కామెడీ చిత్రం ' ది వర్జిన్ ట్రీ'లో సంజయ్‌దత్, పాలక్ తివారి, సన్నీ సింగ్‌లతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంటోంది..

## 'భాగ్ సాలే' ఆద్యంతం నవ్విస్తుంది: నిర్మాత అర్జున్ దాస్యన్




ప్రణీత్ బ్రాహ్మాండపల్లి దర్శకత్వంలో నటుడు శ్రీసింహా, నేహా సోలంకి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం భాగ్‌సాలే.. క్రైమ్ కామెడీగా రూపొందింది.. వేదాన్ష్ క్రియేషన్స్ వర్క్స్ నిర్మా తగా, బిగ్‌బెన్, సినీ వ్యాలీ మూవీస్ అసోసియేషన్‌తోఅర్జున్ దాస్యన్, యష్ రంగినేని, కల్యాణ్ సింగనమల నిర్మించారు. ఈనెల 7న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా నిర్మాత అర్జున్ దాస్యన్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..భాగ్‌సాలే చిత్రాన్ని సురేష్ డిస్ట్రిబ్యూషన్ విడుదల చేస్తోంది. ప్రేక్షకులకు కచ్చితం గా నచ్చుతుందనే నమ్మకం ఉంది.. నేను చిన్ననాటి నుంచి సినిమాలు చూస్తున్నా.. క్రైమ్‌కామెడీ చాలా తక్కువుగా టచ్ చేసినట్టు అన్పిం చింది.. ఈ జోనర్‌లో సినిమాలు వచ్చినా.. ఎక్కువ హిట్ వచ్చాయి.. అలాంటి మూవీ ఎందుకు తీయకూడదని అన్పించింది. అందుకే చిత్రాన్ని తీశాం.. ప్రణీత్ కథ చెప్పినపుడు చాలా బాగా నచ్చింది.. కానీ భయం కూడవేసింది.. ఆయన చెప్పింది తీయగలడా లేదా? అని భయమేసింది. మొదటి కాపీ చూసిన తర్వాత నేను అనుకున్న దానికంటే పదిరెట్లు ఎక్కువగా తీశాడు.. హీరో శ్రీసింహాకు ఈ జోనర్ బాగా సెట్ అయ్యింది.. సంగీత దర్శకుడిగా కాలభైరవ ఉండాలని ముందే అనుకున్నాం.. సినిమాలో హీరో పేరు అర్జున్.. సులభంగా ఎదగాలని అనుకునేవాడు..ఈ క్రమంలో మోసాలు చేయటం, ఎదురయ్యే సమస్యలప హీరో పాత్ర ఉంటుంది. ఓ రింగ్ ఈసినిమాకి కీరోల్ ప్లేచేస్తుంది.. ఓ కథలా చెప్పాం. మొత్తంసినిమా ఈ రింగ్ చుట్టూ తిరుగుతుంది. ఈసినిమా కల్పితమే ..

## న్యూయార్క్ టైమ్స్‌స్క్వేర్‌పై యాడ్‌లో సితార

టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేష్‌బాబు, నమ్రతా శిరోద్కర్ దంపతుల పిల్లలు అందరికీ పరిచయమే.. కుమార్తె సితార ఘట్టమనేని గురించి చెప్పాల్సి పనిలేదు.. తండ్రికి తగ్గ కూతురుగా తన నిర్ణయాలు చాలా





ఉన్నతంగా అన్పిస్తాయనే సంగతి తెలిసిందే. తాజాగా సితార ఘట్టమనేని తొలి కమర్షి యల్ యాడ్ అందులోనూ మన దేశంపు ట్రెడిషనల్ లుక్స్‌లో చేసి ఓ జ్యూవెలరీయాడ్ న్యూయార్క్ సిటీలో ఫేమ్ టైమ్ స్క్వేర్‌పై మెరిసింది.. తన మొదటి యాడ్‌తో ఈ రేంజ్‌లో లాంచ్ అవ్వటం అనేది ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిందే.. దీంతో టైం స్క్వేర్‌పై మెరిసిపోతున్న సితార మొదటి యాడ్ ఫొటోలు వైరల్ అవుతున్నాయి.

## 'బ్రో'ని యుఎస్‌ఎలో రిలీజ్ చేయనున్న పీపుల్ సినిమాస్

పవన్ కల్యాణ్, సాయిధరమ్‌తేజ్ కాంబినేషన్‌లో పి.సముద్రఖని దర్శకత్వంలో చేస్తున్న సినిమా 'బ్రో'.. ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ , సహ నిర్మాత వివేక్ కూచిభొట్ల నిర్మిస్తున్నారు. తమిళ్‌లో సూపర్‌హిట్ అయిన ఈసినిమాకు తెలుగులో మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ స్క్రీన్‌ప్లే, డైలాగులు అందిస్తున్నారు. ఇప్పటికే విడు



దలైన ఫస్ట్‌లుక్‌కు అదిరిపోయే స్పందన వచ్చింది.. ప్రస్తుతం ఈచిత్రానికి సంబంధించిన టీజర్ యూట్యూబ్‌లో మిలియన్ వ్యూస్‌తో దూసుకెళ్తోంది..బ్రో సినిమా జూలై 28న ప్రేక్షకుల ముందుకు రానుందని మేకర్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే.. ఎన్నో అంచాలను క్రియేట్ చేస్తున్న ఈచిత్రాన్ని యుఎస్‌ఎలో పీపుల్ సినిమాస్ రిలీజ్ చేయబోతోంది.

## 'ఖుషి'లో స్పెషల్ సాంగ్!



సెన్సేషనల్ హీరో విజయ్ దేవరకొండ, సమంత కలయికలో శివ నిర్వాణ దర్శకత్వంలో ఖుషి సినిమా రాబోతున్న సంగతి విదితమే.. తాజాగా ఈచిత్రానికి సంబంధించిన ఓ క్రేజీ రూమర్ విన్పిస్తోంది. ఈసినిమాలో ఓ స్పెషల్ సాంగ్ ఉందని, ఇపుడు ఈసాంగ్ కోసం ఓ స్టార్ హీరో యిన్‌ను ఒప్పించాలని ప్లాన్ చేస్తున్నారనే టాక్ విన్పిస్తోంది. అయితే దర్శకుడు ఈసాంగ్ కోసం ఏ హీరోయిన్‌ను ఎంపిక చేస్తారనే ఆసక్తి నెలకొంది.. ఇప్పటికే ఖుషి సినిమా ఓటిటి డీల్ పూర్తయిందని తెలిసింది. ఈసినిమా రైట్స్‌ను అమెజాన్ ప్రైమ్ వీడియో భారీ ధరకు దక్కించుకుందని, అన్ని భాషలకు అమోజన్ ప్రైమ్ వీడియోతో భారీ డీల్ కుదిరిందనే టాక్ విన్పిస్తోంది. కథ విషయాకొస్తే ఒక మెచ్యూర్డ్ లవ్‌స్టోరీ అని తెలుస్తోంది. శివ నిర్వాణ సినిమా అంటేనే హుందాగా ఉండే ప్రేమకథలకు కేరాఫ్ అడ్రస్‌అనే విషయం తెలిసిందే..ఆయన గత చిత్రాల మాదిరిగానే విజయ్ దేవరకొండ చిత్రం కోసం కూడ మంచి కథను రాసుకున్నారని తెలిసింది.

## 'నిజమే నే చెబుతున్నా' పాటకు 3 కోట్ల వ్యూస్

బ్యాక్ టు బ్యాక్ చార్ట్ బస్టర్స్ హిట్ సాంగ్స్ డెలివరీ చేస్తూ టాలీవుడన సంగీత దర్శకుడిగా మంచి పేరుతెచ్చుకున్నారు శేఖర్‌చంద్ర.. తాజాగా సందీప్ కిషన్ నటిస్తున్న 'ఊరు పేరు భైరవకోన' సినిమా కోసం శేఖర్‌చంద్ర కంపోజ్ చేసిన 'నిజమే నే చెబుతున్నా' లవ్‌సాంగ్ యూట్యూబ్‌లో 30 మిలియన్ వ్యూస్ క్రాస్ చేసి బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ హిట్ అన్పించుకుంది.. ఇన్‌స్టాలో రీల్స్‌తో ట్రెండింగ్‌లో ఉంది.. శేఖర్ చంద్ర స్వరపరిచిన ఈపాటకు శ్రీమణి సంగీతం అందించగా, సిద్ శ్రీరామ్ ఆలపించారు. శేఖర్ చంద్ర మాట్లాడుతూ,నిజమే నే చెబుతున్నా.. సాంగ్ ఇంత సక్సెస్



అవ్వటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సాంగ్‌ని ఓన్ చేసుకుంటూ రీల్స్ చేస్తున్న అందరికీ థాంక్స్ అన్నారు. రిలీజ్ అయ్యాక చాలా మెసేజ్‌లు వచ్చాయన్నారు. దర్శకుడు విఐ ఆనంద్‌గారికి థాంక్స్ అన్నారు. ఆయనతోనాకు ఇది రెండో సినిమా అన్నారు. మా కాంబినేషన్‌లో ఇంకా మంచి పాటలు వస్తాయన్నారు.అలాగే హీరో సందీప్‌కి, నిర్మాతలకు థాంక్స్ అన్నారు.

## కాన్సెప్ట్, కమర్షియల్ ఎలిమెంట్స్



### 'సర్కిల్' దర్శకుడు నీలకంఠ

నేషనల్ అవార్డు విన్నింగ్ డైరెక్టర్ నీలకంఠ రూపొందించిన కొత్త సినిమా సర్కిల్.. సాయి రోనక్, బాబా భాస్కర్, అర్షిణ్ మెహతా, రిచా పనై,నైనా కీలకపాత్రల్లో నటించారు. ఆరా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఎంవి శరత్‌చంద్ర , టి.సుమలత అన్నిత్‌రెడ్డి, వేణుబాబు అడ్డగడ నిర్మిం చారు.. సరికొత్త థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈచిత్రం ఈనెల7న విడుదల కానుం ది.. తాజాగా దర్శకుడు నీలకంఠ మీడియాతో మాట్లాడారు. మాయ సినిమా తర్వాత తొమ్మిదేళ్ల గ్యాప్‌తర్వాత తెలుగులో సినిమా తీస్తున్నా... తెలుగులో మళ్లీ సినిమా తీయటం చాలా సంతోషంగా ఉంది. సరికొత్త కాన్సెప్ట్‌తో తెరకెక్కించాం.. ఫేట్ (విధి) అనే కాన్సెప్ట్ ఓ వందమందిని ఓ సర్కిల్‌లోకి తీసుకొచ్చి ..ఎట్లా వారి జీవితాలను అల్లకల్లోలం చేసిందని మెయిన్ థీమ్‌గా తీసుకున్నాం.. ఇది రొమాంటిక్ క్రైమ్ థ్రిల్లర్‌కాదు. ఇన్వెస్టిగేషన్ టైప్‌లో కాకుండా ఎమోషనల్ థ్రిల్లర్‌గా రన్ చేశాం.. సాయిరోనక్ ఫొటోగ్రాఫర్‌గా కన్పిస్తాడు.. అన్‌హ్యూమన్ సర్కిల్‌లోకి అతన్నిఎలా లాగబడ్డాడు? అక్కడ నుంచి కథ మొదలవుతుంది.. రొమాంటిక్ యాంగిల్ కూడ జత చేశాం.. ముగ్గురు హీరోయిన్లు ఇంపార్టెంట్ రోల్స్ ప్లే చేశారు. నా గత సినిమాల్లో మాదిరే హీరోయిన్స్‌కు ఈ మూవీలో కూడ ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాను. ముగ్గురు హీరోయిన్లు మూడు డిఫరెంట్ రోల్స్ ప్లే చేశారు.. సినిమాలో వాళ్ల లైఫ్‌ను వాళ్లే డిసైడ్ చేసుకుని ముందుకు సాగుతారు.బాబా భాస్కర్ గారి క్యారెక్టర్ ఎవరూ ఊహించని విధంగా ఉంటుంది. నేను స్టార్ హీరోలతో చేయాలని కదు.. కాన్సెప్ట్ మీదే ఎక్కువ వర్క్ చేశా.. త్వరలో కుదిరితే స్టార్ హీరోలతో కూడ సినిమాలు చేస్తా.. నామైండ్‌లో వచ్చిన ఆలోచనల ఆధారంగానే కథలను రూపొందిస్తా..ఒరిజినల్‌గా చేయటమే నాకిష్టం.. సర్కిల్ సినిమా రియల్ లైఫ్‌కు సంబంధించిన కథ కాదు.. ఊహించి రాసిన కథే ఇది. ఫీల్ ఎలా గేమ్ ఆడిందని ఓ ఇంట్రెస్టింగ్‌గా తెరకెక్కించాం..

# స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రత్యేక అధ్యాయం అల్లూరి

## మాజీ మంత్రి ముత్తంశెట్టి



**విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త:** అచంచలమైన ఆత్మవిశ్వాసం, గుండెల నిండా దేశభక్తి, స్వాతంత్ర్య పోరాటంలో ధైర్యసాహసాలు, నేటి యువతకు స్ఫూర్తిదాయకమైన మార్గదర్శి అల్లూరి సీతారామరాజు అంటూ ఆయనపై ఉన్న భక్తిని కొనియాడిన అవంతి: అల్లూరి సీతారామరాజు 125వ జయంతి సందర్భంగా విశాఖ జిల్లా కలెక్టర్ మల్లిఖార్జునరావు ముఖ్యఅతిథిగా ఆయన స్వగ్రామం అయిన పద్మనాభం మండలం పాండ్రంగి గ్రామంలో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అవంతి జ్యోతి ప్రజ్వలన చేసి అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి సుమాంజలి ఘటించి విప్లవ వీరుడు అల్లూరిజోహార్ అంటు నినాదాలతో హోరెత్తించారు. అనంతరం అవంతి శ్రీనివాసరావు, కలెక్టర్ మల్లిఖార్జునరావు కేక్ కటింగ్‌చేసి ఆ మహనీయుని అభిమానులకు జయంతి శుభాకాంక్షలు తెలిపారు. జయంతి వేడుకలను ఉద్దేశించి ఎమ్మెల్యే అవంతి మాట్లాడుతూ సమరానికిరూపం ఇస్తే, విప్లవానికి ఆయేవు పోస్తే, మూర్తీభవించిన త్యాగానికి మూర్తిమత్వం వస్తే ఆయనే మన్యం ప్రజల ఆరాధ్యదైవం అల్లూరి సీతారామరాజు అని, దోపిడీలను అన్యాయాలను అరికట్టాలంటే తిరగబడటమే శరణ్యమని స్ఫూర్తిని రగిలించినవిప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు, దేశచరిత్రలో లిఃతంగా లిఃంచబడిన అంతటి పోరాట యోధుడు మన ప్రాంతంలో జన్మించడం ఇది మనందరి అదృష్టం. అల్లూరి అంటే భారత స్వాతన్త్య్ర చరిత్రలో ఒక మహోజ్వల శక్తి,ఆయన జరిపిన సాయుధ పోరాటంస్వాతంత్ర్య ఉద్యమలో ఒక ప్రతే ్యక అధ్యాయం సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్ర్య వస్తుందని నమ్మి,దాని కోసం తన ప్రాణాలను అర్పించిన యోధుడు అల్లూరి సీతారామరాజు. సీతారామరాజు మొదట్లో సైమ్యుడుగా ఉంటు నైతికస్థాయి, ఆధ్యాతి ్మకత శక్తులను పొందేందుకు వివిధ ఆధ్యాత్మిక విభాగాలు అభ్యసించి బ్రిటిస్ మన్యం ప్రజల స్వేచ్ఛను హరింపచేసి ఎనో ్న చిత్రహింసలకు గురిచేస్తుంటే తాళలేక బ్రిటీస్ పాలనపై అసంతృప్తి పెరిగి ఆదివాసుల, ఇతర సమ్మేళన దళిలను సమీకరించి వారిలో విప్లవ జ్వాలను రగిలించిన గొరిల్లా పోరాటాలు చేసేవారు అతని వీరోచిత సాహసకృత్యాలను స్థానిక ప్రజలు అతికి మన్యం వీరుడు అనే బిరుదును ఇవ్వడం జరిగిందని, అన్ని కులాలను సమానంగా అటవీ జీవితం గడిపిన గొప్ప నాయుడు అల్లూరి అని, అంతటివీరుడు మన తెలుగు వాడు కావడం అందులో పుట్టిన నియోజకవర్గంకే శాసనసభ్యుడిగా పాలన అందించడం నాకుచాలా గర్వకారణంగా ఉందని, నాడు ఆయన అందించిన స్ఫూర్తి నేటి తరం వరకు ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలిచిందని, భారతీయులలో స్వాతంత్ర్య కాంక్షకు స్ఫూర్తి నిచ్చిన దేశభక్తుడి దేశానికి అందించిన సేవలను, వీర పోరాటాలను స్మరించుకుని ఈరోజు ఆయనను స్మరించుకోవడం నాకెంతో ఆనందంగా ఉందన్నారు. ఎందుకంటే ఆయన దేశానికి భక్తుడైతే నేను ఆయనకు భక్తుడను అని మాట్లాడారు. నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యలతో పాటు బర్లపేట రైతుల సమస్యలు కూడా కలెక్టర్ దృష్టిలో అవంతి శ్రీనివాసరావు పెట్టడం జరిగింది. కలెక్టర్ మల్లిఖార్జునరావు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు దేశానికి ఎనలేని సేవలు అందించారని, మనమంతా ఆయన గ్రామాన్ని అభివృద్ధి చేసి డ్రైనేజి, సిసిరోడ్డు వ్యవస్థ నిర్మాణాలు చేపట్టడంతో పాటు నెలరోజుల్లో పాండ్రంగి ప్రజలు చాలాకా వాంఛ అయిన నగకదారి బ్రిడ్జిని కూడా అవంతి శ్రీనివాసరావు చొరవతో త్వరలో పనులు ప్రారంభించి అది పూర్తిచేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార ్యక్రమంలో విశాఖ జిల్లాకలెక్టర్ మల్లికార్జునరావు ప్రభుత్వ అధికారులు భీమిలి నియోజకవర్గంలో వైసిపి శ్రేణులు అల్లూరి సీతారామరాజు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# పోలంపల్లి మైనర్ బాలిక మరణంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

## - ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ డిమాండ్

**జగ్గయ్యపేట, జూలై 4, ప్రభాతవార్త :** షెడ్యూల్డ్ కులానికి చెందిన ఒక మైనర్ బాలికను పాశవికంగా హత్యచేసి ప్రమాదవశాత్తు బావిలోపడి మృతి చెందినట్లు కట్టుకథలు అల్లారని, బాలిక మృత దేహానికి రీపోస్టుమార్టమ్ నిర్వహించి సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించకుంటే తీవ్రపరిణామాలను ఎదుర్కొన వలసి వస్తుందని ఎంఆర్‌పిఎస్, మహాజన సోషలిస్ట్ పార్టీ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మే 7వ తేదీన వత్సవాయి మండలం పోలంపల్లి గ్రామంలో ఒక మైనర్ బాలిక మృతదేహం బావిలో తేలిందన్నారు. గత నెల 16వ తేదీన గ్రామ ప్రజలతో, బాధిత బాలిక కుటుంబ సభ్యులతో చర్చించి బాలిక మరణం అసహజంగా జరిగిందని గుర్తించి కేసును తదనుగుణంగా దర్యాప్తు చెయ్యాలని పోలీసులను కోరినట్లు చెప్పారు. ఇరవై రోజులవుతున్నా కేసు పురోగతి లేకపోవటం వలన తాను ఈరోజు వచ్చినట్లు తెలిపారు. బాలిక మరణ కారకులను పోలీసులు కాపాడే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రీపోస్టుమార్టమ్ జరిపించి, సిట్టింగ్ జడ్జితో విచారణ చేయిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని, బాధిత బాలిక కుటుంబానికి న్యాయం జరుగుతుందని అన్నారు. ఈవిధంగా అధికారులు స్పందించని పక్షంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈనెల 16వ తేదీన జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు, వత్సవాయి పోలీస్‌స్టేషన్ ముట్టడి కార్యక్రమాలను చేపడతామని పోలీసుశాఖను హెచ్చరించారు. కాగా కార్యక్రమంలో ఎన్‌టిఆర్



జిల్లా ఎంఎల్‌సీ కన్వీనర్ కోట దానియేల్‌మాదిగ, జిల్లా ఎంఆర్‌పిఎస్ కన్వీనర్ యంగ్రాతి కోటేశ్వరరావుమాదిగ, జిల్లా కో-కన్వీనర్‌మంద పిచ్చయ్యమాదిగ, జగ్గయ్యపేట నియోజకవర్గ ఎంఎస్‌పి కన్వీనర్ మాతంగి దావీదు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపాక కాంతారావు, మాదిగ టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం సురేష్, జగ్గయ్యపేట నియోజకవర్గ కో-కన్వీనర్ జిల్లేపల్లి రమాకాంత్ మాదిగ, తాళ్ళ రవిమాదిగ, శ్రీనివాసరావుమాదిగ, ఎంగ్రాతి రోశయ్య మాదిగ, పోలంపల్లి గ్రామవాసులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు అడ్డాగా రాష్ట్రం

## దొంగ కేసులు పెట్టిన అధికారులను జైలుకు పంపుతా

## కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని కాపాడుతా - బహిరంగసభలో లోకేష్

**నెల్లూరు జూలై 4, ప్రభాతవార్త-వైద్యం:** మాదక ద్రవ్యాలకు అడ్డాగా ఏపీ మారిపోయిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం నారా లోకేష్ శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్రంలో వీఆర్‌సీ సెంటర్‌లో బహిరంగసభ నిర్వహించారు. బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ ఎత్తిన జెండా దించకుండా జనం జనం ప్రభంజనంలా నెల్లూరు నగరం అదిరిపోయిందని నారా లోకేష్ అన్నారు. రంగనాయకులు ఆలయం, బారాషాహిద్ దర్గా ఉన్న పుణ్యభూమి నెల్లూరని కొనియాడారు. యువగళం మనగళం ప్రజాబలమన్నారు. జనవరి 27న మీ లోకేష్ పాదయాత్ర ప్రారంభించానని నెల్లూరు నుండే మార్పు మొదలు అవుతుందని యాత్ర ప్రారంభించన నాడే చెప్పానన్నారు. 2024లో వైసీపీ జెండా పీకి పక్కన పడేసే పరిస్థితి ఈ రాష్ట్రంలో రాబోతోందని ఆయన జోస్యం చెప్పారు. యువగళం జగన్‌కి భయాన్ని పరిచయం చేసిందన్నారు. చంద్రబాబు హయాంలో ఆంధ్రప్రదేశ్ ఉద్యోగాలకు అడ్డాగా ఉండేదన్నారు. సైకో జగన్ సీఎం అవడంతోనే బడి, గుడిలో గంజాయి రాష్ట్ర క్యాపిటల్‌గా చేశాడని లోకేష్ మండిపడ్డారు. అందుకే జగన్‌కు మరో ముద్దు పేరు గంజాయి బ్రోగా నామకరణం చేశామన్నారు. వివేకాని చంపిందెవరని సభకి వచ్చిన జనాలను లోకేష్ ప్రశ్నించడంతో ఒక్కసారిగా ఆవేశంతో జగన్ అని సభాప్రాంగణం అంతా దద్దరిల్లింది. బాబాయిని చంపింది అబ్బాయి, పిన్ని తాళిబొట్టును తెంపింది అవినాష్‌రెడ్డన్నారు. ఎన్నికలకు ముందు వివేకా హత్య జరిగితే అది నారాసుర రక్తచరిత్ర అన్నారని, అది ఇప్పుడు జగనాసుర రక్తచరిత్రగా నిజాలు వెలికిలోకి వచ్చాయన్నారు. హత్యపై చార్జిషీటు సీబిఐ వేసిందని, ఆ చార్జిషీటులో నిందితుడు 8 అవినాష్‌రెడ్డన్నారు. హత్య చేయడంలో కీలకపాత్ర పోషించింది అవినాష్‌రెడ్డి అని సీబిఐ విచారణలో తేలిందని ఆయన పేర్కొన్నారు. రేపోమాపో సీబిఐ ఏ9ని పెడుతున్నారని ఆయన పేరే సైకో జగనన్నారు. సీబిఐ వేసిన చార్జిషీటులో సైకో జగన్ హస్తం ఉందని, ఆ దిశగా విచారణ చేయాలన్నారు. వెయ్యి రూపాయలు విలువైన వాటర్‌బాటిల్ నీరు తాగుతాడని జగన్‌కు డబ్బు అంటేనే ప్రేమని, బెంగుళూరు, హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో కూడా ప్యాలెస్‌లు నిర్మించుకున్నాడని వెల్లడించారు. జగన్ నాలుగేళ్ళుగా రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని తీసుకొచ్చి ప్రజలను ఇబ్బంది పెడుతున్నాడని మండిపడ్డాడు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అంటే ఏమిటో చూపించాలన్నారు. జగన్‌ది పోలీసు బలం అయితే తనది ప్రజాబలమని అన్నారు. కరెంటు చార్జీలు 7సార్లు, ఆర్టీసీ చార్జీలు మూరుసార్లు పెంచి సామాన్యులను అధికభారాన్ని మోపుతున్నాడని లోకేష్ ఆవేదన వ్యక్తంచేశాడు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెంచేశాడని, రేపో ఎల్లుండో వాలంటీరు గొట్టాలు పట్టుకని ఇంటికి వచ్చి ఊదమంటాడని, పీల్చే గాలిపైన కూడా పన్ను వేస్తాడన్నారు. దేశచరిత్రలో 100 సంక్షేమ పథకాలను కట్ చేసిన ఘనుడు జగనేనన్నారు. జగన్ ఎన్నికల



నగరంలో పాదయాత్ర నిర్వహిస్తున్న లోకేష్

ముందు సంపూర్ణ మద్యపాన నిషేధిస్తానని, 45 ఏళ్ళు నిండిన మహిళలకు పించను ఇస్తానని మాట తప్పాడన్నారు. అమ్మఒడిని రద్దు చేశాడన్నారు. మహిళల కష్టాలను తీర్చేందుకు మహాశక్తి ప్రకటించామని, అందులో ఆడబిడ్డ నిధి 18 ఏళ్ళ నుండి 59 ఏళ్ళ వారి కోసం ప్రతినెల రూ.1500లు టీడీపీ అధికారంలోకి వస్తానే అమలు చేస్తామని ఇలాంటి అనేక సంక్షేమ పథకాలను అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ తరహాలో బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకొస్తానన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తానే తిరిగి 27 సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తామన్నారు. అనిల్ నగరానికి చేసింది ఏమిటి, ఆయన పీకింది ఏమిటని తెలపాలని లోకేష్ సవాల్ చేశాడు. వీఆర్సీ సెంటర్‌కి నగరాభివృద్ధిపై చర్చకు సిద్ధమాని సిల్లీ బచ్చా రారా అంటూ పదేపదే సవాల్ చేశాడు. ఈ సిల్లీ అనిల్ సబ్జెక్టులో ఆఫ్‌నాలెడ్జని, అవినీతిలో ఫుల్ నాలెడ్జితో సుమారు వెయ్యి కోట్లు దోచుకున్నాడని ఆయన ఆరోపించారు. దొంతాలి, నాయుడుపేట, ఇనమడుగు, ఇస్కాన్‌సిటీ, అల్లీపురం, సదరుపాలెం, బృందావనం, దామర్లమడుగు, గూడూరు చెన్నూరులలో భూములను సైతం దోచుకోవడమే కాకుండా కరోనా సమయంలో కూడా ఆసుపత్రిని లీజుకి తీసుకుని దోచుకునింది నువ్వు కాదా నిల్ అనిల్ అని లోకేష్ ప్రశ్నించాడు. రూరల్ నియోజకవర్గంలో ప్రజలకు అన్యాయం జగరడం వల్లే టీడీపీలోకి శ్రీధర్‌రెడ్డి వచ్చాడన్నారు. పెండింగ్‌లో ఉన్న షాదీ మంజిల్‌ని పూర్తి చేస్తా, ఎన్టీఆర్ నెక్లెస్, గణేష్ ఘాట్, హరనాథపురం మినిబైపాస్ కలుపుతూ సర్వేపల్లి కాలువపై బ్రిడ్జి నిర్మించే బాధ్యతను టీపీపీ తీసుకుంటుదన్నారు. జిల్లాలో ఉన్న ఎంతోమంది ఎమ్మెల్యేలను జగన్ అవమానించాడన్నారు. జిల్లాలో 10కి సీట్లను గెలిపించండి అభివృద్ధి అంటే ఏమిటో మేము నిరూపిస్తామని ఆయన హామీ ఇచ్చారు. జిల్లాలో టీడీపీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా ఉన్న అబ్దుల్‌అజీజ్, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి కార్యకర్తలకు అండగా ఉన్నారని, పార్టీ కోసం అనేక సేవలందించారని, మీ భవిష్యత్తు నా బాధ్యతని లోకేష్ వారికి హామీ ఇచ్చాడు.

# నోట్ల మార్పిడితో ఘరానా మోసం!

## ఛేదించిన పోలీస్ యంత్రాంగం

**సీతానగరం, జూలై 4, (ప్రభాతవార్త) :** రాజానగరం నియోజకవర్గ పరిధిలో కొంతమూరు కేంద్రంగా ఘరానా మోసం వెలుగు చూసింది. పోలీస్ శాఖ అప్రమత్తతతో నిందితులను చాకచక్యంగా పటు ్టకోగలిగారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే అత్యాశ అసలుకే ఎసరు పెట్టి ్టంది. దీనికి సంబంధించిన వివరాల ప్రకారం.. 2వేల రూపాయల నోట ్ల రద్దు అవకాశంగా తీసుకున్న నిందితులు రూ.50 లక్షల రూపాయలు, రూ.500 రూపాయల నోట్లు ఇస్తే రూ.60 లక్షల రూపాయలు, రూ.2వేల రూపాయలు నోట్లు ఇస్తామని నమ్మ బలికారు. దీంతో అత్యాశకు పోయి కోనసీమ జిల్లాకు చెందిన మాజేటి లక్ష్మీ నారాయణ వీరి ఉచ్చులో చిక్కుకుని రూ.50లక్షల రూపాయలను తీసుకుని కొంతమూరు సమీపంలో మార్పిడి వ్యవహారానికి తెర లేపారు. అప్పటికే పక్కా ప్రణాళికతో ఉన్న నిందితులు డబ్బులు మార్చే క్రమంలో నకిలీ పోలీసు వాహనంలో హల్చల్ సృషి ్టంచి నిందితులు బాధితుడు వద ్ద నుంచి రూ.50లక్షలు తీసుకుని అక్కడి నుంచి పరారయ్యారు. బాధితుడు పోలీసులను ఆశ్రయించగా డీఎస్పీ కె.వెంకటేశ్వరరావు ఆధ్వ ర్యంలో చాకచక్యంగా వ్యవహరించి విశాఖపట్నం శ్రీకాకుళం జిల్లాలకు చెందిన విజయ్, పోతుల శంకర్రావు ఇద ్దరు నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.42లక్షల రూపాయలు నకిలీ పోలీస్ స్టి ్టక్కరు ్ల ఉన్న వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. సిఐ కాశీ విశ్వనాథం, ఎస్సై సుధాకర్ తదితరులు విలేఖరుల సమావేశంలో పాల్గొన్నారు.

# వ్యవస్థలను నిర్వీర్యం చేసిన ప్రభుత్వం: చంద్రబాబు

## అద్దంకి, పెనుగొండ ఘటనలపై బాబు ట్వీట్

**అమరావతి, జూలై 4, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యం చేస్తోందని తెదేపా అధ్యక్షుడు చంద్రబాబునాయుడు విమర్శించారు. ఈ మేరకు మంగళవ ారం రాత్రి ఆయన ట్వీట్ చేశారు.. అద్దంకిలో వైకాపా నేతల వేధింపులపై ఫిర్యాదు చేసినా చర్యలు లేవని



పోలీసు స్టేషన్ ఎదుటే వెంకాయమ్మ అనే మహిళ ఆత్మహత్యాయత్నంకు పాల్పడిందని అన్నారు. అదేవిధంగా 20 రోజులుగా కుమార్తె ఆలూచీ లభించకపోవటంతో పోలీసుల నిర్లక్ష్య వైఖరిపై ఆవేదనతో పెనుగొండలో హుస్సేన్ అనే వ్యక్తి రోడ్డెక్కాడని పేర్కొన్నారు. ఈ రెండు ఘటనలు రాష్ట్రంలో సర్వనాశనం అయిన వ్యవస్థలకు కళ్లముందు కన్పిస్తున్న ఉదాహ రణలుగా బాబు పేర్కొన్నారు. బాధల్లో ఉన్న బడుగుల సమస్యలపై స్పందించని ఈ వ్యవస్థ ఎందుకు? అంటూ..వీటిని ఇలా నిర్వీర్యం చేసిన ప్రభుత్వం ఎందుకని ఆయన ప్రశ్నించారు.

# అప్పా రేడియల్ రోడ్డుపై కారు బీభత్సం

## అదుపుతప్పి పాదచారులను ఢీకొట్టగా

## అక్కడికక్కడే తల్లీకూతురు దుర్మరణం

## మరొకరికి తీవ్రగాయాలు

**హైదరాబాద్ (నార్సింగి), జులై 4, ప్రభాతవార్త:** అప్పా రేడియల్ రోడ్డుపై మంగళ వారం ఉదయం ఓ కారు బీభత్సం సృష్టించింది. వేగం అదుపు తప్పి పాదచారులను బలంగా ఢీకొట్టడంతో ఇద్దరు మహిళలు సంఘటనా స్థలంలోనే దుర్మరణం చెందారు. మరొక మహిళ తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నది. హృదయ విదారకరమైన ఈ దుర్ఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్.ఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం... రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం హైదర్షాకోట్ గ్రామం లక్ష్మీనగర్ ప్రాంతానికి చెందిన శ్రీనివాస్ భార్య అనురాధ(40), కూతురు మమత(22)లతో పాటు వీరి పక్కింట్లో ఉంటున్న కవిత ముగ్గురూ కలిసి మంగళవారం ఉదయం రేడియల్ రోడ్డుపై వాకింగ్ చేస్తున్నారు. హైదర్షాకోట్‌లోని రఘురాంనగర్ ప్రాంతం వద్ద రేడియల్ రోడ్డుకు ఎడమ వైపున వాకింగ్ చేసుకుంటూ వెళ్తుండగా వెనుక నుంచి వేగంగా దూసుకు వచ్చిన కారు(ఎపి09 బిజె 2588) ముగ్గురిని ఢీకొంటూ 50.మీటర్ల దూరం వరకు లాక్కెళ్లింది. ఫుట్‌పాత్‌పైన తల్లి, విద్యుత్ స్థంభం పక్కన కూతురు దుర్మరణం చెందారు. మరో మహిళ కవిత తీవ్ర గాయాలతో ఉండగా ఇతర వాహనదారులు 100.కు ఫోన్‌చేసి సమాచారం అందించడంతో 108.వాహనం వచ్చి అత్యవసర చికిత్స అందిస్తూ ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎస్.ఐ తెలిపారు. కారు డ్రైవర్ పరారీలో ఉన్నారని, కారులో ఎంత మంది ఉన్నారో? డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నాడా? నిద్రలేమితో కారు వేగంపై నియంత్రణ కోల్పోయాడా? అన్న వివరాలను అతడిని విచారించిన తరువాత వివరిస్తామని తెలిపారు. కారులో ఎలాంటి మద్యం బాటిళ్లు, కత్తి ఏవీ లభించలేదని తెలిపారు. ఇద్దరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించామని, ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్.ఐ సతీష్ వివరించారు. నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో అతివేగంగా కారు నడిపి ఇద్దరు పాదచారుల దుర్మరణానికి కారణమైన డ్రైవర్ మహ్మద్ బద్రుద్దీన్ ఖాద్రి, కారు మొదటి ఓనర్ రెహ్మాన్‌ను పోలీసులు అరెస్టు చేశారు.



ప్రమాదానికి కారణమైన కారు ఇదే

# కొనసాగుతున్న కామన్ పిజి ఎంట్రన్స్ పరీక్షలు

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని సాంప్రదాయక డిగ్రీ, పీజీ కోర్సులను అందిస్తున్న 7 యూనివర్సిటీల్లో వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ పీజీఎంట్రన్స్ టెస్ట్-2023 పరీక్షలు కొనసాగుతున్నాయి. మంగళవారం జరిగిన పరీక్షకు 5160 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 4428 మంది హాజరైనట్టు సీపీజీఈటీ-2023 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం జరిగిన పరీక్షలకు 85.81 శాతం మంది అభ్యర్థులు హాజరైనట్టు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 7 యూనివర్సిటీల్లో 45 సబ్జెక్టుల్లోని పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు సీపీజీఈటీ-2023ని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఎంట్రన్స్ పరీక్షలు జూన్ 30 నుంచి ప్రారంభం కాగా.. ఈనెల 10 వరకు కొనసాగనున్నాయి. ఎంట్రన్స్ పరీక్షను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహి స్తుంది. ఉస్మానియా, కాకతీయ, మహాత్మాగాంధీ, తెలంగాణ, పాలమూరు, శాతవాహన, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంలోని పీజీలోని 45 సబ్జెక్టులకు ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్నారు.

# వీరుల చరిత్ర ఇంటింటికి తెలియచేయాలి

## హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జులై 4, ప్రభాతవార్త:** మన స్వాతంత్ర్యోద్యమంలో దేశం కోసం పోరాడిన వీరుల చరిత్రను ఇంటింటికి తెలియచేయాల్సి న అవసరం ఉందని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. మంగళవారం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతి సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దత్తాత్రేయ మాట్లాడుతూ ప్రధాని మోదీ వీరులందరినీ గౌరవించాలని, భారత అధ్యాయంగా నూతన అధ్యాయానికి నాందిపలుకటం ఎంతో సంతోషమని అన్నారు. అందులో భాగంగానే ఆజాదీకా అమృత్ మహోత్స వం ద్వారా దేశ ప్రజలందరిలో జాతీయ భావాన్ని, దేశభక్తి భావాన్ని పెంపొందించేందుకు అనేక కార్యక్రమాలు చేపడు తున్నారని గుర్తు చేశారు.

# ఉద్యోగులకు మరో డిఎ కోసం సిఎంతో ప్రస్తావించా

## రూ.37కోట్లతో నిర్మల్, రూ.80కోట్లతో వరంగల్ బస్‌స్టేషన్‌లను ఆధునీకరణ

## ఆర్టీసి సంస్థ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 4 ప్రభాతవార్త:** ఆర్టీసీ ఉద్యోగులకు మరో డీఏ ఇచ్చే విషయాన్ని సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళ్తే, సానుకూలంగా స్పందించారని ఆ సంస్థ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొ న్నారు. మంగళవారం బాగ్‌లింగం పల్లి ఆర్టీసి కళాభవన్‌లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో ఉత్తమ ఉద్యో గులకు పురస్కారాల ప్రదానోత్స వ కార్య క్రమం జరిగింది. ఈ సందర్భంగా పురస్కారాలను ఆర్టీసి ఎండి వీసీ.సజ్జనా ర్‌తో కలిసి అందించిన అనంతరం బాజి రెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ ప్రయా ణికులకు మెరుగైన సదుపాయాలను కల్పి స్తూనే సిబ్బంది సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. రూ.37కోట్లతో నిర్మల్, రూ.80కోట్లతో వరంగల్ బస్‌స్టేషన్‌లను ఆధునీకరించ బోతున్నా మని అన్నారు. ప్రతి రోజు 45లక్షల మంది ప్రయాణీకులను గమ్యస్థానాలకు చేరవేస్తున్న అతిపెద్ద రవాణా సంస్థగా టిఎస్‌ఆర్‌టిసి దేశంలోనే గుర్తింపు పొందిందన్నారు. క్రమక్రమంగా నష్టాలను తగ్గించుకుంటూ లాభాల బాటలో పయనించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆర్టీసి ఎండి విసి. సజ్జనార్ మాట్లాడుతూ సమిష్టి కృషి ద్వారానే సంస్థకుమంచి పేరు లభిస్తోందన్నారు. గడ్డుపరిస్థితులను అధిగ మించి ఉన్నతస్థాయికి ఎదగడం సంస్థలో ప్రతి ఒక్కరి కృషి ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో ఆర్టీసి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ రవీందర్, జాయింట్ డైరెక్టర్(వి అండ్ ఎస్) సంగ్రామ్‌సింగ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌లు మునిశేఖర్, కృష్ణకాంత్ పురుషోత్తమ్, వెంకటేశ్వర్లు, వినోద్ తదితర ఉన్నతాధికారులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా డ్రైవర్లు, కండక్ట ర్‌లు, మెకానిక్‌లు, హెల్పర్‌లు, శ్రామిక్ లతో పాటు సూపర్‌వైజర్లు, డిపో మేనేజర్‌లు, డిప్యూటీ రీజనల్ మేనేజం లతోపాటు అన్ని విభాగాలకు చెందిన వారికి పురస్కారాలను, ఉత్తమ పనితీరును కనబర్చిన ఉద్యోగులు, అధికారులకు 'రోల్ ఆఫ్ హానర్' కింద సత్కరించి అభినందించారు.

# గజ్వేల్‌లో తీవ్ర ఉద్రిక్తత

## శివాజీ విగ్రహం వద్ద ఓ వ్యక్తి మూత్రవిసర్జన

## దాంతో ఇరువర్గాల మధ్య మొదలైన గొడవ

## ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలతో ట్రాఫిక్‌జామ్

## భారీగా మోహరించిన పోలీసు బలగాలు

**గజ్వేల్, జులై 4, ప్రభాతవార్త:** గజ్వేల్ పట్టణంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా హిందువులు, ముస్లింల మధ్య తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. సోమవారం గజ్వేల్‌లోని పిడిచెడ్ రోడ్డులో శివాజీ విగ్రహం వద్ద ఓ ముస్లిం మూత్రవిసర్జన చేయడంతో ఒక్కసారిగా ఉద్రిక్తత చెలరేగింది. మూత్ర విసర్జన చేసిన విషయాన్ని గమనించిన హిందువులు ఆర్ఎస్ఎస్, శివాజీ విగ్రహ కమిటీ, భగత్ యూత్ ఆధ్వర్యంలో సదరు వ్యక్తిని పట్టుకొని గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. అనంతరం గజ్వేల్ సిఐ వీరప్రసాద్‌కు ఫిర్యాదుచేసి కేసు నమోదు చేయాలని వారు కోరారు. అనంతరం పోలీస్‌స్టేషన్ నుండి శివాజీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వ హించారు. ఈ క్రమంలో సంగాపూర్‌కు చెందిన ఇద్దరు ముస్లింలు సందీప్ అనే యువకునిపై దాడి చేయగా తలకు గాయమైంది. దాంతో ఒక్కసారిగా హిందువు లంతా కలిసి అంబేద్కర్ చౌరస్తా చేరుకొని రాత్రి 1 గంటవరకు రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. శివాజీ విగ్రహం వద్ద మూత్రవిసర్జన చేసిన వ్యక్తితో పాటు సందీప్‌పై దాడిచేసిన వారిపై కేసు నమోదు చేయాలని ధర్నాకు దిగారు. విషయం తెలుసుకున్న గజ్వేల్ ఎసిపి మడత రమేష్ ఘటనా స్థలానికి చేరుకొని ఆందోళనకారులకు ఎంత నచ్చజెప్పినా వినకపోవడంతో సిద్దిపేట సిపి శ్వేత వచ్చి వారితో మాట్లాడారు. శివాజీ విగ్రహం వద్ద మూత్ర విసర్జన చేసిన వ్యక్తిపై, సందీప్‌పై దాడిచేసిన వారిని 24 గంటల్లో అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేస్తామని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు. మంగళవారం హిందువులు గజ్వేల్ బంద్‌కు పిలుపునిచ్చారు. మంగళవారం వారు పెద్దసంఖ్యలో ర్యాలీగా వస్తుండగా తంజుముల్ మజీద్ వద్ద ముస్లింలు జెండా పట్టుకొని హిందువులకు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో మసీదు ముట్టడికి వెళ్లారు. దీంతో మళ్లీ ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలీసులు పెద్దఎత్తున మోహరించి ర్యాలీని శాంతియు తంగా అంబేద్కర్ చౌరస్తా వద్దకు తీసుకువచ్చారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద హైందవ సోదరులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. శివాజీ విగ్రహం ఎదుట మూత్ర విసర్జన చేసిన వ్యక్తితోపాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేశామని, ధర్నా, రాస్తారోకో విరమించాలని నచ్చజెప్పారు.



మంగళవారం ధర్నా చేస్తున్న ఆందోళనకారులతో మాట్లాడుతున్న సిపి శ్వేత

### గజ్వేల్‌లో బంద్ విజయవంతం


హైందవ సోదరులు, శివాజీ విగ్రహ కమిటీ సభ్యులు, భగత్ యూత్ సభ్యులు మంగళవారం బంద్‌కు పిలుపునివ్వడంతో వ్యాపారస్తులు, అన్ని దుకాణ సముదా యాలు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. సోమవారం రాత్రి నుండి మంగళవారం సాయంత్రం వరకు గజ్వేల్ పట్టణం పోలీసుల పహారాలో ఉన్నది. శాంతి భద్రత లకు భంగం కలుగకుండా పోలీసులు గొడవలు సద్దుమణిగేలా చేశారు.

# ఐసిసి టాప్‌రికార్డు సాధించిన చమరి ఆటపట్టు!



**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్‌తోవన్డే సిరీస్‌లో రెండుసెంచరీలు బాది శ్రీలంక మహిళల జట్టు కెప్టెన్ చమరి ఆటపట్టు వన్డే ర్యాంకింగ్స్‌లో టాప్ ప్లేస్‌లోకి దూసుకువెళ్లింది. ఆరుస్థానాలు ఎగబాకి అగ్రస్థానంలో నిలిచింది. ఈ క్రమంలోనే వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచిన తొలిశ్రీలంక మహిళాక్రికెటర్‌గా చరిత్రసృష్టించింది. ఓవరాల్‌గా ఈ ఘనత సాధించిన రెండో శ్రీలంక క్రికెటర్గఆ నిలిచింది. ఇంతకుముందు సనత్‌జయసూర్య వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచిన తొలి శ్రీలంక మహిళా క్రికెటర్‌గా రికార్డు సాధించింది. ఓవరాల్‌గా ఈఘనత సాధించిన రెండో శ్రీలంక క్రికెటర్‌గా నిలిచింది. అంతకుముందుసనత్‌జయసూర్య వన్డే ర్యాంకింగ్స్‌లో టాప్ ప్లేస్‌ను దక్కించుకున్నాడు. భారత క్రికెటర్లు హర్మన్‌ప్రీత్‌కౌర్ 716పాయింట్లతోను, స్మృతి మంధాన 714 పాయింట్లతోనూ ఒక్కోస్థానం కిందకువెళ్లి వరుసగా ఆరు ఏడు స్థానాల్లో నిలిచారు. ఇక బౌలింగ్ విభాగంలో సోఫీ ఎకిల్‌స్టోన్ 751 పాయింట్లతో టాప్‌లో ఉంది. భారత స్పిన్నర్ రాజేశ్వరి గైక్వాడ్ 617 పాయింట్లతోను, ఆల్‌రౌండర్ దీప్తిశర్మ 751పాయింట్లతో వరుసగా ఎనిమిది, పది స్థానాల్లో ఉన్నారు. ఆల్‌రౌండర్ల జాబితాలో హేలీ మాథ్యూస్ వెస్టిండీస్ క్రికెటర్ 382 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. దీప్తిశర్మ 322 పాయింట్లతో ఆరోస్థానంలో నిలిచింది. టి20 ర్యాంకింగ్స్‌లో తాహిలా మెక్‌గ్రాత్ 807 పాయింట్లతో టాప్‌లో కొనసాగుతుండగా స్మృతి మంధాన 722 పాయింట్లతోమూడోస్థానంలో ఉంది. బౌలింగ్ ర్యాంకింగ్స్‌పరంగాచూస్తే దీప్తిశర్మ 729 పాయింట్లతో ఒకస్థానం ఎగబాకి నాలుగో స్థానానికి చేరుకుంది.

# బెయిర్‌స్టో ఔట్‌పై ప్రధానుల సంవాదం!



**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ వికెట్‌కీపర్ జానీ బెయిర్‌స్టో స్టంపౌట్ వివాదం ఇంగ్లండ్ ఆసీస్‌జట్లమధ్య పెద్దచిచ్చుపెట్టింది. ఇరుదేశాల మాజీలు, ఫ్యాన్స్ విడిపోయి దుమ్మెత్తిపోసుకున్నారు. ఇపుడు ఇరుదేశాలప్రధానులు ఈఘటనలపై స్పందించాల్సిన పరిస్థితి ఏర్పడింది. బ్రిటన్‌ప్రధాని రిషిసునక్ తమ ఆటగాళ్లను కొనియాడారు. క్రీడాస్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించి సాధించే విజయం తమకు అవసరం లేదని తెలిపిన బెన్‌స్టోక్స్ వ్యాఖ్యలను రిషిసునక్ మెచ్చుకున్నారు. బ్రిటన్‌ప్రధాని కార్యాలయం ఒక ప్రకటన విడుదలచేసింది. ఆసీస్ తరహాలో విజయం సాధించాలని అనుకోమని ఈప్రకటనలో వెల్లడించింది. దీనిపై ఆసీస్‌ప్రధాని అంథోని అల్బనీస్ ఘాటుంగా స్పందించారు. తమ జట్టుకు అండగా నిలిచి ప్రశంసలు కురిపించారు. అదే ఆసీస్‌పూర్వవైభవాన్ని గుర్తుచేస్తూ విజయాలు సాధిస్తూనే ఉంది. వాళ్లు విజేతలుగా తిరిగిరావాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు. విజేతలుగా తిరిగి వచ్చే మా ఆటగాళ్లకు ఘనస్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉన్నామని, ఇప్పటికే ఆసీస్ మహిళల జట్టు అద్భుత విజయం సాధించిందని పేర్కొన్నారు.

# బెయిర్‌స్టో ఔట్‌పై ట్రావిస్‌హెడ్ సంచలనం!




**లండన్:** యాషెస్‌సిరీస్‌ను బెయిర్‌స్టోరనౌట్ బాగా వేడెక్కించింది. ఇంగ్లండ్ ఆసీస్ మాజీ దిగ్గజాలుకూడా తమతమ జట్లకు మద్దతుగా వాదనలు చేసారు. రెండుదేశాలప్రధానుల మధ్య కూడా సంవాదం నెలకొంది. ఆసీస్‌స్టార్‌ట్రావిస్ హెడ్‌షాకింగ్ సమాచారం ప్రకటించాడు. ఇలా ఔట్‌చేయాలనిముందుగా బెయిర్‌స్టోనే ప్రయత్నించాడని అన్నాడు. ఇంగ్లీష్‌మీడియా అంతా కలిసి బెయిర్‌స్టోను అన్యాయంగా ఔట్ చేసారని, ఇది క్రీడాస్ఫూర్తికి విరుద్ధమని తెగ గొడవ చేస్తున్నారన్నాడు. అయితే అసలు దీనంతటికీ కారణం బెయిర్‌స్టోనే అని ట్రావిస్ హెడ్ మాటలు వింటే అర్థం అవుతోంది. బెయిర్‌స్టో ఔట్ అయినపుడు ట్రావిస్ హెడ్‌వెళ్లి ఆతడితో ఏదో మాట్లాడాడు. అదేమిటో ఇంటర్వ్యూలో చెప్పిన హెడ్ సంచలనం సృష్టించాడు. యాషెస్ తొలిటెస్టులో కూడా ఇలాంటి ఘటనే జరిగిందని, తనను బెయిర్‌స్టో ఇలాగే ఔట్‌చేసేందుకు ప్రయత్నించాడని హెడ్ చెప్పాడు. బెయిర్‌స్టో ఇలా ఔట్ అవగానే తనకు అదేవిషయం గుర్తు వచ్చిందని హెడ్ అన్నాడు. తొలిటెస్టులో బెయిర్‌స్టోతనను ఇలాగే ఔట్‌చేస్తానని బెదరించాడని అన్నాడు. ఈ క్రమంలోనే జానీ బెయిర్‌స్టోతో తన సంభాషణలు బయటపెట్టాడు. ఔట్‌అయినందుకు జానీ అంత సంతోషంగా లేదని, అప్పుడు తాను గత వారం జరిగిన ఘటనను ఆతనికి గుర్తుచేసానని ఓవర్ అయిపోవడంతో నేనుక్రీజువదిలి ముందుకొచ్చానని, అంతలోనే ఔట్‌చేస్తారనే భయంతో మళ్లీ బ్యాట్‌ను క్రీజులో పెట్టేశానన్నాడు. అపుడు జానీనీ చూసి ఇపుడు కూడా వికెట్లు కూల్చి ఔట్ అంటావా అని అడిగానని, కచ్చితంగా అదే చేస్తా అంటూ నన్ను వెదిరించి ఆవలి ఎండ్‌కువెళ్లాడని హెడ్ పేర్కొన్నాడు. ఇపుడు అదే తరహాలో బెయిర్‌స్టోను ఔట్‌చేస్తే అందరూ పెద్ద తప్పు అంటున్నారని విమర్శించారు. అదే మ్యాచ్‌లో ఆసీస్ బ్యాటర్ మార్నస్ లబుషేన్‌ను అలెక్స్‌క్యారీలాగే బెయిర్‌స్టో ఔట్‌చేయడానికి ప్రయత్నించిన వీడియోకూడా బయటకు వచ్చింది.ఇదంతాచూసిన ఫ్యాన్స్ అందుకే బెయిర్‌స్టోను ఆసీస్ అలా ఔట్‌చేసిందని అంటున్నారు.

# ఎమర్జింగ్ ఆసియాకప్‌కు భారత్ జట్టు ఎంపిక



**న్యూఢిల్లీ:** ఏసిసి మెన్స్‌ఎమర్జింగ్ టీమ్ ఆసియా కప్ 2023కి భారత్ జట్టును ప్రకటించారు. వన్డేఫార్మాట్‌లోనిర్వహించే ఈ టోర్నీకి జూనియర్ క్రికెట్‌కమిటీ 15 మంది సభ్యులతోకూడిన ఇండియా ఏ జట్టును ఎంపికచేసింది. మరో నలుగురికి స్టాండ్‌బై ప్లేయర్లుగా అవకాశం ఇచ్చింది. ఎనిమిది దేశాలమధ్య ఇండియా ఏజట్టుకు యశ్‌ధుల్ కెప్టెన్‌గా ఉంటాడు. అభిషేక్‌శర్మ వైస్‌కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. తెలుగు క్రికెటర్ నితీష్‌కుమార్‌రెడ్డికి కూడా జట్టులో చోటు లభించింది. ఈ టీమ్‌కి సితాంషుకొటక్ హెడ్‌కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు. జులై 13నుంచి 23వరకూ శ్రీలంకలోని కొలంబోలో ఎమర్జింగ్ ఆసియాకప్ 2023 నిర్వహించేందుకు షెడ్యూలు ఖరారుచేసారు. ఇందులోగ్రూప్‌బిలో భారత్‌తోపాటు నేపాల్ యుఎఇ, పాకిస్థానేజట్టు, శ్రీలంక బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, ఒమన్ ఎ జట్లు గ్రూప్‌ఏలో ఉన్నాయి. ఇరుగ్రూపులలో తొలిరెండుస్థానాల్లో నిలిచిన రెండు జట్లు సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. భారత జట్టులో సాయిసుదర్శన్, అభిషేక్‌శర్మ, నికన్‌జోస్, ప్రదోష్‌రంజన్‌పాల్, యశ్‌ధుల్, రియాన్‌పరాగ్, నిశాంత్‌సంధు, ప్రభ్‌షిమ్రన్‌సింగ్, ధ్రువ్‌జురెల్ మానవ్‌సుతార్,యువరాజ్‌సింహ్‌దోడియా, హర్షిత్‌రాణా, ఆకాశ్‌సింగ్, నితీష్‌కుమార్‌రెడ్డి, రాజ్‌వర్థన్ హంగ్రేకర్‌లు ఉంటారు. స్టాండ్‌బై ప్లేయర్లుగా హర్ష్‌దూబే నేహాల్ వధేరా, స్నెల్‌పటేల్, మోహిత్ రేద్కార్‌లు ఉంటారు. కోచింగ్ సిబ్బందిగా సితాంశు కొటక్, సాయిరాజ్ బహుతులే, మునిష్ బాలిలు వ్యవహరిస్తారు.

# బలమైన జట్లపై గెలిస్తే ఆ కిక్కేవేరు

## వన్డే వరల్డ్‌కప్‌పై సునీల్ గవాస్కర్



**న్యూఢిల్లీ:** భారత్ వేదికగా జరిగే వన్డే వరల్డ్‌కప్‌కు సంబంధించిన కౌంట్‌డౌన్‌మొదలయింది. టోర్నీకి ముందే అన్ని వేదికల్లోను హోటల్‌రూమ్‌లు బుక్ అయ్యాయి. సుమారు పదిరెట్లు ఎక్కువధరకు అమ్ముడుపోయాయి. భారత్‌పాకిస్థాన్‌మ్యాచ్‌రోజున మరింతగా ధరలు పెరిగాయి. 12 ఏళ్ల తర్వాత సొంతగడ్డపై వన్డే వరల్డ్‌కప్ జరుగుతుండటంతో 2011 వరల్డ్‌కప్ హిస్టరీ రిపీట్‌చేయాలని టీమిండియా పట్టుదలతో ఉంది. ఈటోర్నీలో బలమైన ప్రత్యర్థి జట్లను ఎదుర్కొనడం టీమిండియాకు కలిసొస్తుందని గవాస్కర్ అన్నాడు. మెగా టోర్నీలో ఆస్ట్రేలియా లమైన జట్టుతో ఆడటం టీమిండియాకు మేలుచేస్తుందని, ఇదే జట్టుతో లీగ్‌దశ చివరిలో తప్పక గెలవాల్సిన పరిస్థితుల్లో తలపడితే ఒత్తిడి తీవ్రంగా ఉంటుందని అన్నాడు. ఈపరిస్థితుల్లో బలమైన టీమ్‌లతో స్టార్టింగ్‌లోనే ఆడటం కలిసొస్తుంది. ఒకవేళ ఆసీస్‌తోమ్యాచ్‌లో ఓడితే మిగిలిన మ్యాచ్‌ల్లోప్రణాళికలు మార్చి గెలిచే వీలుంటుంది. అందుకు అనుగుణంగా వ్యూహాలు అమలుచేసేందుకు వ్యవధి ఉంటుందని గవాస్కర్ అన్నాడు. 1983 ప్రపంచకప్‌లో ఇదే జరిగిందని, భీకర వెస్టిండీస్‌తో తొలిమ్యాచ్ ఆడామని, ఆమ్యాచ్‌లో విండీస్‌ను ఓడించామని అన్నాడు. ఆ ప్రభావం మాపై ఎంతో ఉందని, మాకు ఆత్మవిశ్వాసం పెరిగి అదేజోష్‌లో కప్పును కూడా గెలిచామన్నాడు. ఇపుడు టీమిండియా ఆసీస్, పాక్‌పై గెలిస్తే ఆనాటిసీన్ మళ్లీ రిపీట్ అవుతుందని గవాస్కర్ చెప్పాడు.

# యాషెస్‌లో మూడు టెస్టులకు ఓలిపోప్ దూరం!



**లండన్:** యాషెస్‌సిరీస్‌లో రెండుటెస్టుల్లో బోల్తాపడిన ఇంగ్లండ్ జట్టుకు మరో షాక్ తగిలింది. జట్టు వైస్‌కెప్టెన్ ఓలిపోప్ కుడిభుజం నొప్పికారణంగా మిగిలిన మూడు మ్యాచ్‌లకు దూరం అయ్యాడు. ఆసీస్‌తో రెండో టెస్టులో గాయపడ్డ ఓలిపోప్ మిగిలిన మ్యాచ్ లకు అందుబాటులోకి రాదని ఇంగ్లండ్ క్రికెట్‌బోర్డు ప్రకటించింది. లండన్‌లో స్కానింగ్‌చేయిస్తే ఆతడి గాయం తీవ్రతరమైనదని తేలింది.సర్జరీ అవసరమవుతుందని, అందువల్లనే మిగిలిన మ్యాచ్‌లకు దూరం అవుతున్నట్లు ఇంగ్లండ్ బోర్డు తెలిపింది. తమ వైద్య బృందం పర్యవేక్షణలో ఓలిపోప్‌చికిత్స పొందుతాడని వెల్లడించింది. కాగా ఆసీస్‌తో తొలిరెండుమ్యాచ్‌లలో ఓలిపోప్ ఓ మోస్తరుగా రాణించాడు. మొదటి మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌లలో వరుసగా 31,14 పరుగులుచేసి వన్‌డౌన్ బ్యాటర్ రెండోటెస్టులో 42, మూడు పరుగులుసాధించాడు. ఇలా ఉంటే రెండోటెస్టు సందర్భంగా ఇంగ్లండ్ బ్యాటర్ జానీ బెయిర్‌స్టో ఔట్ అయిన తీరు వివాదంగా మారిన సంగతి తెలిసిందే.


# స్విస్ ఖాతాల్లో రూ.814 కోట్లు..ఈడీ విచారణలో టీనా అంబానీ

**ముంబై, జులై 4:** ప్రముఖ వ్యాపార వేత్త అనిల్ అంబానీ, అతని భార్య టీనా అంబానీని ఈడీ అధికారులు విచారించారు. విదేశీ మారకపు ద్రవ్య నిర్వహణ చట్టాన్ని (ఫెమా) ఉల్లంఘించిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కార్యాలయానికి హాజరయ్యారు. టీనా అంబానీ కంటే ముందే అనిల్ అంబానీ ఈడీ అధికారుల విచారణను ఎదుర్కొన్నారు. 2020లో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అనిల్ అంబానీతో పాటు ఎస్ బ్యాంకు ప్రమోటర్ రాణా కపూర్‌లపై మనీ లాండరింగ్ కేసు నమోదుచేశారు. తాజాగా ఈ కేసులో భాగంగా విచారణకు హాజరైన ఆయనను ఈడీ ప్రశ్నలు సంధించింది. ఆయన సమాధానాలను రికార్డు చేసినట్లు తెలిసింది. మరికొద్ది రోజుల్లో మరోమారు ప్రశ్నించేందుకు నోటీసులు జారీ అయ్యాయి. 2021లో ఇన్‌కమ్ టాక్స్ అధికారులు స్విస్ బ్యాంకు అకౌంట్లలో రూ.814 కోట్లు ఉండగా, వాటికి రూ.420 కోట్లు టాక్స్ చెల్లించలేదంటూ నల్లధన నియంత్రణ చట్టం కింద అనిల్ అంబానీకి నోటీసులు జారీ చేశారు. అంతేకాకుండా ఉద్దేశపూర్వకంగా తన విదేశీ బ్యాంకు ఖాతా వివరాలను అధికారులకు వెల్లడించలేదని, ఉద్దేశపూర్వకంగా ఎగవేతకు పాల్పడ్డారంటూ ఆదాయపు పన్ను శాఖ అభియోగాలు మోపింది. 2021లో ఐటి అధికారులు జారీచేసిన నోటీసుల్ని సవాలు చేస్తూ అనిల్ అంబానీ బాంబే హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన కోర్టు, అదే యేడాది సెప్టెంబర్‌లో అనిల్ అంబానీకి ఊరట కల్పిస్తూ ఎటువంటి బలవంతపు చర్య తీసుకోవద్దని ఆదాయపు పన్ను శాఖను కోరింది. తాజాగా ఈ కేసులకు సంబంధించి అనిల్ అంబానీ, భార్య టీరా అంబానీలు ఈడీ విచారణకు హాజరయ్యారు. ఫెమా, మనీ లాండరింగ్ కేసుల్లో అనిల్ అంబానీ దంపతులపై ఈడీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోనున్నారనే విషయాలపై స్పష్టత రావాల్సి ఉంది.




# ట్విట్టర్‌కు పోటీగా మెటా 'థ్రెడ్స్'

**వాషింగ్టన్, జులై 4:** ప్రముఖ సోషల్ మీడియా దిగ్గజం మెటా ట్విట్టర్ తరహాలో థ్రెడ్స్ పేరుతో యాప్‌ను లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. విడుదలకు ముందే ఆ యాప్‌కు ఎదురుదెబ్బ తగిలింది. యూజర్ల డేటా విషయంలో భద్రత లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. దీనిపై ట్విట్టర్‌బాస్ ఎలాన్ మస్క్ విచిత్రంగా స్పందించారు. ఇటీవల ట్విట్టర్‌లో రోజుకు వీక్షించే ట్వీట్లపై ఎలాన్ మస్క్ ఆంక్షలు విధించారు. దీంతో ఆయనపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ ట్విట్టర్‌బాస్ మాత్రం తాను చేస్తున్న చర్యల్ని సమర్థించుకున్నారు. యూజర్లు ట్విట్టర్‌కు బానిసయ్యే ప్రమాదం ఉంది. దాని నుంచి బయటపడాల్సిన అవసరంఉంది. నేను ప్రపంచానికి మంచి చేస్తున్నాను అని పేర్కొన్నారు. అదే సమయంలో గత కొంతకాలంగా పనిచేస్తున్న థ్రెడ్ యాప్‌ను యూజర్లకు అందిస్తున్నట్లు మెటా తెలిపింది. గూగుల్ ప్లే స్టోర్, ఆపిల్ ప్లే స్టోర్ కూడా ఆ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ నేపథ్యంలో ఎన్ఎఫ్‌టి టెక్నాలజీ సిఇఒ మారియో నౌఫల్ థ్రెడ్ యాప్ గురించి ట్వీట్ చేశారు. థ్రెడ్ యాప్ విడుదలపై స్పష్టత వచ్చింది. జులై 6న అమెరికాలో విడుదల కానుంది. మెటాలోని ఓ ఎగ్జిక్యూటివ్ చెప్పినట్లుగా మెటాలక్ష్యం నీతి, నిజాయితీ, విలువలతో కూడిన సోషల్ మీడియా సైట్‌ను అభివృద్ధి చేయడం. అయినప్పటికీ, యాప్ తన వివరణలో పేర్కొన్నట్లుగా 'సనేలీ రన్' అనే పదం యాప్ మీ మొత్తం డేటాను సేకరిస్తుంది అని సూచించేలా ఉంది. వ్యక్తిగతంగా అది నిజమేనని నేను గట్టిగా నమ్ముతాను. ట్విట్టర్ ఉన్నత ఆశయాలతో పనిచేస్తుంది. జుకర్‌బర్గ్ అందుకు విరుద్ధం. వాక్ స్వాతంత్ర్యానిని నిజమైన ఛాంపిన్ అతనే అంటూ వెటకారంగా ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సానుకూల అంశం ఏంటంటే..థ్రెడ్ యాప్ విషయంలో జుకర్ బర్గ్‌తో పోటీ పడేందుకు ఎలాన్‌మస్క్ ఇప్పటికే సిద్ధంగా ఉండొచ్చనే అభిప్రాయం వ్యక్తం చేశారు.



# ఐటి కంపెనీలకు కొత్త సమస్యలు..

**ముంబై, జులై 4:** దేశంలోని ఐటి కంపెనీలు కొత్త సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఇది ప్రస్తుతానికి బయటకు రానప్పటికీ, పెద్ద సమస్యలను కొత్త యేడాది భారత ఐటి కంపెనీలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయి. ఒకపక్క అమెరికాలో ఆర్థిక పరిస్థితులు మెరుగుపడుతున్నప్పటికీ, టెక్ కంపెనీల వ్యాపారం మెరుగుపడకపోవడం ఆందోళనకు దారితీస్తోంది. కరోనా సమయంలో భారతీయ ఐటి కంపెనీలు ఊహించని విధంగా అధికస్థాయిలో చిన్న ప్రాజెక్టులను అందుకున్నాయి. అయితే కంపెనీల దీర్ఘకాలిక వృద్ధికి 500 మిలియన్ డాలర్ల నుంచి ఒక బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ విలువైన ప్రాజెక్టులు చాలా ముఖ్యం. ఇదే క్రమంలో 100-500 మిలియన్ డాలర్ల మధ్య విలువైన చిన్న ప్రాజెక్టులు చాలా కీలకం. ఈ చిన్న ప్రాజెక్టుల ద్వారా ఎక్కువ లాభాలు ఆర్జించడమే కాకుండా ఎక్కువ మందికి ఉపాధి కల్పనకు, కొత్త ఉద్యోగాల కల్పనకు తోడ్పడుతుంది. కొన్ని సార్లు ఈ చిన్న ప్రాజెక్టుల విజయవంతం పెద్ద ప్రాజెక్టులను ఆకర్షించేందుకు పునాదిగా నిలుస్తాయి కూడా. ప్రస్తుతం అంతర్జాతీయంగా వ్యాపారంలో ఉన్న ఆర్థిక అస్థిరతల నేపథ్యంలో దేశీయ దిగ్గజ ఐటి కంపెనీలకు చాలా తక్కువ సంఖ్యలో పెద్ద ప్రాజెక్టులు వస్తున్నాయి. ఇదే సమయంలో కంపెనీల ఆదాయాలకు కీలకమైన చిన్న ప్రాజెక్టులు దాదాపుగా రావడం తగ్గిపోయింది. ఫలితంగా 2024లో భారతీయ ఐటి సేవల కంపెనీల లాభాలు, ఆదాయాలు నెమ్మదిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇదే సమయంలో ఇన్ఫోసిస్ కంపెనీలో సీనియర్ స్థాయి అధికారులు రాజీనామాలు ఉద్యోగులను అయోమయంలోకి నెట్టేస్తున్నాయి. అంతర్జాతీయంగా ఉన్న మాంద్యం భయాలతో కేవలం నిధులు అధికంగా ఉండే కంపెనీలు మాత్రమే విస్తరణ ప్రణాళికలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నాయి. దీంతో దేశీయ ఐటి సేవల కంపెనీలకు కొత్త ప్రాజెక్టుల రాక భారీగా తగ్గింది. అయితే ప్రస్తుత పరిస్థితుల కారణంగా టెక్ఉద్యోగులు నేరుగా ప్రభావితం కానప్పటికీ, వారికి అందించే జీతం, వేరియబుల్ పే, కొత్త ఉద్యోగులకు ఆఫర్ చేసే ప్యాకేజీలపై ప్రభావితం ఉండవచ్చని టెక్ రంగంలోని నిపుణులు చెబుతున్నారు. పైగా ప్రాజెక్టులు లేకపోవడం వల్ల కొత్త నియామకాలు తగ్గి, బెంచ్‌పై ఉండే టెక్కీల సంఖ్య పెరుగుతోంది.




# కమర్షియల్ సిలిండర్ ధర పెంపు


**న్యూఢిల్లీ, జులై 4:** చమురు మార్కెటింగ్ కంపెనీలు మంగళవారం కమర్షియల్ ఎల్‌పిజి సిలిండర్ల ధరలను పెంచాయి. డొమెస్టిక్ సిలిండర్ ధరలను మాత్రం యధాతథంగా ఉంచారు. ఒక్కో కమర్షియల్ ఎల్‌పిజి సిలిండర్‌పై రూ.7 చొప్పున పెంచారు. తాజా పెంపు తర్వాత న్యూఢిల్లీలో 19 కిలోల కమర్షియల్ సిలిండర్ దర రూ.1773 నుంచి రూ.1780కి పెరిగింది. కోల్‌కతాలో 1,902 రూపాయలకు, ముంబైలో 1,740 రూపాయలు, చెన్నైలో 1,952 రూపాయలకి పెరిగాయి. అంతకు ముందు జూన్ నెలలో 19 కిలోల కమర్షియల్ ఎల్‌పిజి సిలిండర్ ధర 83.50 రూపాయలు తగ్గింది. ఓ వైపు కమర్షియల్ ఎల్‌పిజి సిలిండర్ ధర గత కొన్ని నెలలుగా పెరుగుతూ, తగ్గుతూ ఉండగా, 14.2 కిలోల డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరలు మాత్రం దాదాపు స్థిరంగా ఉంటున్నాయి. చివరిసారి మార్చి 1, 2023న 50 రూపాయలు పెరిగింది. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర ఢిల్లీలో 1,103 రూపాయలుగా ఉంది.



# వాణిజ్యం

# లాభాలతో లిస్టయిన హెచ్ఎంఎ ఆగ్రో

**ముంబై, జులై 4:** మార్కెట్లోకి మంగళవారం హెచ్ఎంఎ ఆగ్రో ఇండస్ట్రీస్ షేర్లు లిస్ట్ అయ్యాయి. ఇవి ఇష్యూ ధర కంటే ఎక్కువకు ప్రీమియం ధరకు లిస్ట్ అయ్యాయి. స్టాక్ ఎక్సేంజీల్లో ఐపిఒ మంచి లాభాలను ఇన్వెస్టర్లకు అందించింది. బిఎస్ఇలో స్టాక్ ధర రూ.615కు, ఎన్ఎస్ఇలో రూ.625 వద్ద లిస్ట్ అయింది. ఆగ్రో ఐపిఒ లిస్టింగ్‌లో షేర్లు పొందిన ఇన్వెస్టర్లు 7శాతం లిస్టింగ్ గెయిన్ అందుకున్నారు. స్టా లిస్టింగ్ తర్వాత మరింతగా పెరిగింది. కంపెనీ ఐపిఒలో పాల్గొన్న ఇన్వెస్టర్లకు ఒక్కో షేరును రూ.585 ధరకు కేటాయించింది. గేదె మాంసం ఎగుమతి వ్యాపారంలో ఉన్న కంపెనీ త్రైమాసిక ఫలితాలను ఇటీవల వెలువరించింది. భారతదేశంలో వ్యాపారంలో తాము మార్కెట్ లీడర్లుగా ఉన్నట్లు వెల్లడించింది. రానున్న రోజుల్లోన్ల లిస్టింగ్ తర్వాత మొదటి త్రైమాసిక ఫలితాలు విడుదలైతే అది స్టాక్ ర్యాలీకి తోడ్పడుతుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. రానున్న ఒకటి, రెండు నెలల్లో స్టాక్ ధర రూ.750కి చేరుకోవచ్చని అంచనావేస్తున్నారు. స్వల్ప కాలిక లాభాల కోసం కంపెనీ షేర్లలో ఇన్వెస్ట్‌చేసిన వారు త్రైమాసిక ఫలితాల వరకు వేచి చూస్తే క్షీణతను నమోదు చేసే ప్రమాదం ఉన్నందున లాభాల స్వీకరణకు మొగ్గు చూపడం వల్ల మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే కొంత మేర రిస్క్ తీసుకోవాలనుకునే ఇన్వెస్టర్లు త్రైమాసిక ఫలితాల విడుదల వరకు వేచి ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. మంగళవారం ఈ స్టాక్ 4.70 శాతం పెరిగి 612 రూపాయల వద్ద కొనసాగింది.




# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. దలాల్ స్ట్రీట్ సరికొత్త రికార్డులను నెలకొల్పుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల కొనుగోళ్లు వంటివి ఇన్వెస్టర్లలో సెంటిమెంట్‌కు కారణమయ్యాయి. దీంతో బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, హీరో మోటోకార్ప్, ఐషర్ మోటార్స్ వంటి షేర్లు రాణించడంతో చివరికి సెన్సెక్స్ 274.00 పాయింట్ల లాభంతో 65,479.05 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 66.45 పాయింట్లు పెరిగి 19,389 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.02 వద్ద నిలిచింది. సెన్సెక్స్‌లో బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. భారతీఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.